


ఆంధ్ర సచిత్ర వారపత్రిక
6-12, సెప్టెంబర్,
రు. 2-50
చాళుక్య శిల్పకళా వైభవం


ఉషాకిరణ్ మూవీస్
ప్రేమించు పెళ్ళాడు
రామోజీరావు • వంశీ
గణేష్‌పాత్రో ఇళయరాజా యం వి రఘు శేషు అనిల్‌మల్నాడ్ బాస్కరరాజు
నిర్వహణ అట్లూరి రామారావు



సన్‌రైజ్ ఫ్లాస్క్
సదుపాయం!
ఉచితం!
ఈ ప్రత్యేకమైన సన్‌రైజ్ ఫ్లాస్క్ 6 ఖాళీ సన్‌రైజ్ 200గ్రా. రీఫిల్ ప్యాక్‌లకు బదులుగా లభిస్తుంది.
ఇప్పుడు! మీకు ఎంతో ప్రీతికరమైన సన్‌రైజ్‌ని, యీ ఆకర్షణీయమైన ఫ్లాస్కులో మీతోబాటు ఎక్కడికి కావలిస్తే అక్కడికి తీసుకువెళ్ళండి. మీరు చేయవలసిందల్లా, 6 ఖాళీ సన్‌రైజ్ 200 గ్రా* రీఫిల్ ప్యాక్‌లను సేకరించి, వాటిని మీ డీలర్‌కి అందజేయడం. వారం లోపున మీ సొంత సన్‌రైజ్ ఫ్లాస్క్ ఆయన దుకాణంలో మీ కోసం ఎదురు చూస్తూ ఉంటుంది. మళ్ళీసారి అక్కడకు వెళ్ళినప్పుడు దానిని తెచ్చుకోండి. చాలా తేలిక, అవును కదా? అందుచేత ఈ రోజే మీ సేకరణ ప్రారంభించండి.
వెనక వైపున ★ బొమ్మగల ప్యాక్‌ల పైనే ఈ సదుపాయం
త్వరపడండి !
ఫ్లాస్క్ స్టాకులు ఉన్నంత వరకే యీ సదుపాయం లభిస్తుంది.
Nestlé sunrise
sunrise
instant a coffee chicory blend
Refill Pack
Nestlé
సన్‌రైజ్
ఇన్‌స్టెంట్ కాఫీ-చికోరి బ్లెండ్
అమ్మ యిచ్చే ఆ మొదటి కప్పు కాఫీ తాజాదనం, సువాసనలతో.
FSL-8682 Tel

ఆకర్షణీయం

అందాల నటి మా అభిమాన ధృవతార "భానుప్రియ ముఖచిత్రంతో వెలువడిన ఆంధ్రసచిత్ర వారపత్రిక చాలా ఆకర్షణీయంగా ఉంది

యడవల్లి నాగేశ్వర్రావ్ గారు రచించిన ఈ బ్రతుకుకి గెలుపు చాలు కథ చాలా బాగుంది

యరబోలు చిట్టిబాబు

నీలం కైలాసనాద్‌బాబు ఆకివీడు

కథలు

మందాకిని ముఖచిత్రం (19–25) సంచికలోని బిగిసిన సంకెళ్ళు కథ చాల బావుంది జగన్నాథంగారు ప్రవర్తించిన తీరు బావుంది

కొండమూరి శ్యామ గుత్తినదివి

* * *

12 18 నాటి ఆంధ్ర సచిత్ర వార పత్రికలో ప్రచురించిన కథలు మమ్మి నేనేం పాపం చేశాను లో మానవత హృదయంలేని ప్రభాకర్‌వంటి వారికి అమాయక రవిలాంటి పసికందులు బలి కావడం వేరు పురుగులలో కంచె చేను మేసినప్పుడు ప్రభాకరంవంటి నిజయాతి ఉద్యోగులు ఏమి చేయ గలరు? మార్పు లోని విజయ్‌లాంటి పిల్లలని మార్చడానికి మొదట వారియొక్క మనస్సును అర్థం చేసుకోవాలి వారి మనస్సును మంచికి అనువుగా మారుస్తూ వుండాలి వ్యర్థజీవి లోని సమాజ మానవతవాది ఐన కాంతారావులాంటి వారు నేటి చట్టాలు పద్ధతులకు వ్యర్థజీవిగానే అగుపిస్తాడు

నేటి మన సమాజంలో జరుగుతున్న ఒక్కొక్క అన్యాయాన్ని అద్దం పట్టినట్టుగా చూపించిన రచయిత(త్రు)లకు కృతజ్ఞతాభి వందనాలు

పల్లె నర్సింలుగౌడ్ దుబ్బాక

* * *

నటి అనూరాద ముగ్ధ మనోహర ముఖ చిత్రంతో వెలువడిన ఆంధ్ర సచిత్ర వార పత్రికలో మమ్మి! నేనేం పాపం చేశాను? కృష్ణజగారి కథానిక హృదయాన్ని కదిలించేసింది పాపం పసివాడు రవి మనస్సు ఎంత క్షోభించిందో నిద్ర మాత్రలు మింగి తనువు చాలించడం హృదయ విదారకంగా ఉంది మంచి కథ

ఆకెళ్ళ సుబ్బారావు కందికుప్ప

కళ్ళు చెమర్చాయి

మమ్మి! నేనేం పాపం చెశాను 12–18 జూలై 85 సంచికలో చదివాను చాలా బాగుంది వాస్తవానికి దగ్గరగా ఈనాటి పరిస్థితుల కనుగుణంగా నేటి సమాజాన్ని కన్నులకు కట్టినట్టుగా చూపించిన రచయిత్రికి కృతజ్ఞతలు చదువుతూండగా కండ్లు చెమర్చాయి

జి ఎస్ ఎలియా మహబూబ్‌నగర్



* * *

నటి అనురాధ ముఖచిత్రం బాగుంది కథలలో మమ్మి నేనేం పాపం చేశాను? నన్నెంతో ఆకట్టుకుంది

ఎం ఎస్ నవాజురహమాన్ జగ్గయ్యపేట

* * *

నా అభిమాని అందాల నటి జయప్రద ముఖ చిత్రంతో వెలువడిన ఆంధ్ర సచిత్ర వార పత్రిక ఎంతో రమణీయంగా ఉంది ముఖ్యంగా చందక రాజా రామ మోహనరావుగారి నీతి నీ చిరునామా ఎక్కడ? కథ చాలా బాగుంది ఈ కథను మా యింటిల్లిపాదినీ ఆనందపర్చింది

పర్సాల రవీంద్ర మయూరి సుష్మ మహబుబాబాద్

కథలో బిగి శైలిలో జిగి

చాన్నాళ్ళ తరువాత కథలో బిగి శైలిలో జిగి ఉన్న రచన చదివి ఆనందాన్ని పూర్తిగా హర్షాయించుకోలేక సిరియల్ యమ్ అగ ఉందని ప్రశంస ఇస్తున్నాను

క వ న శర్మ బెంగుళూరు

మంత్రాలయం

మధురాలయం మంత్రాలయం ఫోటోలతో కూడిన వ్యాసం చాల బాగుంది మంత్రాలయం గురించి రాఘవేంద్రస్వామి గురించి విశదంగా తెలియచేశారు

పి వి రామనాధరావు మధిర

నగ్నసత్యాలు

న్యూఢిల్లీ లేఖ శీర్షికలో అంచనాలను మించిపోయిన నల్ల డబ్బు డా జయదుబాషి వ్రాసిన విషయాలు నగ్నసత్యాలు ఎయిర్ ఇండియా విమాన ప్రమాదంలో దుర్మరణం పాలైనవారి కోసం కెనడా ఒక రోజు సంతాపదినంగా ప్రకటించి – పతాకాలను అవనతం చేసింది మృతదేహాలను బయటకు తీస్తున్న రోజున మన రాజకీయ నాయకులు ఆశియా క్రీడోత్సవాల పుస్తకాన్ని ఆవిష్కరించడంలో తీరికలేకుండా ఉన్నారు డా జయదుబాషీగారి విమర్శ కుండబద్దలు కొట్టినట్టుగా ఉన్నది

గంటా ఉమాశంకర్‌రెడ్డి బరంపురం

(74వ పేజీ చూడండి)

ఆంధ్రసచిత్రవారపత్రిక

వ్యవస్థాపకులు
దేశోద్ధారక కాశీనాథుని
నాగేశ్వరరావు పంతులుగారు
స్థాపితం : 1908

శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు : (1938 1972)

శుక్రవారం 6-12 సెప్టెంబరు 85
శ్రీ క్రోధన నామ సం నిజ శ్రావణ బ సప్తమి
సంపుటము 77 సంచిక 53

సంపాదకుడు
శివలెంక రాధాకృష్ణ

విడి ప్రతి వెల	రు	2-50
పోస్టులో 6 నెలల చందా	రు	71-50
పోస్టులో 12 నెలల చందా	రు	143-00

ఆంధ్రపత్రిక కార్యాలయము,
గాంధీనగరం విజయవాడ-520 003

విషయానుక్రమణిక

న్యూఢిల్లీ లేఖ



డా. జయదుబాషి

ప్రైవేటు సంస్థ లాంటి ప్రభుత్వం

ప్రతి స్వాతంత్ర్య దినోత్సవంనాడూ మనం వేసుకునే ప్రశ్న ఒకటి ఉన్నది- మనం ఎక్కాల్సిన బస్సు తప్పిపోయిందా? దీనికి అవును కాదు అన్న జవాబు చాలా అరుదుగా లబిస్తుంది అసలు ఈ ప్రశ్నే బాగా లేదు పైగా గాందిగారు ఇచ్చినటువంటి హామీ ఇంకా నెరవేరలేదు స్వాతంత్ర్యం అతను ధనవంతుడైనా పేదవాడైనా ప్రతి వ్యక్తి కన్నీరు తుడుస్తుందని ఆయన అన్నారు వివరాలు విసుగుని కలిగించవచ్చు కానీ అవి ఒక బయంకరమైన కదని చెప్తాయి అదికార అంచనాలని బట్టి బారతీయులలో ప్రతి అయిదుగురిలో ఒకరు అనాద, ఇద్దరు దారిద్ర్య రేఖకి దిగువన ఉన్నవారు కొన్ని రాష్ట్రాలలో ఈ నిష్పత్తి 60 నించి 75 శాతం వరకూ ఉందవచ్చు అంకెలు అప్పుడప్పుడూ కొద్దిగా పెరిగినా మొత్తం మీద బారతదేశం బీదదేశం, అంటే 38 ఏళ్ల కిందట ఉన్నంత పేదదిగా లేకపోవచ్చు కానీ ఇంకా ప్రపంచంలోని అతి పేద దేశాలలో ఒకటి చైనాతో సహా ఎన్నో ఇతర దేశాలు మనకన్నా ఎంతో అబివృద్ధిని సాదించాయి కానీ మననే ఏదో శక్తి పట్టి వెనక్కి లాగుతున్నది అదేమిటో మనలో కొందరికి తెలుసు

గతంలో కన్నా ఇప్పుడు మనకి కనిపించేది, మనం ఉపయోగించే ప్రతిదీ బాగా దిగజారి పోయినట్లు అనిపిస్తుంది మొన్నమధ్య నేను బొంబాయిలోని మెరైన్ డ్రైవ్‌కి వెళ్లాను నేను విద్యార్థిగా ఉన్నప్పుడు అంటే 50 ఏళ్ల కిందట దాదాపు ప్రతిరోజూ నేను అక్కడికి వెళ్తూ ఉండేవాడిని అప్పుడు అది చాలా బాగుండేది ఇప్పుడు అది నిజంగానే దుర్గందబూయిష్టంగా తయారైంది మన నగరాలలో దాదాపు ప్రతిదీ అలాగే ఉంటుంది కడగటం అంటూ ఎరగని వీదులు నిర్లక్ష్యంగా వదలివేసిన బవనాలు పెద్ద పడక గదులుగా రాత్రి పూట మారిపోయే రైల్వేస్టేషన్‌లు, బొంబాయిలో బహుశ ఇతరచోట్ల కూడా ఉందవచ్చు, ఆఫీసు వేళల తర్వాత వేశ్యా గృహాలుగా మారే కార్యాలయాలు కనిపిస్తాయి ఎప్పటి కంటె ఇప్పుడు ప్రబుత్వాదికారులు ఎక్కువే ఉన్నా వాళ్లు చాలా తక్కువగా పని చేస్తున్నట్లు కనిపిస్తున్నది మిరు ఒకసారి ప్రబుత్వ కార్యాలయానికి వెళ్లగానే మి పని అయితే మిరు అదృష్టవంతుల్లో లెక్క కనీసం రెండు మూడు సార్లు తిరిగితే పనయినా పరవాలేదు బాంకులు మికు చెక్కు పుస్తకాలు ఇవ్వవు రైల్వేలు టిక్కెట్లు ఇవ్వవు చేతులు తడిపితే తప్ప ఆదాయపు పన్ను అదికారులు మికు రావలసన డబ్బు తిరిగి ఇవ్వరు బల్లపైన కన్నా ఎక్కువగా బల్లకిందే డబ్బు చేతులు మారుతూ ఉంటుంది దాని పరిమాణం ఎంతో తెలుసుకోడానికి ప్రణాళికా సంఘం సబ్యులు అర్ధరాత్రి దీపాలు పెట్టుకుని కరెంటు కర్చు చేస్తుంటారు


స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత మొదటి 38 సంవత్సరాలని రెండు సమాన బాగాలుగా విబజించ వచ్చు మొదటి 19 సంవత్సరాలు 1947 నించి 1966 వరకు (శ్రీమతి గాంది అదికారంలోకి వచ్చేవరకు) రెండో సగం 1966 నించి 1985 వరకు మొదటి సగం నెహ్రూగారిదైతే రెండో సగంలో ఆయన కుమార్తె అదికారాన్ని చెలాయించారు నెహ్రూ వాస్తవంగా ఎడ్వర్డ్ కాలానికి చెందిన వ్యక్తి 7వ ఎడ్వర్డ్ చనిపోయే నాటికి నెహ్రూ వయసు 21 సంవత్సరాలు కొంత సోషలిస్టు రంగు కనిపించినా ఆయన బావాలు ఎడ్వర్డ్ కాలం నాటి పాత బావాలే బారత దేశం స్వతంత్రం అయేసరికి ఆయన ప్రబుత్వం ముందు 3 పెద్ద సమస్యలు నిలిచాయి శతాబ్దాలుగా నిశ్చలంగా ఉన్న ఆర్థిక వ్యవస్థని ఆదునికీకరించడం ఆదాయాలని, సంపదని సరైన విదంగా పంపిణీ చెయ్యటం అదికారం ఒకచోట కేంద్రీకృతం కాకుండా అదుపు చెయ్యడం

ఏది ఏమైనప్పటికీ ఆదునికీకరణకి లోనవుతున్న ప్రబుత్వం అదికార కేంద్రీకరణ దిశగానే పయనిస్తుందని నెహ్రూ తమ జీవితకాలంలో ఎప్పుడూ తెలుసుకో లేకపోయారు రాజకీయంగా, ఆర్థికంగా కూడా ప్రబుత్వం అదికార కేంద్రీకరణ వైపే దారితీస్తున్నది అలా రాజకీయంగా, సంపదపరంగా అదికారాన్ని సమకూర్చు కుంటున్న ప్రబుత్వం ఆదాయాన్ని సరైన విదంగా పంపిణీ చెయ్యడం అన్నదానికి విరుద్ధంగా పనిచేస్తుంది ఆ కారణంగానే నెహ్రూశకం ముగిసే సరికి ప్రబుత్వం అన్ని విదాలుగానూ అదుపుతప్పి పోయింది అదికార యంత్రాంగానిదే పై చెయ్యి అయింది బారత ప్రబుత్వం రు 5 లక్షల కోట్ల విలువగల సంవత్సరానికి లక్ష కోట్ల రూపాయలు కర్చు చేయగలిగినటువంటి ఒక పెద్ద ప్రయివేటు సంస్థలాగా తయారైంది నెహ్రూ మరణానంతరం ముఖ్యంగా ఆయన కుమార్తె దాన్నలాగే కొనసాగించారు

శ్రీమతి గాంది బారత ప్రబుత్వాన్ని ఎన్నో విదాలుగా మార్చారు పరిస్థితులు ఆమెకి ఎదురు

సంత్ లోంగోవాల్ దారుణ హత్య

అకాలీదళ్ అధ్యక్షుడు సంత్ హర్‌చంద్ సింగ్ లోంగోవాల్ ఆగస్టు 21న పంజాబ్‌లోని షేర్‌పూర్‌లో సిక్కు తీవ్రవాదుల తుపాకి కాల్పులకి గురై మరణించారు ఈయన వయస్సు 53 సంవత్సరాలు అక్కడి గురుద్వారాలో ఆయన ప్రసంగించడానికి వెళ్ళినప్పుడు ఈ దారుణ హత్య జరిగింది



సంత్ లోంగోవాల్ హిందూ సిక్కు ఐక్యతకి బారత దేశ సమైక్యతకి పాటుపడ్డారు పంజాబ్ సమస్య పరిష్కారానికి దోహదం కల్పించే చారిత్రాత్మక వొప్పందంపై ఆయన జూలై 24న పధాన మంత్రితో కలిసి సంతకం చేశారు పంజాబ్‌లో పరిస్థితులు తిరిగి మామూలు స్థితికి వస్తాయని అంతా అనుకుంటున్న సమయంలో ఈ దారుణం జరగటం అందరికీ విబ్రాంతిని కలిగించింది దౌర్జన్య వాదుల హింసా కాండ అదుపులోకి వస్తుందన్న అంచనాలు తారుమారైనాయి


అకాలీ మితవాద నాయకుడు సంత్ లోంగోవాల్ తీవ్రవాదుల దౌర్జన్యానికి బలై పోవడం పట్ల ప్రముఖులందరూ తమ దిగ్భ్రాంతిని, విచారాన్ని వెల్లడించారు హిందూ సిక్కు ఐక్యతకి, బారత దేశ సమైక్యతకి పాటుపడిన సంత్ లోంగోవాల్ మరణం అందరిలోనూ వివేకాన్ని తట్టి లేపుతుందని, తీవ్రవాదులని, దేశద్రోహులని నిర్మూలించడంలో అందరి సహాయ సహకారాలు అందేలా చేస్తుందని ఆశించాలి సంత్ లోంగోవాల్ మృతి జాతికి తీరని నష్టం కలిగించింది □

తిరిగినప్పుడు దేశం ఆపదలో పడిందని అనేవారు భారత ప్రభుత్వం మాత్రం ఎప్పుడూ ప్రమాదానికి లోనుకాలేదు అసలు ప్రభుత్వమే ప్రమాదకర మైనది కాబట్టి ఆపదనించి భయం పుట్టుకు వస్తుంది- అది ప్రభుత్వం వల్ల భయం ప్రజల తరఫున పరిపాలించే వారంటే భయం, దేశంలోపల బయట పొంచిఉన్న శత్రువుల వల్ల భయం మార్పు అంటే భయం భయంలో బతికే సమాజం నైతికంగా పతనావస్థలో ఉన్నటువంటి సమాజమే అవుతుంది

స్వాతంత్ర్యానంతర కాలంలోని రెండో సగంలో ఎప్పుడూ ఏదోరకమైన హింసాకాండ జరుగుతూనే ఉంది అందులో ఎక్కువ భాగం ప్రభుత్వం ప్రేరేపించటం వల్ల జరిగిన హింసే భారతదేశంలో ఏది పనిచెయ్యదు శ్రీమతి గాంధి హయాంలో అర్థబలం అంగబలం తప్ప మరేవీ పనిచెయ్యలేదు డబ్బు ద్వారా మీరు దేనినైనా కొనవచ్చు, సాధించవచ్చు పారిశ్రామిక లైసెన్సులు, స్థిరాస్తులు ఉద్యోగాలు, వోట్లు శాసన సభలు, చివరికి పార్లమెంటు కూడా పార్లమెంటుకి వెళ్ళేందుకు వాణిజ్య వేత్తలు కోట్లాది రూపాయలు ఖర్చుపెడతారు ఎందుకంటే పార్లమెంటు కూడా ప్రభుత్వం చేతిలోనే ఉంటుంది కాబట్టి మీరు అధికారానికి ఎంత దగ్గరగా ఉంటే డబ్బుకి, పలుకుబడికి అంత చేరువగా ఉన్నట్లే డబ్బు లేనివారు అంగబలాన్ని ఉపయోగిస్తారు బొంబాయిలోని హాజీమస్తాన్‌లూ, పటేల్‌లూ, మిగతా ప్రాంతాలలోని దొంగరవాణా దారులూ అలాగే చేశారు అర్థబలానికీ, అంగబలానికి అడ్డంకులు ఎదురైనప్పుడు ఇందిరా ప్రతిష్టాన్‌లాంటి సంస్థలు వచ్చాయి శ్రీమతి గాంధి దానినించి బయట పడి ఉండవచ్చు కానీ దానికి ఆమె పేరు పెట్టడంతో అంతూలే పొరపాటు పడలేదు భారత ప్రభుత్వంలో అత్యున్నత స్థాయి అవినీతికి తార్కాణం అది

ఈ మధ్య ఎవరో రాసినట్లుగా ప్రభుత్వం కొద్దిమంది మెప్పుకోసం దానికి ఉన్న అధికారాలని నిరంతరం ఉపయోగిస్తే హింసాత్మక విధానాలతో ప్రజలు ఆ ప్రభుత్వానికి ఎదురు తిరుగుతారు మతం కారణంగా (పంజాబ్‌లో లాగా) వర్గపరంగా (గుజరాత్‌లో లాగా) , జాతి పేరుమీద (అస్సాంలో లాగా) హింస చెలరేగుతుంది భయమే దానికి కారణం ప్రభుత్వం భయపెట్టి పరిపాలిస్తున్న-ప్పుడే ఇలా జరుగుతుంది ఢిల్లీలోని వందలాది సిక్కులు దివంగత నాయకురాలిపై అభిమానంతో వోటు వెయ్యలేదు వాళ్ళు మరొకరికి వోటు వేస్తే ఏమవుతుందో అని భయపడ్డారు అకాలీలకీ, కేంద్ర ప్రభుత్వానికీ కుదిరిన ఒప్పందం కొంత ఊరట కలిగించి ఉండవచ్చు ఇలాగే బంగారు గుడిలో సైనిక చర్యని కూడా చాలామంది మెచ్చుకున్నారు కానీ తర్వాత దానివల్ల దుష్పరిణామాలు కలిగాయి ఈ ఒప్పందం వల్ల కలిగిన ఊరట కూడా ఎంతకాలం నిలుస్తుందో నని నాకు అనిపిస్తుంది ☐

❝




ప్రెషర్ కుక్కర్స్ డీలర్‌నైన నేను, ఏది భద్రతగల కుక్కరో ఏది పరింత భద్రతాయుక్తమైనదో చెప్పగలను **అయితే వాటి అన్నింటిలోను అత్యంత భద్రమైనది న్యూ ప్రెస్టీజ్** కనుక మీరు మీ శ్రీమతికి న్యూ ప్రెస్టీజ్‌ని కొని పెట్టారంటే, మీకు ఆమెపట్ల మిక్కిలి మక్కువ కలదని నిరూపిస్తున్నారన్న-మాట మరియు ఆమె శ్రేయస్సుకే అత్యధిక ప్రాధాన్యాన్ని యిస్తున్నారన్న మాట-సర్వదా

న్యూ ప్రెస్టీజ్
ఎంత భద్రమైనదో చూడండి


100% SAFE

నూటికి నూరు పాళ్ళు భద్రతను చేకూర్చే **అద్వితీయమైన** గాస్కెట్ రిలీజ్ సిస్టం (జి ఆర్ ఎస్) ఒక్క న్యూ ప్రెస్టీజ్‌కి మాత్రమే కలదు 'వెయిట్ వెంట్'



పూడుకొనిపోయినట్లయితే, కుక్కర్ లోపల మితిమించిన ఒత్తిడి ఏర్పడుతుంది ఇది కుక్కర్‌కు అత్యంత సమీపములో వున్న వ్యక్తికి ప్రమాదకరంగా పరిణమించవచ్చును.

న్యూ ప్రెస్టీజ్ **అయితే**, మితిమీరి ఏర్పడిన సీటి ఆవిరి జి ఆర్.ఎస్‌ను బయటకు నెట్టుతుంది తత్ఫలితంగా జి ఆర్ ఎస్. ఆవిరిని



భద్రంగా, సూటిగా క్రిందికి విడిచిపెడుతుంది. గాస్కెట్‌ను ఒక స్పూన్**తో** **లోపలికి నెట్టండి**

అంతే, ప్రెషర్ కుక్కర్ తిరిగి వినియోగానికి సిద్ధంగా వుంటుంది

న్యూ ప్రెస్టీజ్ **అయితే** ఎన్నడూ అణుమాత్రంకూడా ప్రమాదం వుండదు అందువేతనే ఎట్టి పరిస్థితులలోనైనప్పటికి అది అత్యంత భద్రమైనది- సర్వదా. ❞

భార్యపై నిజమైన ప్రేమగలవారు ప్రెస్టీజ్ వద్దని ఎట్లా అంటారు



ప్రెస్టీజ్

ttk తయారి.

Prestige 25 SILVER JUBILEE 1984-85

న్యూ ప్రెస్టీజ్ ఒక్కటి మాత్రమే 100% భద్రమైనది. న్యూ ప్రెస్టీజ్ ఒక్కదానికి మాత్రమే జి.ఆర్.ఎస్. కలదు

MAA (S) TTP 3B TEL 85

సీరియల్

అంతరాలు-అంతర్యాలు

బోసుబాబు

(గత సంచిక తరువాయి)

'నాన్నా' ఇప్పుడేనా రావడం మీరు ఉదయం బండికే వస్తారనుకున్నాం మీ అల్లుడుగారు కూడా మీ కోసం చూసి చూసి అరగంట ఆలస్యంగా ఆఫీసు కెళ్ళారు అంది పెద్దకుమార్తె శాంత

'అవునమ్మాయ్, అంతా సవ్యంగా జరిగివుంటే, ఉదయానికే చేరుకునేవాడిని కాని పైకం చేతికందడం ఆలస్యమైంది సరేగాని పిల్లలేరి ' అని అటు ఇటు చూచారు సుబ్బారావుగారు

'పక్కింటి పిన్నిగారి పిల్లలతో కాబోలు ఆడుకోడానికి వెళ్ళారు ముందు, స్నానానికి లేవండి బోం చేశాక మాట్లాడుకోవచ్చు '

సుబ్బారావుగారి స్నానపానాదులు ముగిశాయి మంచం మీద కూర్చుని సూట్‌కేసు తెరిచారు ఇంతలో రఘు రాణి కేరింతలు కొడుతూ వచ్చారు

'ఒరేయ్ రఘు, తాతయ్యరా ఇప్పుడే వచ్చారు రాణి, ఇలా రామ్మా తాతయ్యకు కబుర్లు చెప్పు అమ్మమ్మ సరోజ పిన్ని ఏం చేస్తున్నారో అడుగు '

సుబ్బారావుగారు మనుమరాలిని అక్కున చేర్చుకుని 'ఏమర్రా బాగా చదువుకుంటున్నారా ' అని అడిగారు

ఆఁ ఏమంత పెద్ద చదువులని ఏదో ఆడుతూ పాడుతూ చదువుతుంటారు అని శాంత అంది

'రాణి' నీకొచ్చిన ఓ పద్యం అప్పగించవే, తాతయ్య వింటారు ' కూతురుతో అంది తల్లి

రాణి తాతయ్య ఒడిలో నుంచి లేచి, ఎదురుగా నిలబడి చేతులు కట్టుకుని ఓ పద్యం చదివింది

'ఉప్పుకప్పురంబు నొక్కపోలికనుండు, చూడజూడ రుచుల జాడవేరు, పురుషులందు పుణ్య పురుషులు వేరయా విస్సదాబిరామ వినురవేమా' చివరలో గుక్క తిప్పుకుని చదవడం ఆపింది

'బేషుగ్గావుంది అంటూ తాతయ్య, మనుమరాల్ని దగ్గరకు తీసుకున్నారు

జరిగినకథ–1 సుబ్బారావుగారు వ్యక్తిత్వం గల మనిషి, పరోపకారి ఆయన సతీమణి సుబ్బమ్మగారు ఎదిగిన కొడుకులు డబ్బు చిల్లిగవ్వయినా పంపడం లేదే అని, చిన్న కూతురు సరోజ చిన్న సరదాలు కూడా తీర్చలేకపోతున్నామే అని ఆమె బాధ పెద్దకూతురు శాంతను పురిటికి తీసుకురావడానికి పైకం అవసరమై పరంధామయ్య దగ్గర ఇంటికి సంబందించిన ఖాతాలో రాయించి అప్పు తీసుకు వస్తారు సుబ్బారావుగారు

తాతయ్య, నాకేం తెచ్చావు ' అంటూ పెద్దవాడు రఘు మంచం ఎక్కి సూట్‌కేసు దగ్గర కూర్చున్నాడు పెట్టిలోని కొత్త గుడ్డలు తీసి బయట పెట్టారు ఆ బట్టలు తీసుకుని రఘు రాణి 'నావి నావి' అనుకుంటూ మంచం చుట్టు పరుగులు దీశారు

'అమ్మా శాంతా మీ ఇల్లు ఎంత కళకళ లాడుతోందో చూడ ముచ్చటగా వుంది'

'అవును నాన్నా, సంసారంలో కష్టసుఖాలెలా వున్నా, ఈ పిల్లల్ని చూచుకుంటూ మరచిపోతారు మీ అల్లుడుగారు కూడా '

అమ్మా, అమ్మా, నీళ్ళే పంపులొచ్చాయ్ నే చూసొచ్చాను అన్నాడు రఘు

'ఏమిటమ్మాయ్ నీళ్ళంటాడేవిఁటి? తండ్రిగారి ప్రశ్న

శాంత చిరునవ్వుతో చెప్పింది –

'వాడికి నీళ్ళు తేవడమంటే సరదా నేను కూడా తెస్తానని చిన్నది వెంటబడుతుంది నేను బరువులు మోయలేని స్థితిలో వున్నానని వీళ్ళు గుర్తించారు నాన్న అందుకే చిన్న బిందెతోను, పెద్ద చెంబుతోను నీళ్ళు తెచ్చి పోస్తుంటారు ' అంటూ రఘుని దగ్గరికి తీసుకుని తల నిమిరింది గిర్రున తిరిగిన కన్నీళ్ళు కనిపించకుండా పమిట చెంగుతో కళ్ళొత్తుకుంది

రఘు వెంటనే అన్నాడు 'కాదు తాతయ్యా, అమ్మ అబద్ధం చెబుతోంది నేను చిన్నబిందెతో, చెల్లాయి పెద్ద చెంబుతో నీళ్ళు తెస్తాం బిందెలతో అమ్మే బోలెడు నీళ్ళు తెస్తుంది ' అంటూ అమ్మ ముఖాన్ని తన వైపు తిప్పుకుని 'కదమ్మా?' అని ప్రశ్నించాడు శాంత మాట్లాడలేదు సుబ్బారావుగారికి సంగతి సందర్భాలేమిటో అర్థం కాకపోలేదు

'అమ్మా, శాంత' నిండు చూలాలివి రేపోమాపో ప్రసవించే స్థితిలో నా, నీవి బరువు పనులు చేసేది

'కాదు నాన్నా, కుటుంబం పరిస్థితి గడ్డుగా వుందని మీకు జాబు రాశాను కదా అదిగాక ఇక్కడ పనిమనిషి దొరకడం కష్టం ఒకవేళ దొరికినా, వాళ్ళడిగినంత ఇచ్చుకోలేము ఏదో విదంగా నేనే తంటాలు పడుతున్నాను మీ అల్లుడుగారు కూడా ఇంట్లో వున్నంత సేపు సాయం చేస్తూనే వుంటారు ఆయన ఆరోగ్యం కూడా ఈమద్య దెబ్బతింది మందులోనైనా వాడండి అంటుంటాను కాని వచ్చే జీతంరాళ్ళు సంసారానికే చాలవన్న సంగతి నాకు తెలియకపోదు' '

'అయితే మాత్రం, ముందు ఆరోగ్యం ముఖ్యం కదా అల్లుడుగారు ఆరోగ్యంగా లేకుంటే పనేం చేయగలడు వుందు నేను గట్టిగా చెబుతాను అయినా ఎందుకూ బలానికేవైనా టానిక్కులు నేనే కొనితెస్తానులే '

'సరేలే నాన్నా, వారొచ్చాక అన్ని విషయాలు మాట్లాడుకోవచ్చు ప్రయాణ బడలికతో వున్నారు కాస్సేపు నడుం వాల్చండి ' అని చెప్పి శాంత లోపలికి వెళ్ళిపోయింది

ఇంతలో వేణు ఈల వేసుకుంటూ లోపలికి వచ్చాడు రావడంతోటే సుబ్బారావుగారిని చూచి ఒహో మామయ్యా గారొచ్చారా నమస్కారమండీ అత్తమ్మగారు అంతా కుశాసాగా వున్నారా కుశలమడిగాడు

'ఆ వున్నారు బాబు ఇప్పుడేవిటి చదువుతోంట పెన్నలియరా ?

'అవునండి అని ముక్తసరి సమాధానం చెప్పి లోపలికి వెడుతూనే ఒదినా కాపీ తయారైందా స్నానం చేసి అర్జంటుగా ఓ పని మీద వెళ్ళాలి అన్నాడు

'లేదు బాబు రఘు కాపీపొడి ఇప్పుడే తెచ్చాడు ఇదిగో అయిదు నిమిషాల్లో తయారు చేస్తాను మామయ్యగారితో మాట్లాడుతూ కూర్చో అంది శాంత

వేణు వచ్చి మామయ్యగారికి ఎదురుగా వున్న కుర్చీలో కూర్చున్నాడు సుబ్బారావు గారికి భార్య చెప్పిన మాటలు విన్న మీదట వేణుగోపాలరావును పరామర్శించి చూస్తున్నారు ఆయన పరామర్శ బహిరంగానే కాదు ఆంతర్యంగా కూడా ఇందుకు కారణం లేకపోలేదు ముత్యాలరావు కుటుంబీకులు కూడా శ్రీమంతులేమీ కాదు తమ పరిస్థితి అలానే వుంది ఇక అయితే గియితే పెళ్ళికి సిద్ధంగా వున్నది తమ రెండవ కుమార్తె సరోజ శాంత వివాహం చేసినప్పుడు కొద్దోగొప్పో కట్నం ఇచ్చారు కాని ఇప్పుడా స్థితిలో లేరు ఒకవేళ ముత్యాలరావు తల్లిదండ్రులకు కట్నం తీసుకునే ఉద్దేశం వున్నా కట్నం తీసుకోకుండా సరోజను చేసుకునేటట్లు అల్లుడు ఒప్పించగలడన్న ఆశ ఆయన మనసులో చోటు చేసుకుంది ఈ ఆశ మొదట కలిగింది సుబ్బమ్మగారికే ఆమె చెప్పగా చెప్పగా సుబ్బారావుగారు కూడా సరేనన్నారు

వేణు వైపు తిరిగి ఇలా అన్నారు

అబ్బాయి వేణు ఈ డిగ్రీకోర్సు పూర్తి అయిన దరిమిలా ఏం చేయదలిచావు?

'దేవుడు మేలు చేస్తే పైచదువుకు వెడదామనేదే నా ఉద్దేశం

అప్పటికే కొంత నీరసించి పోయారు సుబ్బారావుగారు

'పై చదువులంటే మాటలా ఖర్చుతో కూడిన వ్యవహారమేమో !? సలహా పూర్వకంగా అన్నారు


అవుతుందంత ఎందుకు కాదు నా స్నేహితులంతా చేస్తున్నట్లే నేనూ చేయదలచాను


'ఏమిటి బాబు అది?

మంచి కట్నం వచ్చే సంబంధాన్ని చూచుకోవడం ఆ డబ్బుతో చదువుకుని ఏదైనా మంచి ఉద్యోగం సంపాదించుకోగలిగితే భవిష్యత్తు మెరుగ్గా వుంటుందని ఆశ '

ఈ మాటలు విన్న తర్వాత సుబ్బారావుగారికి రెండు నిముషాల పాటు పెదవులు కదలలేదు ఆయన మనస్సు చివుక్కుమన్న ప్రతి సందర్భంలోను తన జీవిత చరిత్రలోని ప్రతిపుట, వాటిల్లోని ప్రతి అక్షరం కళ్ళకు కట్టినట్లు కనిపిస్తుంది తాను చేసిన పనులన్నీ తప్పదాలని తన పొరపాట్ల వల్ల కలిగిన ఫలితాలను కుటుంబం అనుభవించవలసి వచ్చిందని నిరాశతో క్రుంగిపోతారు అంతా శూన్యంగా కనిపిస్తుంది

మీరెంతో త్యాగపురుషులు మీ అంతటి వారు లేరు అని ఎవరైనా మెరమెచ్చులకు అన్నప్పటికి పొంగిపోయి తన జీవితం గ్రాండ్ సక్సెస్ అని





అంతరాలు – అంతర్యాలు

సంబరపడిపోతారు

సాదారణంగా ఆలోచనల్లో బ్యాలెన్సు లేనప్పుడే ఇలాంటి నిర్ణయాలకు రావడం జరుగుతుంది

శారీరకమైన బలహీనత కన్నా, మానసిక దౌర్బల్యం మహాదొడ్డ రోగం దీనివల్ల జీవితంలో లేనిపోని చిక్కులు కొనితెచ్చుకోవడమే అవుతుంది

వేణు కాదంటే సరోజకు పెళ్లి జరగదా ఎందుకు జరగదు కాని సుబ్బారావుగారి ఊహలు ఆలోచనలు అయితే ఆకాశానికి లేదా పాతాళానికి అన్నట్లుగా వుంటాయి

మానవ జీవితం సాఫీగా సాగడానికి బవుతిక పరిస్థితుల మాట అలా వుంచి, ముందు వాస్తవిక దృక్పథం అనేది ముఖ్యం ఇది లోపించినందువల్లనే పలు రకాల అనర్థాలు చుట్టుకుంటున్నాయి

సుబ్బారావుగారు సాలోచనగా వుండటం గమనించిన వేణు, బయటకు వెళ్లిపోయాడు ఆయన వదనం వివర్ణం కావడానికి గల కారణం ఏదై వుంటుందో వేణు ఊహించలేదు అందుకొసమని ప్రయత్నించనూలేదు

సుబ్బారావు గారు మంచంమిద నడుంవాల్చి కళ్లజోడు తీసి చేతిలో పెట్టుకుని కళ్ళు మూసుకున్నారు ఎంత ఆలోచించినా పరిస్థితులు తనకు ఎదురుతిరిగినట్లే కనపడుతున్నాయి అయినా కొంతసేపటికి కునుకుపట్టింది

★ ★ ★ ★ ★

అది విశాలమైన పార్కు. లాంటిన్లు వున్న చోట మాత్రం వెలుతురు బాగా వుంది మామూల చోట్ల సిమెంటు బెంచీలు వున్నప్పటికీ అక్కడ దీపాల కాంతి అంతగా పడటంలేదు సిమెంటు బల్లల మిద కంటే, పచ్చగడ్డి పరుపులా వున్న నేలమిద ఎక్కువగా జంటలే కనిపిస్తున్నాయి మొత్తంమిద పార్కును ఓ సారి కలయజూస్తే, శేషజీవితాన్ని గడుపుతున్నవారు, కొత్తగా జీవితంలో ప్రవేశించినవారు కొత్త కొత్త కోర్కెలతో. సరికొత్త రుచులు చవిచూడాలని ఉవ్విళ్ళూరేవారు కనపడుతున్నారు


ఆ పార్కులో ఓ మూల ఓ సిమెంటు బల్ల దాని వెనుక ఓ పెద్ద చెట్టు ఆ చెట్టు కొమ్మలు వంగి సిమెంటు బల్లపైన ఎత్తుగా వేసిన పందిరిలా పరచుకున్నాయి గాలి మందంగా వీస్తోంది ఆ సిమెంటు బల్లమిద ఓ అమ్మాయి కూర్చుని వుంది ఆమె చూపులు తదేకంగా వున్నాయి ఆ చూపులు ఎవరికోసమో నిరీక్షిస్తున్నట్లున్నాయి గులాబిరంగు సిల్కు చీర ఆ చీర అంచులకు వెడల్పాటి చెమ్కీ లతల, పూల బోర్డరు గులాబిరంగు జాకెట్టు నుదుటిపై అదే రంగు బొట్టు మెడలో లాకెట్ గొలుసు కుడిచేతికి రిస్టువాచి విప్పారిన పెద్ద పెద్ద కళ్ళు రోజ్ రెడ్ చెక్కిళ్ళు మదురానుభూతిని కలిగించే సుధా మదురమైన అదరాలు నిండారిన యవ్వన శొబకు వన్నె తెచ్చే పొంకం – కాలు మిద కాలు వేసుకుని కూర్చున్న ఆ లలనామణి ఎవరో'?

ఇంతలో ఓ యువకుడు అటు వైపు అడుగులు వేస్తూ వచ్చాడు ఆ జవ్వని కూర్చున్న చోట అతనికి గుర్తేనని, అతని నడక చెబుతోంది సన్నగా, పొడవుగా వున్న ఆ యువకుడు సమీపించేసరికి ఆ సిమెంటు బల్లమిద కూర్చున్న 'బేబి' చివాల్న లేచి 'హాయ్, వేణు, ఇప్పుడా రావడం అరగంట నుంచి నీ కోసం ఆరాటంతో ఎదురు చూస్తున్నాను ' అంది అలా అంటూనే తన కుడి చేతిని అందించింది అందిపుచ్చుకున్న ఆ అరచేయి మధ్యలో సనసన్నగా గోటితో మిటాడు అబ్బాయిగారు ఇకనేం విద్యుత్ వేగంతో ప్రసరించిన ప్రేమతరంగాలు, ఆ భామామణి హృదయ విపంచిని ఘాటుగా మిటాయి కాబోలు 'కెవ్వు' మనబోయింది ఇది ఏకాంతం కాదని మనసు హెచ్చరించింది కాబోలు 'కెవ్వు' మన్న కేక మధ్యలోనే ఆగి గాలిలో కలిసిపోయింది

'రాధా ఆలస్యమైందా క్షమించు అసలు – నిరీక్షణలోనే ఆనందం వుందంటారు కదా విజ్ఞులు ' ఇది వేణుగారి నాదం

ఈ వేణు నాదం – ఆ భామామణికి నచ్చక –

'అబ్బ ఏమిటోయ్, తెలుగు పండితుడిలా ఈ బాష ఇంగ్లీషు లెక్చరర్‌లా



మాట్లాడు బావుంటుంది ఇది బామామణి వాదం

'లవ్‌బర్డ్స్ ఒకరికొకరు వెయిట్ చేయడంలోనే థ్రిల్ వుందంటాను ఒ కే !?'

'ఒ కే అంటూ ఆ బేబీ బామామణి నోరార పకపక నవ్వింది అలా నవ్వుతూనే అబ్బాయిగారి అరచేయి పట్టి లాగింది ఒకరి సరసన ఒకరు హత్తుకుని కూర్చున్నారు మెత్త మెత్తగా ఒత్తుకుంటుంటే, మత్తు మత్తుగా వుంది కాబోలు, ఇద్దరి చూపులు మన్మద బాణాలు విసురుకున్నాయి

'డియర్ అబ్బాయిగారి వలపు పిలుపు

'ఊఁ ' డోలాయమాన హృదయం పలుకు

'కమ్ నియర్

'ఊఁ హుఁ '

డోంట్ పియర్

'నాట్ హియర్ '

'నౌ హియర్ '

ఈ డైలాగులు వినలేక, ఆ బేబీ పమిట కొంగు సిగ్గుపడి క్రిందకు జారిపోయింది అమ్మాయిగారికి ఇదేమి తెలియదు పాపం అబ్బాయిగారి చూపులు మెల్లగా క్రిందికి దిగాయి పాలరాయి నునుపుతో నిగనిగలు సనసన్నగా కనిపించేసరికి గుండెలు గుబగుబలాడాయి

'డియర్ ఇటు చూడు ఇది కలకంఠి కోయిల పిలుపు

డియర్‌కి మైండ్ క్లియర్‌గా లేదు అందుకే మళ్లీ చూపులు పైకి లేచాయి బేబి అదరాలు అదరుతూనే ఆహ్వానించగా, డియర్ పెదవులు బెదురుతూనే వెళ్లి ఢీకొన్నాయి నాలుగు పెదవులు కలసి అమృతం పంచుకున్నాయి ఇదంతా పాపం క్షణంలో సగం సేపులోనే జరిగిపోయింది

'వేరుసెనక్కాయలు ' అన్న కేక వినబడటంతో సిమెంటు బల్ల మీద సీను రసాభాసైపోయింది ఆ ఇద్దరు త్రుళ్లిపడి, ఖంగుతిన్న మొహాలతో సర్దుక్కూర్చున్నారు ఆ సెనక్కాయల కుర్రాడు సమీపిస్తుంటే బేబి గుండె నీరైపోగా, డియర్ గుండె బగ్గుమంది ఆ కుర్రాడి దగ్గర వేరుసెనక్కాయలు కొని 'ఇక దయచెయ్ అన్నారు వాడు వెళ్లిపోయాడు

ఇక డైలాగులు ప్రారంభమయ్యాయి ఇదొక ప్రహసనం కాబోలు

'డియర్ ' ఇది అమ్మాయిగారి చల్లని పిలుపు

'ఊఁ '

'ఊఁ కాదు మాట్లాడు

'ఏం మాట్లాడను '

'ఏదో ఒకటి అయినా నీకు తెలియదా ?'

'నువ్వే చెప్పు '

'మనం ఒక్కటైపోయేది ఎప్పుడు ?'

'అయ్యబాబోయ్ ఇప్పుడేనా '

'అబ్బ అది కాదోయ్ మనం ఒకింటివాళ్లమయ్యేది ఎప్పుడూ అని ?'

'అదా అలా చెప్పు ముహూర్తంనాడు

అదే, అదే, అదెప్పుడన్నదే ప్రశ్న '

'నా ఫైనలియర్ గడిచిన తర్వాత '

'పోనీ, నీ ఫైనలియర్ ఫైనల్‌గా ఎప్పుడవుతుందో అదైనా చెప్పు

'అంటే నీ వుద్దేశమేమిటి అసలు కాదనేనా '

'అబ్బ, ఇంతలోనే అంత కోపమా ప్రియా '

'కోపం కాదు ప్రేయసీ నీ, నా ఫైనలియర్ పూర్తి అయ్యాక, మన ఇద్దరికీ ఒకే చోట ఉద్యోగాలు దొరికాక అప్పుడు ఒక్కటైపోయి, స్వర్గధామంలో '

'అబ్బ ఎంత తీయని కల '

'ఇది కల కాదు బేబి, నిజం మా అన్నయ్య బ్యాంకు మేనేజరు ఎలాగైనా సరే నాకు, నీకు కూడా ఉద్యోగాలు గ్యారంటీ టెస్టులు వ్రాసి, ఇంటర్వ్యూలో పలుకుబడి ఉపయోగించే పూచి నాది '

నిజంగానా!? '

'ఊఁ '

'మా నాన్నగారు బెనారెస్ యూనివర్శిటీలో ప్రొఫెసర్ నా కోసమని రెండు లక్షల క్యాష్ బ్యాంకులో దాచారు మన పెళ్లయితే ఆ డబ్బు కూడా మనకే వస్తుందిగా '

'ఓసి దీని తెలివి మండ శృతి కలపడంలో నాకంటే నాలుగు ఆకులు ఎక్కువే చదివిందన్న మాట,' అనుకున్నాడు హీరోగారు

బేబికి మళ్లీ మత్తు ఆ మత్తు ఆమె చూపుల్లో ప్రతిఫలిస్తూనే వుంది దానికితోడు తీయని ఊహలతో పరవశమైపోతోంది వీటికి తోడు వేడి వేడి నిట్టూర్పులొకటి అంతేనా ఆ నిట్టూర్పులతో పాటు లయబద్ధంగా ఆమె హృదయం పొంగుతూ, కుంగుతూ వుంది

ఈ అవస్థలో అంది అమ్మాయిగారు మళ్లీ 'డియర్ ఇటు చూడు ' అని

అబ్బాయిగారు చూస్తూ అన్నాడు 'ఏం కావాలి ' అని

'కొసరు '

'అంటే '

'ష్ '

'అదా '

'అవును అదే '

'ష్ ష్ ష్ ష్' అన్న నాలుగు స్ట్రోకులు స్పీడుగా తగిలి తగాయి

'అబ్బ తీపి ఎక్కువైంది చాల్లే ఇవ్వాల్టికి '

'అయితే ఇక లేద్దామా '

కాసేపటికి ఇద్దరూ చేయి చేయి కలిపి లేచారు గేటు దాటిన తర్వాత 'టా, టా' లతో విడిపోయారు

* * * * *

రఘు పరుగున వచ్చి 'తాతయ్యా, తాతయ్యా నాన్న వస్తున్నారు అని

అంతరాలు– అంతర్యాలు

బిగ్గరగా చెప్పాడు సుబ్బారావుగారు రఘు మాటలు విని మెల్లగా లేచి కూర్చున్నారు ఇంతలో అల్లుడు ముత్యాలరావు రానే వచ్చాడు

పొడుగ్గా, సన్నగా, చామనచాయ రంగులో వుంటాడు మామగారిని చూచి నమస్కరించి కుశలమడిగాడు చిరునవ్వు పెదవులపై కనిపిస్తున్నా దిగులు, విచారం అతని చూపుల్లోంచి తొంగి చూస్తున్నాయి నీరస పడినట్లు, ప్రక్కనే వున్న ఓ బల్లమీద కూర్చున్నాడు

అల్లుడుగారూ' మీరు మరి బలహీనంగా వున్నట్లున్నారు పది రోజులపాటు సెలవుపెట్టి రెస్టు తీసుకోలేక పోయారా'? ఇది మామగారి సలహాపూర్వకమైన ప్రశ్న

ముత్యాలరావు రెండు నిముషాలు తటపటాయించి యిలా అన్నాడు

నాకూ అదే అభిప్రాయం వుందండి కాని మనం అనుకున్నవి అనుకున్నట్టు జరుగుతాయా ఎన్నిచిక్కులు


అవును బాబు, నువు చెప్పింది యదార్థమే అసలు, జీవితమంటేనే సమస్యలమయం ఒక సమస్యను తీర్చి కాస్త ఊపిరి పీల్చుకుందామనుకున్నంతలో మరో సమస్య వచ్చి పడుతుంది ఇలా ఊపిరి సలపకుండా సమస్యలు పుంఖాను పుంఖంగా వచ్చి మీదపడుతుంటాయి వీటి మధ్య నలిగిపోతూ ఆర్థాయుష్షుతోనే హరి అంటున్నాడు మానవుడు

ఇలా మామగారు ఆయన దోరణిలో చెప్పుకుపోతుంటారని ముత్యాలరావుకి తెలియడం ఇది కొత్త కాదు

ఇంతలో శాంత రెండు కాఫీ గ్లాసులతో వచ్చింది సుబ్బారావుగారు కాఫీ తీసుకొన్నాడు ముత్యాలరావు ఓ గుటకవేసి ఇలా అన్నాడు

మామయ్యగారు' మీరు జీవితాన్ని కాచి వడపోసిన వారు ప్రతి మాటలోను అనుభవాలసారం ఇమిడివుంటుంది అందుకు మిమ్మల్ని అభినందించవలసిందే కాని నేను చెప్పవచ్చేదేమిటంటే మీతరం వేరు– మా తరం వేరు అని ఎందుకంటారా వినండి ఇప్పటి వాళ్లలో ఇమడలేక సతమతమవుతున్న వారిలో నేను కూడా ఒకడిని కాకుంటే నా పరిస్థితి ఇలా వుండదు

ఈ మాటలు, అల్లుడు ఎందుకు అనవలసి వచ్చిందో మామగారికి అర్థం కాలేదు అల్లుడు తిరిగి చెప్పడం ప్రారంభించాడు



నాతో పనిచేస్తున్న సాటి గుమస్తాలు రెండు చేతులా ఆర్జిస్తున్నారు పాపభీతిగల నాబోటి గాడికి నోట్లో కరక్కాయపడుతోంది ఏమంటారు ?

మీరు చెప్పేది నా సిద్ధాంతానికి పూర్తిగా విరుద్ధం పాపభీతి అని ఎందుకనుకోవాలి మీరు చెప్పింది కేవలం అవినీతి అత్యాసవల్ల జనించిన దుర్బుద్ధి అవినీతిపరులు, లంచగొండులు సంఘానికి చీడపురుగులంటాను ప్రిన్సిపల్స్ అనేవి లేకపోతే జీవిత ప్రయోజనం ఏమిటండి ఈ మాటలను సుబ్బారావుగారు కించిత్తు ఆవేశంతోనే అన్నారు

మీరు చెప్పిన మాటల్లో కొంతవరకు నిజం లేకపోలేదు కాని మధ్య తరగతి కుటుంబాల ఆర్థిక పరిస్థితి తెలిసినదేగా మరి అవినీతికి పాల్పడక ఏం చేస్తారు చెప్పండి

మీరు లక్ష చెప్పండి తప్పు తప్పే తప్పును సమర్థించడ మనేదిపెద్ద తప్పు ఏమంటారు?

కాదని ఎలా అంటాను అసలు మొత్తం అదికార యంత్రాంగమే అవినీతి మయమైపోతోందని అందరూ అంటున్నమాటే అందువల్ల ఈ రోజున అవినీతి అనే మాటకు అర్థం లేకుండా పోయింది నిజమే నంటారా ? ముత్యాలరావు సూటిగా ప్రశ్నించాడు

మీరు చెప్పింది యదార్థమే అందుకు నేను కూడా బాదపడుతూంట ఇండిపెండెన్సు స్ట్రగుల్లో గాందిగారి పిలుపునందుకుని నేను, నా మిత్రులు ఎంతో మంది ఉద్యోగాలకు రాజీనామా చేసి లాఠి దెబ్బలు తిని, జైళ్ల పాలయ్యాము ఇదంతా ఎందుకోసం చేశాము దేశం కోసం కాదూ కాని ఇప్పుడు వచ్చిన పరిణామమేమిటో నాకు తెలియకపోదు స్వాతంత్ర్యాన్ని అపహాస్యం చేస్తున్నట్లు స్వార్థపరులు అవినీతిపరులు అందలమెక్కి కూర్చుంటున్నారు

మామగారి ఆవేశాన్ని చల్లార్చడానికి అల్లుడు ప్రయత్నిస్తూ–

మామయ్యగారూ' మనం ఆవేశపడినందువల్ల ప్రయోజనం పూజ్యం మీరు, మీ మిత్రులు త్యాగాలు చేశారన్న పేరైనా ఇప్పుడు మిగిలిందా అని ప్రశ్నిస్తున్నా మీరు బాదపడకండి

కాని సుబ్బారావుగారు ఈసారి నిజంగానే ఆవేశపడ్డారు

పరాయివాడి దాస్యం నుంచి దేశాన్ని విముక్తి చేయాలన్న కృతనిశ్చయంతో దీక్షతో ఆనాడు ఎందరో త్యాగాలు చేశారు తమ భవిష్యత్తు ఏవిదంగా వుంటుందోనని వాళ్ళు ఊహించ లేదు కాని, ఆనాడు త్యాగాలు చేసిన వారెందరో ఈనాడు అనామకులుగా మిగిలి పోయారు ఇలాంటి వారిలో చేరిన వ్యక్తే సుబ్బారావుగారు కూడా అల్లుడి ప్రశ్నకు ఆయన వెంటనే సమాదానం చెప్పలేక పోయారు బొమముడివైచి సాలోచనగా తలదించారు మామగారు బాదపడ్డారని గుర్తించి ప్రసంగాన్ని మళ్లించడానికి ప్రయత్నిస్తూ–

మామయ్యగారూ' మీరు ప్రయాణ బడలికతో వున్నట్లున్నారు విశ్రాంతి తీసుకోండి అన్నాడు మెల్లగా

అబ్బె లేదండి నాకేం బడిలిక లేదు అన్నట్లు అసలు విషయం మరచాను అమ్మాయిని, పిల్లల్ని రేపు ఉదయం తీసుకు వెడదామనుకుంటున్నాను మీ ఉద్దేశం ?

నా ఉద్దేశమంటూ ఏమి లేదు కాని మూడవ కాన్పు పుట్టింట చేయకూడ దంటారేమో '?

ఆఁ ఈ పట్టింపులన్నీ పెట్టుక్కూర్చుంటే అయినట్లే మన పరిస్థితులను బట్టి పద్ధతులు మార్చుకోవాలనే వాళ్లలో నేనొకడ్ని చాందసుడ్ని అనుకుంటున్నారా ఏమిటి అంటూ సుబ్బారావుగారు తనను తాను అభినందించుకున్నట్లుగా పకాలున నవ్వారు

అయితే నాకూ అభ్యంతరం లేదు

ఆ రోజు సాయంత్రం సుబ్బారావుగారు బజారుకు వెళ్లి ముత్యాలరావుకోసం టానిక్‌లు కొని తెచ్చారు

(ఇంకాఉంది)

వారఫలం

6-9-1985 శుక్రవారం మొదలు

12-9-1985 గురువారం వరకు

★ **మేషం** : నాలుగు విధాలా లాభదాయక దినం. **ఆశించిన** విధంగా డబ్బు అందుతుంది. **అయినా** ప్రయోజనం, చెల్లించవలసినదే అధికమే. సరి వారితో మాట పట్టింపు రాకుండా చూచు కోవాలి. స్త్రీలకు : ధనరూపంగా, ఉద్యోగ రూపంగా ఎలాంటి అనానుకూలత లేదని గ్రహించండి.

★ **వృషభం** : దూరబంధువులు యింటికి రానున్నారు. పోయిన వస్తువులు మరలా సేకరించుకోగలరు. వ్యాపార నిమిత్తం చుట్టుపట్ల ప్రాంతాలకు పోగలరు. శుభకార్యపు సంబంధమైన **ఆలో**చనలుండగలవు. వ్యాపారంలో ఎలాంటి లోపం రాదు. స్త్రీలకు : చుట్టుపట్ల వారితో తగాదా తంటాలు రాకుండా చూచుకోవాలి.

★ **మిధునం** : అలవాటుగా చేసే పనులందు ఎలాంటి అంతరాయాలుండవు. **అయినా** చేసిన పనిని మరలా చేయవలసి రావచ్చు. చుట్టాలు యింటికి రాగలరు. మర్యాద చేయటంతో కాలక్షేపం. సాహితీ మార్గాన కొందరకు సదవకాశా లేర్పడవచ్చు. స్త్రీలకు : ధనాదాయం, ఉత్సాహ వంతమైన దినాలుగా పరిగణించాలి.

★ **కర్కాటకం** : ఎంతో కాలంగా జరగని వ్యవహారాలు సానుకూలం కాగలవు. అభిమానించే వారుంటారు. గ్రహించి మేలు పొందండి. నూతన వ్యక్తులను కలియగల అవకాశాలుంటాయి. స్త్రీలకు : అధిక ప్రయోజనమైన వ్యవహారాలుండ-గలవు. ధనాదాయానికి లోపంలేదు.

★ **సింహం** : ఎంతో కాలంగా దూర ప్రాంతాలకు పోదామనుకొన్నా సాగని ప్రయాణం ఈ వారం జరుగనున్నది. నూతన మిత్రులను కలిసికొ గలవారం. గౌరవ పదవులను కొందరు పొంద గలుగుట కూడా గమనించగలరు. స్త్రీలకు : ఉద్యోగరీత్యా పెంపు, కొందరకు 'ప్రమోషన్' లభ్యం కావటానికి అవకాశమున్న దినాలు.

★ **కన్య** : వ్యవహారం ఏదయినా అపరి ష్కృతంగా ఉంటే, శ్రమించి పరిష్కరించుకోవటం న్యాయం. ప్రయాణాలు చేయటం సాధ్యమైనంతలో ఈ వారం మానుకోవటం శ్రేయం. చాలమందికి వ్యాపారరీత్యా అనుకూల వారం. స్త్రీలకు : దూర బంధువుల రాక, సంతోషంగా వారం గడపటం, శుభకార్య ప్రస్తావనలు, యత్న కార్యానుకూలం గలవార

★ **తుల** : నూతన వస్తు సేకరణకు అవకాశమున్నది. ఇంట దొంగతనం జరుగుతుం-దేమో జాగ్రత్త. ఎన్నడో ఆశవదిలిన ఒకానొక వ్యాపార విషయం వెలుగులోనికి రానున్నది. అందుకోండి. స్త్రీలకు : కొందరకు సాహితీ మార్గాన ఆదాయముంటుంది.

★ **వృశ్చికం** : గౌరవ పదవులు కొంద రందుకోగలరు. సభాగౌరవము కొందరు పొందగలరు. నూతన వ్యాపారమందు కొందరు శ్రద్ధ వహించగలరు. ఉద్యోగరీత్యా కొందరికి మేలు జరగనున్నది. శ్రమించండి. స్త్రీలకు : ఆశించి నంతకన్న ఆదాయం అధికం, ఆరోగ్యరీత్యా అభివృద్ధి.

★ **ధనుస్సు** : మాటల్లో, చేతల్లో ఒకే విధంగా ఉన్నారనే పేరు పొందనున్నారు. వ్యవహార-రీత్యా మీకు మేలు చేకూరనున్నది. ఇతరులకు సాయపడటం అవశ్యమే కాని, స్వకార్యాచరణం కూడా ఆవశ్యకమేగదా! స్త్రీలకు : వస్తు వాహన సేకరణకు అనుకూల వారం.

★ **మకరం** : ఆదాయమందు క్రితపు వారాలకన్నా కొంత లోపం కనిపించకతప్పదు. అంతేగాక అధిక వ్యయం చేయవలసిన ఘట్టా-లుంటాయి కూడా. వెనుకు ముందు లాలోచించి వ్యాపార వ్యవహారాలకు దిగవలసిన అగత్యమెంతైనా ఉన్నది. స్త్రీలకు : కుటుంబభారం అధికం, ఉద్యోగ-రీత్యా కూడా శ్రమకరమే.

★ **కుంభం** : శ్రమించి ఒకానొక వ్యవహారమందు అనుకూలత సాధించుకోగలరు. వృత్తియందు అధిక పెంపు కనిపిస్తుంది. విదేశ గమనానికి కొందరకు ప్రయత్నాలు ప్రారంభం కానున్నవి. ధనాదాయానికి లోటులేని వారమే. స్త్రీలకు : సకల విధాలా ఉత్తమ ఫలదాయక వారమే.

★ **మీనం** : సజ్జనులతో గోష్ఠి. మిత్ర బాంధవులలో ప్రసిద్ధి, సాహితీ మార్గాన అభివృద్ధి, మీ వ్యాపారం వృద్ధి చెందగల మార్గాలు అన్వే-షించుటతో వారం గడుపుతారు. అయినవారితో తగాదా తంటాలు రాకుండా చూచుకోండి. మిమ్ముల సందేహించి వ్యాఖ్యానించే వారుంటారు. గమనించి మెలగండి. స్త్రీలకు : ఉద్యోగరీత్యా పెంపు చేకూరగల సమయం, గమనించండి.

—విద్వాన్ కోటసత్యరంగయ్యశాస్త్రి

వ్యక్తిగతం



రూత్ లారెన్స్ వయసు 13 సంవత్స రాలు. ఈమె ఆక్స్ ఫర్డ్ విశ్వవిద్యాలయం నుంచి ఈ మధ్యనే లెక్క లలో ఆనర్స్ డిగ్రీ తీసుకున్నది. పరీక్షకి వెళ్ళిన 192 మందిలో ఈమెదే ప్రథమస్థానం. గతంలో ఆక్స్‌ఫర్డ్ నుంచి డిగ్రీలు తీసుకున్న వారందరిలోకీ ఈమె వయసులో చిన్నది. చిన్నప్పుడు ఈమె ఏ స్కూలుకీ వెళ్ళలేదు. తల్లిదండ్రులే గురువులు. రూత్ తన 9వ ఏట హైస్కూల్ పరీక్ష పాసైంది. తర్వాత రెండేళ్ళకి విశ్వ విద్యాలయ ప్రవేశ పరీక్షకి వెళ్ళి 530 మందిలో మొదటి స్థానాన్ని అందుకున్నది. ఆక్స్‌ఫర్డ్‌లో మరో ఏడాది చదివి మాస్టర్స్ డిగ్రీని అందుకోవటమే కాక పదహారేళ్ళకే పి. హెచ్. డి. తీసుకోవాలని ఈమె సంకల్పం. దాన్ని ఈమె సాధించ గలిగితే బ్రిటన్‌లో ప్రొఫెసర్లు అయిన వారందరికంటే వయసులో చిన్నది అవుతుంది. 1717లో కోలిన్ మెక్‌లారిన్ అనే ఆయన తమ 19వ ఏట ప్రొఫెసర్ అయినారు. సర్ సి. వి. రామన్ తమ 13 ఏట ఎఫ్. ఎ. పాసైనారని అంటారు. ఉడ్‌పర్డ్ అనే రసాయన శాస్త్రవేత్త తమ 18వ ఏట డాక్టరేట్ తీసుకున్నారు. తర్వాత ఆయనకి నోబెల్ బహుమతి కూడా లభించింది. మరి రూత్ లారెన్స్ లెక్కలలో ఎలాంటి అద్భుతాలని సాధిస్తుందో వేచి చూడవలసిందే!..... ☐



బెంగాలీనటి శ్రీమతి మహువారాయ్ చౌదరి ఇటీవల కలకత్తా వైద్య పరిశోధనా కేంద్రం ఆసుపత్రిలో కన్ను మూశారు. ఈమె వయసు 30 సంవత్సరాలు. తీవ్రంగా వొళ్ళు కాలిన గాయాలతో ఆమెని ఆస్పత్రిలో చేర్పిన పది రోజులకి మరణించారు. స్టవ్ పేలడం వల్ల ఈ దుర్ఘటన జరిగిందని ఆమె చెప్పారు. కానీ ఈ ప్రమాదం వెనుక ఏదైనా కుట్ర ఉందేమోనన్న అనుమానం కొంత మందికి ఉన్నది. ప. బెం. రాష్ట్ర నేర పరిశోధక విభాగం దర్యాప్తు చేస్తున్నది. శ్రీమతి మహువారాయ్ చౌదరికి భర్త, ఒక కుమారుడు ఉన్నారు. ఈమె నటించిన చిత్రాలు 50కి పైనే ఉన్నాయి. దాదర్ కీర్తి, సావిత్రి– సత్యవాన్, శేషరక్ష ప్రభాత్ ప్రియ, శత్రు మొదలైన చిత్రాలు ఈమె పేరు ప్రతిష్ఠలని పెంచాయి. ఈమె నటించిన టి.వి. చిత్రం "ఆద్మీ ఔర్ ఔరత్"కి జాతీయ సమైక్యత అవార్డు లభించింది. ..... ☐

మన నారాయణరెడ్డిగారు

"ఎవరంటి వారు?"

"ఇంకెవరు? మన నారాయణ రెడ్డిగారు!"

ఉస్మానియా విశ్వ విద్యాలయంలో ఆచార్యులయినా, అధికార భాషా సంఘానికి అధ్యక్షం వహించినా, పద్మశ్రీ పొందినా; మీరట్, ఆంధ్రా, నాగార్జున విశ్వవిద్యాలయాల నుంచి గౌరవ డాక్టరేట్స్ అందుకున్నా; స్టేట్, సెంట్రల్ సాహిత్య అకాడమి అవార్డులు, బిర్లా అవార్డ్, సోవియట్ లాండ్ నెహ్రూ'ఎ' అవార్డ్ మొదలైన అవార్డు లెన్ని వరించినా; మలేషియా, అమెరికా, రష్యా, మొదలైన విదేశాలెన్ని సందర్శించి వచ్చినా; ఈనాడు సార్వత్రిక విశ్వవిద్యాలయానికి ఉపాధ్యక్షులయినా; ఆ మహాకవి తెలుగువారికి "మన నారాయణ రెడ్డిగారే!"

"వెన్నెలవాడ"లో తీయగా గొంతెత్తిన వారి కలం "కర్పూర వసంతరాయలు"లో వసంత సౌరభాలు విరజిమ్మి "నా వాదం సామ్యవేదం" అంటూ సమన్వయ దృక్పధంతో అభ్యుదయ పథంలో ముందుకు సాగి, విశ్వాత్మను ఆత్మీకరించుకొన్న మానవత విశ్వరూపాన్ని 'విశ్వంభర"లో దర్శించింది. ప్రదర్శించింది.

"కర్పూర వసంతరాయలు" శృంగార కావ్యం అయినా, ప్రాధాన్యం క్షణికాకర్షణలకు కాదు-బాహ్యాకర్షణలకు అతీతమైన ఆత్మబంధానికి!

"నీవొక నాగ స్వరమవు
నేనో, నాగిని మాత్రము
ఇరువుర బంధించి వేసే
నేదో, అంతస్సూత్రము......" అంటుంది, లకుమ.

ఇది సృష్టికే మూలమయిన అంతస్సూత్రం అంటారు, విశ్వంభరలో!

"ఏ కుదురూ లేని గ్రహతారకలు
ఎలా మిగిలి ఉన్నాయి?
కనిపించని అంతస్సూత్రాలలో
కట్టువడి ఉన్నాయి...."

ఈ కారణంగానే, కర్పూర వసంతరాయలు సాధారణ శృంగార కావ్యం కాక, దివ్య ప్రణయ నవ్య ప్రబంధంగా నిలిచిపోయింది-

"ఇప్పటి ధర్మజుడు
కర్చెసీకి కట్టుబడి
కట్టుకున్న ఆలిని అమ్ముకోడు....." అంటూ సంప్రదాయాలను గుడ్డిగా అనుసరించని కొత్త తరానికి నిర్వచనాలు పలికారు.


"హాలాహలాన్ని కుత్తుకలో నొక్కి
అమృతాన్ని పంచుతున్నాడు-
చీకటి బోనులో చిక్కుపడిపోయిన
వేకువకు కట్లు విప్పుతున్నాడు
మంటలు గంటలు మోగిస్తూ
మహోదయద్వారాలు తెరుస్తున్నాడు....."

అంటూ ఆశాజీవి మూర్తిని రూపు కట్టించారు.

"ఇలకు దిగిన మనిషి స్వర్గ పతితుడా?
ఇలనే స్వర్గీకరించు మహితుడా?"

అని "భూమిక"లో కవి మనసును తట్టిన ప్రశ్న

"అయితే వెళ్ళిపో మట్టి మనిషీ! ఆ మట్టిలోకి!"



"అలాగే, వెళ్ళి పొంగిస్తాను, ఆ మట్టిని నింగిపైకి-"

"అందాకా వచ్చిందా, నీ అహంకృతి?"

"అక్కడే మొదలవుతుంది, మానవ సంస్కృతి-"

అనే సమాధానాన్ని అందిస్తుంది, "విశ్వంభర" లో! ఈ "అహంకృతి",-అన్వేషణ, ఆత్మగౌరవం! ఇవే మానవత్వానికి ఊపిరి.

"విశ్వంభర" లో నే......

"మనసొక మహాసాగరం
తాను కట్టుకున్న చెలియలికట్టను,
తానే కబళించాలని చూస్తుంది.

అనంత జలరాశి తానైనా,
ఆర్పుకోలేదు, తనలోని చిచ్చును!" అని అగమ్యమైన మనసును, అన్వేషించటానికి పూనుకొన్నారు.

"సహస్ర కిరణ ముఖాలతో
సత్యాన్ని ప్రబోధించే కాంతిని
పడమటి కొయ్యకు బంధించి,
పడును చీకట్ల మేకులు దించి,
నల్లనల్లగా నవ్వింది, అజ్ఞానం -"

ఏసుక్రీస్తును శిలువ వేసిన సమాజం, అన్ని కాలాలలోనూ సత్యానికి శిలువ వేస్తూనే ఉంటుంది, నల్లని అజ్ఞానంతో! అయినా సత్య స్వరూపం సహస్ర కిరణాలతో వెలిగే ప్రకాశం, పడమటి కొయ్యకు శిలువ వేస్తే తిరిగి తూర్పున ప్రకాశిస్తుంది.

సృష్టికి సార్ధక్యం మానవుని అవతరణ. ఏమిటీ మానవుని ప్రాముఖ్యం? అతనిలోని అన్వేషణ, రసాస్వాదన, కళావిష్కరణ, ఆత్మచైతన్యం! మానవత విశ్వతోముఖ వివిధ కోణాలలో, మానవజన్మ సార్థక్యానికి అద్దంపట్టే, ఆధునిక మహాకావ్యం విశ్వంభర.

నారాయణరెడ్డిగారి దృష్టిలో

"మతాన్ని నిలిపింది, మతాతీతంగా నిలిచింది భాషే!
వర్ణమాలలో వర్ణాతీతంగా ఎదిగింది భాషే!"

ఈ కారణం వల్లనే, వారు కులమతాతీతంగా ఎదిగిన విశ్వకవి కాగలిగారు.

ఆచార్యులుగా వారు ఆంధ్రేతర విద్యార్థులను సహితం తన క్లాసుకు ఆకర్షించుకోగల ఉపాధ్యాయులు ఎందరెందరికో. పరిశోధనలో త్రోవలు చూపి పిహెచ్. డి. పట్టాల కర్తలను చేసిన ఉత్తమోత్తమ పర్యవేక్షకులు.

ఉపన్యాసకుడుగా ఆబాలగోపాలాన్నీ ఆకర్షించగల వక్త. చిరునవ్వుతోనే చురకలు పెట్టగల చమత్కారి. ఒకానొక సభలో రెడ్డిగారి కంటె ముందుగా ఒక వక్త మాట్లాడుతుండగా సభ్యులు గోల చేసారు. తర్వాత రెడ్డిగారు మాట్లాడుతూ "మనలో చాలామంది మాజీ బాలలున్నారు, మాజీ మంత్రుల్లాగ....." అనగానే సభ నవ్వులతో నిండిపోయింది. "మంత్రగాని చిరునవ్వు చేయలేనిది, మంత్రిగారి చిరునవ్వు చేస్తుంది." లాంటి చమత్కార ప్రయోగాలెన్నో!

వ్యక్తిగా ఆయన అజాత శత్రువు. వాద వివాదాలకూ, కక్షలకూ కావేషాలకూ, అతిదూరంలో ఉంటారు. ఎంత చిన్నవారినైనా తీయగా పలకరించే సౌజన్యమూర్తి. ఎంత గొప్పవారి ముందైనా ఆత్మగౌరవం వదులుకోని గంభీర వ్యక్తి. ఆవేశాలతో ఊగిపోరు. ఉద్రేకాలతో రెచ్చిపోరు. అందరి హృదయాలకూ ఆత్మీయంగా సన్నిహితులు కాగలరు. అందుకే, ఈనాడు సార్వత్రిక విశ్వవిద్యాలయానికి ఉపాధ్యక్షులు, "మన నారాయణరెడ్డిగారు!"

-సి ఆనందారామం


ఈ వేళ కూడా ఆఫీసులో
రోజంతా పనే...ఇక యింటికి వచ్చేటప్పుడు,
బస్సులో అబ్బ, ఊపిరాడనంత మంది
జనం. అయితే ఏం! ఇంటికి రాగానే స్నానం
చేస్తే హాయిగా ఉంటుంది. ఒక కప్పుడు
హార్లిక్స్ త్రాగితే అలసటంతా పోతుంది.
మాల్టెడ్ బార్లీ, వెన్నతో కూడిన పాలు, బంగారు పచ్చ గోధుమలలోని పోషక శక్తుల మంచితనమంతా చక్కగా రంగరించబడిన హార్లిక్స్ ఎంతో పుష్టికరమైన పానీయం.
పోషక శక్తిని సమకూర్చేందుకు ఉత్తమ మార్గంగా అందరు నమ్ముతారు. 100 సంవత్సరాలకు పైగా ప్రపంచమంతటా లక్షలాది కుటుంబాలు హార్లిక్స్‌ని నమ్ముకున్నాయంటే ఆశ్చర్యం ఏముంది?
Horlicks
The Great Nourisher
కొత్త సమయం,
కొత్త రూపం
మంచి పుష్టికరమైనది

8241

డెక్టర ఇనసైత

వక్కలంక పద్మావతి

కామేశ్వరరావు గబగబ మేడ మెట్లెక్కుతూ టర్నింగ్‌లో కనిపించిన బోర్డు చూసి తనకు కావలసిన చోటు అదేనని కన్‌ఫర్మ్ చేసుకున్నాడు

అది డా పిచ్చేశ్వరరావు ఎ జి ఎస్ సి సి (మలేషియా) గారి హాస్పిటల్

కామేశ్వరరావు తిన్నగా కన్సల్టింగ్ రూంలోకి వెళ్ళకుండా ఓసారి బాల్కనిలోకి వెళ్ళి పిల్లర్ మాటున నిలబడి రోడ్డు మీదికి అటు ఇటు కలియజూశాడు తన నెవరైనా గమనిస్తున్నా రేమోనని

అలా ఎవరూ కనిపించక పోయేసరికి 'హమ్మయ్య' అనుకుని బిక్కు బిక్కుమంటూ కన్సల్టింగ్ రూంలో అడుగుపెట్టాడు

అక్కడి మూలనున్న స్టూల్ మీద కూర్చున్న పదిహేనేళ్ళ కుర్రాడు, కామేశ్వరరావుని చూడగానే ఛక్‌మని లేచి నిలబడి అతన్ని క్రింది నుంచి పైదాకా తేరిపార చూశాడు

"నువ్వెవరు?' అన్నాడు కామేశ్వరరావు

'నేను కుర్రాణ్ణి, కాపౌండర్ని, హెల్పర్ని ఇంకా

డాక్టరు కూడానా?'' అన్నాడు

'హహ్హ, ఇంకా కాలేదు సార్' టైం వుంది లోపల పేషెంటుని చూస్తున్నారు యీలోగా మేం చెకప్ చేస్తాం" అన్నాడు హీరోలా

ఓసారి అటు ఇటూ నడిచి చూపించమన్నాడు క్రింద కూర్చుని లేవమన్నాడు ఇలా అతను చెపుతుంటే కామేశ్వరరావు చేస్తున్నాడు ఆ కుర్రాడు నోట్ బుక్ తీసి నోట్ చేసుకుంటున్నాడు

కామేశ్వరరావుకి సిగ్గుగా వుంది వాడి జోకులు వింటుంటే అయినా బిక్కచచ్చి ఊరుకున్నాడు

వాడు అడిగిన విధంగా అడ్రసు ఇచ్చాడు

డాక్టరు నుంచి పిలుపొచ్చింది ముందు కుర్రాడెళ్ళి తిరిగి వచ్చి కామేశ్వరరావుని లోపలికి తీసుకెళ్ళాడు

"మీ కేసు వివరాలు చెప్పండి డాక్టరు కూడా ఎగాదిగా చూస్తూ అడిగాడు

'ఇందాక మీ కుర్ర కాంపౌండర్‌కి చెప్పానార్'' అన్నాడు

అయితే మళ్ళా చెప్పరన్న మాట ఈజీట్! కోపంగా చూశాడు

లేద్సార్ చెప్తాను అంటూ తన శారీరక బాధలు చెప్పాడు ఓ పావు గంట

అంతా విని నోట్‌చేసుకుంటూ అన్నాడాయన

ఈ వయసులో శుభ్రంగా పెళ్ళి చేసుకోకుండా ఈ కక్కుర్తి వేషాలేమిటండి!' చూడ్డానికి బుద్ధిమంతుల్లా వున్నారు పైగా" అని అంటుంటె కిక్కురు మనలేదు కామేశ్వరరావు

ఊ! సరే అయిందేదో అయిపోయింది చేసేటప్పుడు లేని సిగ్గు డాక్టరి దగ్గరికి వచ్చినప్పుడెందుకయ్యా! పద ఆ రూంలోకి పద టెస్ట్ చేయాలి ' అన్నాడు

పది నిమిషాల తర్వాత మళ్ళా కన్సల్టింగ్ రూమ్‌లోకి వచ్చారు సర్దుకుని కూర్చున్నాడు కామేశ్వరరావు

'అవునూ! ఇంతవరకు ఎందుకు వూరుకున్నావు' అన్నాడు డాక్టరు చీటీ మీద ఏదో రాస్తూ

'లేదండి! కనిపించిన వెంటనే మీ దగ్గరికి వచ్చాను నంగిగా అన్నాడు

వెంటనే వస్తే అంతగా ఎందుకు ముదురుతుంది ఎనీ హౌ ఇప్పటికైనా వచ్చారు నయం నీకేం బయంలేదు నేనున్నా కానీ కాస్త ఖర్చు ఎక్కువ అవుతుంది మరి సుమారు వెయ్యి రూపాయలు కావచ్చు అన్నాడు

'ఏదో మిడిల్ క్లాసువాణ్ణి సార్ బుద్ధి తక్కువై కక్కుర్తిపడి ఇలా తయారయ్యాను ప్రతి పేపర్లో మీ పేరు ప్రఖ్యాతులు చూసి మీరైతే నాకు బయం వుండదని వచ్చాన్సార్ ఎలా అయినా మీరే చూడాలి'

దీనంగా అడుగుతున్న కామేశ్వరరావుని చూసి మెల్లగా నవ్వాడాయన

"చూడు బాబూ! అంత తేలికగా, ఏదో జ్వరం, జలుబుల్లా నయం అవదు పెళ్ళి కావలసిన వాడివి రేప్పొద్దున సంసారం చేయడానికి పనికి రాకపోతే నీ జీవితం ఏమై పోతుంది. నీ పెళ్ళాం మాటలా వుంచి, నలుగురికీ తెలిస్తే నవ్వులపాలవుతావు ఏదో తూ తూ మంత్రం వేసి నాలుగైదొందల్లో నయమయేటట్లు చేయగలను ఆ తర్వాత మళ్ళీ వచ్చి బాధపడితే ఇక నా వల్ల కాదు ' అంటూ చేతులు టవల్‌తో శుభ్రంగా తుడుచుకున్నాడు


మౌనంగా వున్న కామేశ్వరరావుని డాక్టర్ రెట్టించి అడిగాడు ఊ చెప్పు! తక్కువ ఖర్చులో నయం అయేటట్లు కనిపించాలా లేక ఖర్చుకు వెనుకాడకుండా పూర్తి ఆరోగ్యం చేకూర్చుకుంటావో నీ యిష్టం" అన్నాడు

దాంతో అతను ఆలోచనలో పడ్డాడు "తను చేస్తున్న ఉద్యోగం ఒకమాదిరిది అయినా డబ్బు కోసం వెనుకాడకూడదు

పెళ్ళయ్యాక ఆవిడ ముందు చులకనైతే తను భరించగలడా! బంధువులెవరికైనా తెలిస్తే ఎంత అప్రతిష్ట! డబ్బు పోతే పోయింది. ఆరోగ్యం బావుంటే చాలు! అనుకున్నాడు

అదే మాట డాక్టర్‌తో అంటే ఓ నవ్వు నవ్వి, వెరీ గుడ్ మిస్టర్ కామేశ్వరరావ్! ఇంజక్షన్ వెయించుకోండి అంటూ ఇంజక్షన్ వేసి ఏవో మందులు కూడా రాశాడు

వారం తర్వాత కన్పించండి ప్రస్తుతానికి ఓ



అయిదు వందలు ఇచ్చి, నెక్స్ట్ టైం వచ్చినప్పుడు మిగతా సైకం తీసుకురండి" అన్నాడు డాక్టరు.

అలాగే నంటూ తలూపి బైట పడబోయిన కామేశ్వర్రావుకి కుర్రాడు అడ్డం తగిలాడు మామూలంటూ! వాడి చేతిలో ఓ అయిదు పెట్టి బ్రతుకు జీవుడా అనుకుంటూ రూంకి చేరుకున్నాడు.

డాక్టరు ఇచ్చిన మందులు తు.చ తప్పకుండా వాడాడు వారం రోజులూ! పైకి కనుపించకుండా బాధించే ఇలాటి వ్యాధుల్ని చాలా జాగ్రత్తగా



కనిపెట్టి వుండాలని, ఫలానా వ్యాధి ఫలానా విధమైన బాధలుంటాయని... ఇలాగే ఏవో పిచ్చి పిచ్చి విషయాల గురించి రాసిన పుస్తకాలు చదివి తను అటువంటి వ్యాధిక గురయ్యానని అనిపించగానే డాక్టర్ని సంప్రదించాడు కామేశ్వర్రావు.

తను చేసిన పనికి తృప్తి పద్దాడతను. ఈ విషయం మిత్రులకి, కొలీగ్స్‌కి తెలీకుండా దాచాడు.

వారానికి రెండు మూడొందలు చొప్పున డాక్టర్‌కి, అయిదు చొప్పున కాంపౌండర్ కుర్రాడికి సమర్పించుకుంటూ, 'ఇంకా పూర్తిగా తగ్గ లేదయ్యా' అని డాక్టరుతో సర్టిఫై చేయించు కుంటూ మూడు నెలలు దొర్లించాడు.

ఇక ఆర్థికంగా, మానసికంగా, శారీరకంగా కూడా నీరసం వచ్చేసింది. ఇది వరకులా ఎలాటి బాధ అనిపించటం లేదు. అయినా డాక్టరు ఇంకా

పూర్తిగా తగ్గలేదంటున్నాడు ఎప్పటికప్పుడే!

ఆ హాస్పిటల్‌కి దొంగలా వెళ్ళటం, రావటం కనిపెట్టిన ఆఫీసు ప్యూను గురుమూర్తిగాడికి కాఫీ టిఫిన్లు, అప్పుడప్పుడు సినిమాకి డబ్బులు ఇవ్వటం మామూలయి పోయింది.

అయినా ఆ వెధవ ఆఫీసులో అందరికీ చెప్పేసి వుంటాడేమో అని కామేశ్వర్రావు అనుమానం. ఆఫీసులో అందరూ తననే గుచ్చి గుచ్చి చూస్తున్నట్టు, టైపిస్టు సుశీల తన శీలాన్ని అనుమానిస్తున్నట్టు ఫీలవసాగాడు.

ఆరు నెలలు గడిచినా అంతుబట్టని వైద్యం మీద, అది చేస్తున్న డాక్టరు పిచ్చేశ్వర్రావు మీద విపరీతమైన కోపం వచ్చింది. మరో వారం వెళ్ళినప్పుడు డబ్బివ్వకుండానే అడిగాడు.

"ఏం డాక్టరుగారూ! ఎన్నాళ్ళిలా నన్ను పీడిస్తారు?" అని.

"పీడించటం ఏమిటయ్యా! నీకున్న రోగం అలాటిది. నేను కాబట్టి రెండు వేలల్లో నీకు నయం చేకూర్చుతున్నా! అదే మరొకరైతే నాలుగు వేలయ్యేది" అన్నాడు సీరియస్‌గా ముఖం పెట్టి.

"అలాగా! నా బ్రతుకు అల్లరవుతుందేమోనని భయంతో మీరు చెప్పినట్టుగా విని వేలు తగలేశాను. ఇక నా వల్ల కాదు. నాకే రోగం లేదు" అంటూ ఆయన పిలుస్తున్నా చూడకుండా వచ్చేశాడు కామేశ్వర్రావు.

తర్వాత కొద్ది రోజులకి కామేశ్వర్రావుకి పెళ్ళి కుదిరింది. మరో ఐదు రోజుల్లో పెళ్ళనగా తండ్రి అర్జంట్‌గారమ్మని ఉత్తరం వచ్చింది.

ఏమిటోనని పరుగెట్టుకెళ్ళిన కామేశ్వర్రావుని తండ్రి చెడామడా దులిపేశాడు. ఏరా! పట్నంలో ఉద్యోగం వెలగబెడుతున్నావని సంతోషిస్తుంటే అందిన చోటల్లా అప్పులు చేసి ఎగ్గొట్టి అఘోరిస్తున్నావని ఇదిగో ఈ ఉత్తరం వల్లే తెలిసింది. చూడు." అంటూ ఉత్తరం అందించా

డాక్టర్ ఇన్‌సెల్

డాయన.

అది చదువుకుని, "ఓరి డాక్టరూ! నువ్విలా పీడిస్తున్నావన్న మాట" అంటూ బస్సెక్కి హాస్పిటల్లో ప్రత్యక్షమయ్యాడు.

"ఇదేం పని డాక్టర్! మీ దగ్గర నేను అప్పు తీసుకోడం ఏమిటి? మా నాన్న అడ్రస్ మీకెక్కడిది? అసలేమిటిదంతా!" అన్నాడు విసురుగా.

"నీ కేసు బుక్ చేసుకున్నప్పుడే నీ అడ్రస్, వివరాలు నోట్ చేసుకున్నాం కదా! అందుకే ఈ గొడవ. అదే నీ స్పెషల్ డిసీజ్ గురించి ఆడ పెళ్ళి వాళ్ళకి తెలీకుండా వుండాలంటే ఓ అయిదొందలు కట్టేసి వెళ్ళు" అన్నాడు.

"అన్యాయం, ఘోరం" అంటూ పిచ్చి కేకలు వేశాడు కామేశ్వర్రావు.

"నువ్వేమయినా అనుకో! ముందా డబ్బిచ్చి వెళ్ళు. అవసరమైతే మళ్ళీ లెటర్ రాస్తా" డాక్టరు మాట్లాడుతున్న ఒక్కో మాట సమ్మెట పోటులా అనిపించింది.

"సార్! మీకిది న్యాయం కాదు. నాబోటి యువకుల్ని ఇలా బ్లాక్‌మెయిల్ చేయటం మీ వృత్తి ధర్మం కాదు. నన్ను వదిలేయండి. ప్లీజ్" అంటూ కాళ్ళా వేళ్ళా బడ్డాడు కామేశ్వర్రావు.

డాక్టరు చలించలేదు. పైగా గట్టిగా నవ్వాడు. "పిచ్చి వాడిలా వున్నావు! ఇక్కడికి రావటమే నీ బుద్ధి తక్కువ. పైగా నా వృత్తి ధర్మం గురించి నీతులు చెప్పకు. నీ పెళ్ళి... సంసారం సవ్యంగా జరగాలంటే డబ్బు కట్టక తప్పదు." అన్నాడు.

విసుగు, విరక్తి కలిగాయి కామేశ్వర్రావుకి. జేబులో వున్న డబ్బు అతని ముఖాన కొట్టి మళ్ళా వస్తానని చెప్పి వచ్చేశాడు బైటికి.

మరో నాలుగు రోజులకి ఆ హాస్పిటల్లో కాంపౌండరు కుర్రాడు వచ్చాడు నీరసపడిన ముఖంతో. "సార్! కాస్త ఒంట్లో బావుండలేదు. మంచి సెక్స్ స్పెషలిస్టు దగ్గరకి వెళ్ళాలి. ఓ పాతిక రూపాయలుంటే సర్దండి" అన్నాడు.

విస్తుపోయాడు కామేశ్వర్రావు. ఒక స్పెషలిస్టు దగ్గర పని చేస్తూ మరో డాక్టర్‌కి చూపించుకోడం ఏమిటా అని.

ఆ ప్రశ్నే అడిగితే అతను నవ్వేశాడు. "పోండి సార్! మీకింకా విషయం తెలీలేదు. ఆయన నిజంగా సెక్స్ స్పెషలిస్ట్ కాదు. పొట్ట కూటి కోసం అర్థం పర్థం లేని దొంగ డిగ్రీలు తగిలించుకుని, వచ్చిన ఒకటి రెండు కేసుల్ని.. ఇలా బ్లాక్‌మెయిల్ చేయటం అతని వృత్తి" అన్నాడు.

నిశ్చేష్టుడయ్యాడు కామేశ్వర్రావు. డబ్బిచ్చి ఆ కుర్రాణ్ణి పంపేశాడు.

మరో రెండు రోజులకి మిగతా డబ్బు ఇమ్మన్నారంటూ కాంపౌండర్ కుర్రాడొచ్చాడు.

నేనొచ్చి ఇస్తానంటూ అతన్ని పంపేసి ఆలోచనల్లో మునిగిపోయాడు. ఏదో చిన్న అనుమానంతో ఈ పిచ్చేశ్వర్రావులాటి డాక్టరు దగ్గరకెళ్ళితే చివరికి ఇలా జరిగిందేమిటి! అనుకుంటూ తనలో తనే దిగులుతో కృశించిపోయాడు.

ఇక ఉండబట్టలేక కొలీగ్ రామారావుకి విషయమంతా పూస గుచ్చినట్టు చెప్పాడు.


"ఇలాటి డాక్టర్ల్ని తేలిగ్గా వదలకూడదురా! వీళ్ళు సంఘానికి చీడ పురుగుల్లాటి వాళ్ళు. నీలాటి అమాయకుల్ని ఎందర్ని ఇలా వేధిస్తున్నారో! మా అంకుల్ ఈ వూళ్ళోనే డిఎస్పీగా చేస్తున్నాడు. ఆయన ఇలాంటి వాటిని తీవ్రంగా ద్వేషిస్తాడు. నీకేం భయం లేదు. పద..." అంటూ అతన్ని వెంటబెట్టుకుని వెళ్ళి డిఎస్పీకి పరిచయం చేసి విషయం వివరించాడు.

"పిచ్చిపిచ్చి పుస్తకాలు చదివి మనసు పాడుచేసుకుని, ఇలాటి నకిలీ డాక్టర్ల చేతుల్లో చిక్కితే వళ్ళు, ఇల్లు కూడా గుల్లే అవుతుంది కామేశ్వర్రావ్! మీలాంటి వాళ్ళు దొరికితే మీ ఆరోగ్య రహస్యం కాపాడతామంటూ బ్లాక్ మెయిల్ చేస్తుంటారు.

ఆ డాక్టరుకున్న డిగ్రీలన్నీ దొంగవేనని తెలిసి కూడా ఇంత కాలం మీరు రిపోర్టు చేయకపోవటం చాలా తప్పు. మీ బలహీనత. ఆ బలహీనతనే వాళ్ళు క్యాష్ చేసుకుంటున్నారు. మీవంటి చదువుకున్న వాళ్ళు ఈ దొంగ డాక్టర్ల వలల్లో చిక్కుకోడం ఆశ్చర్యంగా వుంది. ఎనీ వే! మీ రిపోర్టు ఆధారగా ఈ రోజే ఆ నకిలీ సెక్స్ స్పెషలిస్ట్‌ని అరెస్ట్ చేసి బుద్ధి వచ్చేలా చేస్తాం! అవసరమైతే మీరు కోర్టుకి రావలసి వుంటుంది." అన్నాడాయన.

హమ్మయ్య అంటూ హాయిగా వూపిరి పీల్చుకుని బయట పడ్డాడు కామేశ్వర్రావు తన కొలీగ్‌తో

మర్నాడు పేపర్లో... దొంగ సెక్స్ స్పెషలిస్ట్ పిచ్చేశ్వర్రావు ఎ.జి.ఎస్.సి.సి. అరెస్ట్" అంటూ పడటం చూసి తృప్తిగా నిట్టూర్చాడతను. ☐



రెండు ప్రదర్శనలకు మీరు నా వెంట వస్తే సంతోషిస్తాను." అన్నది ప్రతిభ.

"తప్పకుండా వస్తాను. కాని నాదొక చిన్న మనవి. నేను మీ వెంట వచ్చినట్లు మీరెవరితోనూ చెప్పగూడదు. మీరు వెళ్ళే ప్రదేశాలన్నింటిలోనూ నన్ను తెలిసిన వారు ఉండేందుకు అవకాశం లేదు. కాబట్టి నేనెవరో మీ వెంట వచ్చిన నట్వాంగం ట్రూపులో ఓ మద్దెల మోగించే వాడినని అనుకుంటారు. అంతే కాని నేనో నాటక రచయితనని మీరు ఎవరితోనూ చెప్పవద్దు."

ప్రతిభ నవ్వింది.

"అలాగే! మీ కోరిక ఎలాంటిదైనప్పటికి నేను కాదనదలచుకోలేదు." అన్నది.

వాళ్ళనుకున్నట్లే ద్రాక్షారామంలో "క్షీరసాగర మథనం" ప్రదర్శింపవలసిందిగా ఒక ఆహ్వానం వచ్చింది. అదే సమయంలో అన్నవరంలో వీరవెంకటసత్యనారాయణస్వామి వారి కళ్యాణోత్సవాలు జరుగుతున్నాయి. అందులో ఒక సాంస్కృతిక కార్యక్రమాన్ని ఇవ్వవలసిందిగా ప్రతిభకు ఆహ్వానం వచ్చింది. దేవస్థానం నుండి ఆమెకు అడిగిన మొత్తం ఇచ్చే ఏర్పాటు జరిగింది. కాని ద్రాక్షారామంలోని కాంట్రాక్టరు ఆమె అడిగినంత ఇచ్చుకోలేనని చెప్పాడు. అయినప్పటికీ కూడా ప్రతిభ అంగీకరించింది. ఆమె అలా ఎందుకు ఒప్పుకున్నదో భవభూతికి తెలియలేదు. డబ్బంటే ఆమెకు వ్యామోహం లేకపోవచ్చుని అనుకోవడానికి కూడా అవకాశం లేదు. అయినా ద్రాక్షారామం పేరు చెప్పగానే ఆమె ఏమీ ఆలోచించకుండా అందుకు అంగీకరించిందంటే – ఆమెకు ఆ వూరికి ఏదో అవినాభావ సంబంధం వుండి వుంటుందని భవభూతి ఊహించాడు.

ప్రయాణానికి అన్ని ఏర్పాట్లు జరిగాయి. గోదావరి ఎక్స్‌ప్రెస్‌లో రిజర్వేషను చేయించారు. సాయంత్రం 8 గంటలకు సికింద్రాబాదు నుండి బయలుదేరుతుంది. తెల్లవారు జామున నాలుగు గంటల ప్రాంతంలో అది రాజమండ్రి చేరుతుంది. అక్కడ నుండి ద్రాక్షారామానికి బస్సు ఏర్పాటయింది.

ప్రతిభ, సుధారాణి, నట్వాంగం నారాయణ అతడి బృందం అంతా ఎక్కారు. వారంతా మామూలు సెకండు క్లాసులో టిక్కెట్లు కొనుక్కున్నారు. ప్రతిభ, సుధారాణి, భవభూతి ఈ ముగ్గురికి ఫస్ట్‌క్లాసులో రిజర్వేషన్లు చేయబడ్డాయి. ఈ ట్రూపు వెంట ద్రాక్షారామం కాంట్రాక్టరు పంపిన మనిషి కూడా వస్తున్నాడు. అతడే అన్ని ఏర్పాట్లు చూస్తున్నాడు.

బండి బయలుదేరింది. ప్రతిభ చాలా నిశ్చలంగా కూర్చున్నది. సుధారాణి మాత్రం ఏవో ఆచెమ్మ, పోచెమ్మ కబుర్లు చెబుతున్నది. ప్రతిభ కనక లేకపోయినట్లయితే ఏ విధంగా తన కళ, బ్రతుకు – అడవి కాచిన వెన్నెల అయిపోయి వుండేదో ఆమె వివరిస్తున్నది.

"ప్రతిభకు తోబుట్టువు లెవరూ లేరు. నాకు మాత్రం ఆమె అక్కయే! కేవలం భుక్తి కోసమే నేను ఆమె వద్ద చేరలేదు. సోదరిగా ఆమె నాకందించే మాధుర్యాన్ని చవి చూడటం కోసం నేనామెను ఆశ్రయించాను. ఆమే నాకు దైవం! గురువు! జీవనాధారం! అందుకే నేను అయిన వాళ్ళందరినీ వదిలి పెట్టుకుని వచ్చి ఆమె నాశ్రయించుకున్నాను."

"అలా ఎందుకనుకోవాలి. మీరందరూ వుండబట్టే నేనీ ప్రదర్శనలు నిర్వహించగులుగుతున్నాను. రచయిత లేకుండా ఎలా నటుడు లేడో అలాగే సుధారాణి లేకుండా నాట్యాలయమే లేదు" అన్నది ప్రతిభ.

తరువాత భవభూతి, సుధారాణి, ఏవో సాహిత్య కళా విషయాల గురించి కొంత సేపు చర్చించుకున్నారు. అప్పటికి రాత్రి పది గంటలు దాటి వుంటుంది. రైలు కాజీపేట దాటిపోయింది

భవభూతి తెలంగాణాలోని సుప్రసిద్ధమైన రామప్ప దేవాలయాన్ని గూర్చి అందలి శిల్ప సంపద గూర్చి కాకతీయుల స్వయంభూ దేవాలయాన్ని గూర్చి, వేయి స్థంభాల మంటపాన్ని గూర్చి ఉపన్యసిస్తున్నాడు.

సుధారాణి వింటున్నది గాని ఆమెకు కొంచెం నిద్ర వస్తున్నట్టుంది. కాస్త అనాసక్తంగా అరమోడ్చు కన్నులతో గ్లాసు విండోను ఆనుకుని అర్ధ సుషుప్తావస్థలో తూగుతున్నది.

ప్రతిభ కనులు పుచ్చ పువ్వుల్లా వికసించే వున్నాయి. ఆమెకెక్కడా నిద్ర వస్తున్న సూచనలు కనిపించటం లేదు.

"రామప్ప దేవాలయాన్ని గూర్చి ఎన్నో కథలున్నాయి అందులో నాగిని అనే



శిల్ప సుందరి వుంది. అక్కడ ప్రతి శిల్పంలోనూ ఆ సుందరి మూర్తియే ప్రతిబింబిస్తూ వుంది. ఈమె ఎవరో చరిత్రకారుల ఊహలకు అందటం లేదు. కొంత మంది ఈమెయే రాణీ రుద్రమదేవి అన్నారు. ఆ కాలంలో జక్కనాచార్యుడనే ఒక శిల్పి వుండేవాడు. అతడు మహారాణిని చూచాడు. ఆమె రూప సౌందర్యాలకు అచ్చెరువు చెందాడు. మానసికంగా ఆమెను ఆరాధించటం మొదలు పెట్టాడు. ఆమె మహా సామ్రాజ్ఞి – అతడొక సామాన్య కళాకారుడు. ఆమె దర్శనం లభించటమే దుర్లభం. కాకతీయ సామ్రాజ్యాధికారులు పాలంపేట వద్ద ఒక శివాలయాన్ని నిర్మించవలసిందిగా శిల్పులను ఆజ్ఞాపించారు జక్కన వారిలో ప్రధాన శిల్పి అతడు దేవాలయంలోని ప్రతి నర్తకిలోనూ రుద్రమదేవినే ప్రతిబింబింప జేశాడు.

ఒకనాడు రుద్రమదేవి ఆలయాన్ని చూడడానికి వచ్చింది. అక్కడ నాగినిగా,

ప్రతిభ

నర్తకిగా చిత్రింపబడిన భంగిమలన్నింటినీ పరిశీలించింది. కాకతీయుల సేనాని జాయప్ప నృత్య రత్నాకరం అనే ఒక నాట్యశాస్త్ర గ్రంథాన్ని రచించాడు. ఇందలి శిల్పాలన్నీ ఆ శాస్త్రానికి లక్ష్య ప్రాయాలుగా వున్నాయి. మహారాణి వాటిని చూచి నివ్వెర పోయింది. వీటిని చెక్కిన శిల్పిని చూడాలని ఆమె కోరుకుంది. ఆ తరువాత కథ ఏమైందో ఎవరికీ తెలియదు. అందరూ రకరకాలుగా చెప్తారు. మొత్తానికి ఈ దేవాలయం మాత్రం వేయి స్తంభాల గుడి వలెనే నిర్మాణ దశలోనే అసంపూర్తిగా మిగిలిపోయింది. జక్కన, నాగిని శిల్పాల మధ్య ప్రణయ గాథ కాలగర్భంలో కలిసి పోయింది."

ప్రతిభ శ్రద్ధగా ఈ కథను వింటున్నట్లు ఆమె కన్నులే సాక్ష్యం ఇస్తున్నాయి.

రైలు చీకటిని చీల్చుకుంటూ విజయవాడకు అభిముఖంగా దూసుకు పోతున్నది. వరంగల్, మహబూబాబాద్, డోర్నకల్ ... స్టేషన్లు దాటి పోతున్నాయి. ప్రతిభ భావ సమాధిలో లీనమైంది.

"బాగా పొద్దు పోయింది. మీరింక పడుకుంటారా?" భవభూతి ప్రతిభ నడిగాడు.

ప్రతిభ జవాబు చెప్పలేదు.

ఆమెకు తన మాటలు బొత్తిగా వినపడలేదని అప్పుడు భవభూతి గ్రహించాడు. ఆమె కన్నులు వేరే లోకాల్లో నర్తిస్తున్నాయి. ఆమె మనస్సు ఎనిమిది వందల సంవత్సరాలు వెనక్కు వెళ్ళిపోయింది.

పాంచ భౌతికమైన ఈ ఉపాధి – శరీరం – రైల్లో ప్రయాణం చేస్తున్నది. ఆమె ఆత్మ నాగినీ శిల్పాన్ని స్పృశించింది.

ప్రతిభ ఉచ్ఛ్వాస నిశ్వాసాలు బరువుగా వదుల్తున్నది.

ఆమె కన్నులు అవిశ్రాంతంగా నర్తిస్తున్నాయి. ఆ కన్నుల్లో విచిత్రమైన ఒక వింత కాంతి!

భవభూతి ప్రతిభ పాదాల వైపు చూచాడు. అవి కదుల్తున్నాయి! పది వేళ్ళూ ఆడుతున్నాయి!

భవభూతి ఆశ్చర్యపోయాడు!

ప్రతిభ అలా తెల్లవార్లూ భావలోకంలోనే వుండిపోయింది.

భవభూతికి బెంగుళూరులోని నాట్య మందిరంలోని సంఘటన గుర్తుకు వచ్చింది. అందుకని మెలకువతో వుండి ఆమె నలా కాపలా కాస్తూ పరిశీలిస్తూ కూచుని వున్నాడు.

విజయవాడ దాటాక –

"మీరు నిద్ర పోకుండా అలాగే కూర్చున్నారే?" అన్నది ప్రతిభ. దీనితో ఆమె భావ స్థితి నుంచి లౌకిక దశలోకి వచ్చిందని భవభూతి గుర్తించాడు.

ఈమె ఎవరో యోగిని! తపస్వులు సమాధి స్థితిలో వున్నట్లే ఈమె కళను ఆలంబనంగా చేసుకుని భావ సమాధిలో లీనమయి వుంటుంది. ఈమెకు యోగ శాస్త్ర రహస్యాలన్నీ తెలుసునా?! లేక ఇదొక పూర్వ జన్మ సంస్కారమా?!

ఆమె కన్నుల్లో అలసట కనపడటం లేదు. ఆమె శరీరం నిద్ర లేమి వల్ల కలిగే గ్లానిని సూచించటం లేదు.

"ఈమె ఒక నిశాచరి వలె వున్నది." అని తనలో తాను నవ్వుకున్నాడు భవభూతి. ఆ నవ్వు అవ్యక్తంగా అతని పెదవి మీద, బుగ్గల మీద ప్రతిబింబించింది.

రైలు తెల్లవారు జామునకు రాజమండ్రి చేరింది. ఫస్టు క్లాసు కంపార్ట్‌మెంటు నుండి భవభూతి, ప్రతిభ దిగారు. సెకండు క్లాసు నుంచి నట్వాంగం నారాయణ, ఇతర వాద్య సహకార సిబ్బంది దిగారు. అక్కడికి ద్రాక్షారామంలో నాటకం వేయిస్తున్న బృందం వారి పక్షాన ఒక పెద్ద మెటడోర్ కారు వచ్చింది. దానిలో అంతా కూర్చున్నారు. అది రాజమండ్రి వారి లగ్జరీ కోచ్. బండి చాలా సున్నితంగా ముందుకు సాగి పోతున్నది. అప్పుడు ప్రతిభ వాన్‌లో ఓ చిన్న కునుకు తీసింది. అంతే – అది ఆమెకు నిద్ర. అంతా ద్రాక్షారామం చేరిన తర్వాత స్నానాలు, ఫలహారాలు చేసి విశ్రమించారు. ప్రతిభ మాత్రం విశ్రాంతి తీసుకోలేదు. నట్వాంగం నారాయణని పిలిచి వెళ్ళి రంగస్థలాన్నంతా పరిశీలించి మైకులు, లైట్లు వగైరాలన్నీ సరిగ్గా వున్నాయో లేదో చూడమని పంపించింది. మిగిలిన వాద్య బృందాల వారిని – వారి వారి వాద్యాలను తమ గదిలో కూర్చుని సాధన చేసుకొమ్మని ఆజ్ఞాపించింది. సుధారాణిని పిలిచి ఇతర నటీనట బృందాన్ని రిహార్సల్ చేయించవలసిందిగా చెప్పింది.

ప్రతిభ, భవభూతి మిగిలిపోయారు.

ప్రతిభ భవభూతి వైపు చూస్తున్నది.

భవభూతి ప్రతిభ వైపు చూస్తున్నాడు.


ఇద్దరూ ఒకరి నొకరు చూచుకుంటున్నారు.

"మనం భీమేశ్వర స్వామి దేవాలయానికి వెడదాం" అన్నది ప్రతిభ.

"నేనూ అదే అందామనుకుంటున్నాను" అన్నాడు భవభూతి.

ఇరువురూ వ్యాన్ ఎక్కారు. వెళ్ళి ఆలయ ప్రాంగణం ముందు దిగారు. కాకినాడ, రాజమండ్రి, అమలాపురం వంటి ప్రాంతాలతో పోల్చి చూచినపుడు ద్రాక్షారామం ఏమంత పెద్ద నగరం కాదు. కాని చారిత్రకంగా ఇది ఎంతో పేరు పొందిన నగరం. ఇక్కడి భీమేశ్వర స్వామి గూర్చి అనేక క్షేత్ర పురాణాలున్నాయి. వేములవాడ భీమ కవి ఈ భీమేశ్వర స్వామి దయ వల్లనే వాక్శుద్ధిని సంపాదించాడనీ, శాపానుగ్రహ దక్షతను పొంది కవిత్వం చెప్పాడనీ ఎన్నో కథలు వ్యాప్తిలో వున్నాయి. ఇక్కడికి గోదావరి సమీపంలో లేదు. ఒక వేళ పూర్వం ఈ భీమేశ్వర క్షేత్రాన్ని స్పృశిస్తూ గోదావరి గమన వేగం వుండి వుండేదేమో మరి. కాని కాలక్రమంలో నది కొన్ని వందల లేదా వేల సంవత్సరాల పరిణామంలో తన గమన వేగాన్ని మార్చుకుని వుండవచ్చునని భవభూతి వూహించాడు. ఆలయానికి చుట్టు పక్కల దుకాణాలు, బొమ్మలు మొదలైనవి అమ్మే వీధులు వున్నాయి. ఆలయం ప్రక్కనే ఒక కోనేరు వుంది. ఆలయం లోపల సువిశాలమైన ప్రాంగణం వుంది. ఆ ప్రాంగణం నిండా పెద్ద పెద్ద పూల చెట్లు సువిశాలమైన ప్రదేశంలో శోభిస్తున్నాయి. ఆలయ నిర్మాణంలో బౌద్ధ యుగంనాటి శిల్ప భంగిమలు గోచరిస్తున్నాయి.

ప్రతిభ, భవభూతి లోనికి వెళ్ళారు. శాస్త్రోక్తంగా వాళ్ళు అభిషేకాలు చేయించుకున్నారు. అక్కడ ఎన్నో దాన శాసనాలు కనబడుతున్నాయి. అందులో ఎక్కువ భాగం రెడ్డి రాజుల కాలానికి సంబంధించినవి. అంటే 14వ శతాబ్దంలో తెలుగు భాష యొక్క లిపి ఎలా వుందో చూడవచ్చు. అక్కడ ఒక విశాలమైన నాట్య మండపం వుంది. పూర్వం అక్కడ స్వామి వారి కైంకర్యంలో దేవదాసీలు, నర్తకీమణులు, కళాకారిణులు ఆలయ నృత్యం చేస్తుండే వారనీ, తమ కళను భగవత్ కైంకర్యం చేసే వాళ్ళనీ తెలియవచ్చింది. అక్కడ నుండి ఆలయ ప్రాంగణంలోని అన్ని వైపులనూ దర్శించవచ్చు. ఆ కళా ప్రాంగణంలోకి వచ్చి ప్రతిభ కొన్ని నిమేషాలు నిలబడి వుంది. అక్కడ అందమైన శిల్ప రీతులు ఆలయ స్తంభాలపై గండరింపబడివున్నాయి. లతలు, జంతువులు, దేవతామూర్తులు, వివిధ నృత్య భంగిమలు అత్యంత మనోహరంగా అక్కడ చెక్కబడ్డాయి. వాటి నన్నింటినీ చూస్తూ ప్రతిభ నిశ్శబ్దంగా కూచున్నది. భవభూతి ఆలయ ప్రాంగణంలో రెండు సార్లు అటూ ఇటూ తిరిగి వచ్చాడు ప్రతిభ మాత్రం అక్కడే స్థాణువులా, శిలా ప్రతిమలా అంగుళం కూడా అటూ ఇటూ కదలకుండా ఇంతకు ముందు ఎక్కడ కూచుని వున్నదో అక్కడే కూచుని వున్నది. ఆమె కన్నులు అర్ధ నిమీలితములైనాయి. ఆమె ఏదో ఊహాలోకాల్లో జీవిస్తున్నది. ఆ కళామంటపం పెద కోమటి వేమారెడ్డి కాలం నాటిదని కొందరు వూహిస్తున్నారు. అంటే శ్రీనాథ కవి సార్వభౌముడు ఆ దేవాలయ ప్రాంగణంలోనే విహరించి వుండవచ్చు! ఆయన తానీ స్వామిపై రచించిన భీమేశ్వర పురాణాన్ని ఈ మంటపంలోనే కవి పండితులకు పురాణంగా వినిపించి వుండవచ్చు! ఇంకా ప్రాచీన కాలంలో అరవై దినాలు అన్నం లేక అలిగి కాశిని కాటిగా మార్చాలని సంకల్పించిన వ్యాసుడు శివుని చేత వారణాసి నుండి బహిష్కారం పొంది ఈ ప్రాంతానికే వచ్చి భీమేశ్వరుణ్ణి సేవించుకుని ఈ కళ్యాణ మండపంలోనే బహుశః కూచుని వుండవచ్చు! దర్భ వుంగరాలు పెట్టిన శ్రోత్రియులు, రెడ్డి రాజుల కళా వైభవాలకు దానాలకు పరవశించి లీల మాణిక్యాంగుళీయకములు ఈ ప్రాంతంలోనే ధరించి వుండవచ్చు. కర్కశమైన శ్రౌతము. కఠినమైన ఆచార వ్యవహారాలు, కాల పురుషుని కేళా కూళిలో క్రమ క్రమంగా సడలిపోతున్నవనడానికి ఇదొక





ఉదాహరణ భవభూతి ఇలా ఆలోచిస్తూ ప్రతిభ వంక చూశాడు

ఆమె కన్నుల వెంట నీటి బిందువులు జాలు వారాయి! అవి చెక్కిళ్ళపైనుండి ప్రసరించి తామరాకు మీది నీటి బిందువుల వలె కిందికి జారాయి అవి ఆనందాశ్రువులో, విచారాశ్రువులో భవభూతికి వెంటనే అంతు చిక్కలేదు ఆమె బాహ్యస్పృహను కోల్పోలేదు గాని, ఏవో పూరాస్మృతులు ఆమె మనోవీధిలో నాట్యమాడి ఆమెను వెన్నాడుతున్నట్లు భవభూతి ఇట్టే గ్రహించ గలిగాడు. లోకంలో సామాన్యంగా కన్నీళ్ళు సంతోషం వల్లనో, సంతాపం వల్లనో వస్తాయి కాని కొన్ని కొన్ని సందర్భాల్లో ఈ రెండూ కూడా కలిసే వుంటాయి ఒక సంతోషం వెనక సంతాపం దాగి వుండవచ్చు. లేదా సంతాపం కడుపు చీల్చుకుని సంతోషం ఉద్భవించవచ్చు లేదా ప్రభావించవచ్చు. శివాజీ సింహగఢ్ దుర్గం వద్దకు వచ్చాడు. దుర్గం అతనికి స్వాధీనమైనట్లు వార్తాహరులు చెప్పారు. కాని యుద్ధంలో తానాజీ మరణించిన వార్త మరుక్షణమే తెలిసింది. శివాజీ కన్నుల నుండి నీరు ప్రవహించింది. ఒక కంటి వెంట ఆనందం మరో కంటి వెంట దుఃఖం' సంతోషం కడుపులో సంతాపం' ఇలాంటి సందర్భాల్లో ఉద్భవించే కన్నీరు మామూలు కన్నీరు వలె వుండదు దీని స్వరూపమే వేరు. ఇది ఒక విచిత్రమైన వేడినీ, వాడినీ కలిగి వుంటుంది ప్రతిభ కంటిలో అశ్రువులను చూచి ఈ శిల్ప మంటపానికీ, ప్రతిభ జీవితానికీ ఏదో అవినాభావ సంబంధం నిగూఢంగా నిక్షిప్తమై వున్నదని వూహించుకున్నాడు.

అది ఇప్పటిదా? బాల్యం నాటిదా? లేక గత జన్మలోనిదా?! భవభూతి ప్రతిభను పలకరించ లేదు. ఆమె కొంతసేపు కూర్చుంది– 'ఇక వెళదామా?" అని లేచి నిలబడింది.

ఆ మంటపంలో శిల్పిచేత గంధరింపబడిన అనేక స్త్రీ శిల్ప మూర్తులలో ఆమె కూడా నాట్యభంగిమలో నిలబడిన ఒక మూర్తివలె క్షణకాలం భవభూతికి అనిపించింది. తమాషా ఏమిటంటే ఆలయంలో కూర్చున్న వారు రాత్రి అక్కడ జరుగనున్న నాటకం గూర్చి మాట్లాడు కుంటున్నారు. విచిత్ర మేమంటే ఈవిడే ప్రతిభయని, భవభూతే నాటక కర్త అని వారికి తెలియదు!

ఇరువురూ వ్యాన్‌లో కూర్చున్నారు

వ్యాను వారి విశ్రాంతి మందిరానికి చేరింది అప్పటికి మధ్యాహ్నం దాటింది. ఇరువురూ భోజనం చేశారు వారి వారి గదుల్లో విశ్రమించారు. ప్రతిభ నిద్రపోయిందో లేదో భవభూతికి తెలియదు భవభూతికి మాత్రం చిన్న కునుకు పట్టింది. మెలకువ వచ్చేసరికి రెండు గంటలు కావస్తున్నది. ఏదో ఆలోచిస్తూ అలాగే మంచంపై పడుకున్నాడు.

భవభూతికి ప్రతిభ మీద ఏదో తెలియని ఒకానొక అభిమానం ఏర్పడుతున్నది. అది లౌకికంగా ఇట్టిది అట్టిది అని చెప్పడానికి వీల్లేనిది ఆమె సోదరి కాదు– తల్లికాదు– ప్రేయసి కాదు చివరికి తన దృష్టిలో ఆమె ఒక కళాకారిణి కూడా కాదు ఆమె ఒక ఉద్విగ్న నర్తకి! యోగంలో అదొక దశ. ఇలాంటి కళాకారిణులు మానవజాతిలో చాలా అరుదుగా కన్పిస్తారు. బెంగుళూరు సంఘటన, రామప్ప దేవాలయం కథ, భీమేశ్వర స్వామి శిల్ప మంటపంలోని దృశ్యం– ఇవన్నీ ఈ విషయాన్ని సంపూర్ణంగా ఋజువు చేశాయి. ఈమె వలన విశ్వ మానవ కళ్యాణ కారకమైన మహాకార్యం ఏదైనా జరుగనున్నదా?

భవభూతి ఆలోచిస్తున్నాడు

ఇంతలో నట్యాంగం బృందంలోని ఒకడు వచ్చి– "అయ్యా మిమ్మల్ని అమ్మగారు రమ్మంటున్నారు"– అన్నాడు భవభూతి మెలకువతోనే వున్నాడని కిటికీలోంచి చూచి గ్రహించి.

భవభూతి ప్రతిభ వద్దకు వెళ్ళాడు ఆమెను చూచేసరికి భవభూతికి నవ్వు వచ్చింది'

ఆమె కన్నుల్లో ఎక్కడా నిద్రపోయిన ఛాయలు కనిపించటం లేదు. భోజనానంతరం అలాగే కళాకారులతో కూర్చుని వారిని పర్యవేక్షిస్తున్నట్లు భవభూతి గ్రహించ గలిగాడు.

'కవిగారూ' ఇక్కడ రూపకతాళంలో కీర్తన పాడుతున్నప్పుడు ఒక పంక్తిలో దేవతలనూ మరొక పంక్తిలో రాక్షసులనూ వర్ణింపబడి వుంది కాబట్టి వెంట వెంటనే రెండు రసములూ అభినయింప వలసి వుంటుంది గదా– రెండు రసములు పక్కపక్కనే అభినయిస్తే అవి విరోధ హేతువులు కావా?' అని ప్రశ్నించింది.

భవభూతి నవ్వి "అలా కాదు. శృంగారమూ, వీరమూ ప్రక్క ప్రక్కనే వున్నప్పటికీ అవి రెండూ విరోధి రసములు కావు మైత్రీ రసములే. కాని శృంగారమూ, శాంతమూ ప్రక్క ప్రక్కనే వుంటే అవి విరుద్ధ రసములు అవుతాయి. శృంగారానికి స్థాయీభావం రతి. శాంతమునకు స్థాయీభావము శమము. రతి చిత్త వృత్తులను వికసింప చేస్తుంది. శమము ఈ చిత్తవృత్తులను పరికరింప జేస్తుంది. అందుకని ఈ రెండు రసములు పక్క పక్కన వుండడానికి వెల్లేదు. ఇంకా స్పష్టంగా చెప్పాలి అంటే– శాంతం అసలు అభినయానికి పనికిరాదు. చిత్తవృత్తులు నిరోధింపబడినపుడు ఇక అభినయ కళకు ఆధారమేది? అందుకనే భరతుడు తన నాట్య శాస్త్రంలో అభినయానికి అష్టరసాలనే నిర్దేశించాడు."

"శృంగారమూ, కరుణా వైరి రసాలేకదా?"

"అవును. ఒకటి రతినీ, మరొకటి శోకాన్నీ స్థాయీ భావంగా పొందినవి. ఇవి రెండూ పక్కపక్కన నడపడం సామాన్యుడికి సాధ్యం కాదు."

ఈ మాటలు విని ప్రతిభ ఏదో ఆలోచించుకుని కళాకారులకు నాటకంలోని కొన్ని ఘట్టాలను అభినయించవలసిన తీరును గురించి ప్రబోధించి అభినయ నిర్దేశం చేసింది.

భవభూతి ఆమె తెలివికి అచ్చెరువొందాడు

నాలుగు గంటలకే మేకప్ ప్రారంభమయింది. మిగతా వారందరికీ మేకప్ మెన్ ఆహార్యాన్ని సమకూరుస్తున్నాడు.

ప్రతిభ మాత్రం కేవలం సుధారాణి సహకారంతోనే తన మోహినీ రూపాన్ని

ప్రతిభ

అలంకరించు కుంటున్నది

బవభూతి ఆరుబయట కూర్చున్నాడు

కొంచెం సేపయిన తర్వాత సుదారాణి వచ్చి కొంచెం లోపలికి వస్తారా? అంది

బవభూతి లోపలికి వెళ్ళాడు

ఏం చేస్తున్నారు?

ఆరు బయట కూర్చున్నాను

ఈ మేకప్ ఎలా వుందో చెప్పండి'

బవభూతి నవ్వి బాగానే వుంది

బాగానే అంటే ?

అంతకంటే నేను మరేం చెప్పను? నేని శాస్త్రంలో ప్రావీణ్యం పొందిన వాణ్ణి కాను సామాన్యుల దృష్టితో చూస్తే బాగున్నట్లే అనిపించింది

విశేష దృష్టితో చూసి చెప్పండి

బవభూతి ఏమి మాట్లాడలేదు

ప్రతిబ మళ్ళీ అతన్ని ప్రశ్నించలేదు

బవభూతి సమీపంలోని ఒక కుర్చీ మీద కూర్చున్నాడు

వివిద బంగిమల నుండి ఆమెను దర్శిస్తున్నాడు నిజం చెప్పాలంటే ప్రతిబ చేసుకున్న అలంకరణ సామాన్యంగా లేదు ఆ పాత్రకామె ఏదో విశిష్టమైన ఒక కల్పనను చేసింది పాత్రల్లో కొన్ని లౌకిక మైనవి మరికొన్ని అలౌకికమైనవి వుంటాయి పోలీసు బంట్రోతు రాజకీయ నాయకుడు హెడ్‌మాస్టర్ రైతు, పురోహితుడు- ఇలాంటి పాత్రలను లోకాన్ని పరిశీలించి వేషబాషలను అబినయాన్ని సమకూర్చుకోవచ్చు ఇదే వ్యుత్పత్తిలో ఒక బాగం కాని ఇంద్రుణ్ణి మేనకను మోహినిని ఊహించుకోవడమెలా? ఒక కలెక్టరును చూచికాని ముఖ్యమంత్రిని చూచికాని ఇంద్రుని పాత్రకు రూపకల్పనం చేసుకోవడం సాధ్యపడదు ఒక వేద పురోహితుణ్ణి చూచి త్రేతాయుగం నాటి విశ్వామిత్రుణ్ణో వశిష్ఠుణ్ణో ఊహించుకోవడం సరియైన పనికాదు లోకావస్థల అనుకృతియే నాట్యం అని చెప్పిన శాస్త్ర నిర్వచనం ఇక్కడ పట్టదు ఈ దుస్తులు వేరు ఆ దుస్తులు వేరు ఈ వేషబాషలు అబినయమూ వేరు- ఆ పాత్ర స్వరూప స్వబావాదులు వేరు కాకుంటే ఒక్క విషయం వుంది మానవుడు ఎన్ని వేల సంవత్సరాలకు పూర్వం నాటి వాడైనా ఎన్ని వేల సంవత్సరాల తరువాతి వాడైనా ప్రాదమికంగా అతనిలో వుండే రాగద్వేషాలు గాని, నవరసములుగాని అన్నీ సమానమే' ఈ దృష్ట్యా పౌరాణిక పాత్రలకు రూపకల్పన చేసుకోవాలి' మోహినీ పాత్ర ఈ నిర్వచనానికి కూడ అందదు ఎందుకంటే - వీళ్ళు ప్రదర్శిస్తున్నదే ఒక సంగీత నృత్యరూపకం అంటే ఒక విధమైన యక్షగాన నాటకం ఆ నాటకం లోని ఒక మోహినీ పాత్ర ఆమె నిజమైన మోహినికాదు శ్రీమన్నారాయణుడు ఆపద్ధర్మంగా అలా స్త్రీ రూపం దరించి నర్తిస్తూ ఒక అబినయాన్ని ప్రదర్శింప వలసి వచ్చింది అంటే అదొక నటనం అన్నమాట కాబట్టి బగవంతుడు ఒక నటన చేసినపుడు దానిలోని రస నిర్దేశం ఎలా వుంటుంది? ఇది కొంచెం కఠినమైన ప్రశ్నే' ఈ కారణం చేతనే తన వేషం ఎలా వున్నదని ప్రతిబ అడిగినపుడు బవభూతి దానికి ఇలా వున్నది అలావున్నది- అని వెంటనే జవాబు చెప్పలేక పోయాడు చెప్పాలంటే అదొక పెద్ద ఉపన్యాసం అవుతుంది బోలెడన్ని శాస్త్ర గ్రందాలను ప్రస్తావించ వలసి వస్తుంది ఆ ప్రసంగాన్ని సామాన్య మానవుల సంగతటుంచి- ప్రతిబ కూడా ఎంతవరకు అర్ధం చేసుకుంటుందో అనుమానమే' ప్రతిబకు వున్న పాండిత్యపు లోతు యెంతో బవభూతికి పూర్తిగా తెలియదు అందువల్లనే బవభూతి మౌనాన్ని సమాశ్రయించాడు

ప్రతిబ ఎరెంగిలజ్ఞ ఆమె ...మనుకున్నదో ఏమో మళ్ళీ తన మేకప్‌ను గూర్చి బవబూతిని రెట్టించి అడగలేదు అవసరమైతే సమయం వస్తే అతడే ఇందలి బాగోగులు వ్యాఖ్యానిస్తాడని అనుకున్నదా? ఏమోమరి'

సాయంత్రమయింది

వేదిక మీదికి పోవడానికి ముందు ప్రతిబ ఏమి పలహారం చేయలేదు

సుదారాణి చెప్పింది-

ఈమెకు కొన్ని నియమాలున్నాయి ముఖ్యంగా పౌరాణిక పాత్రలు బక్త ప్రపత్తులతో కూడు కొన్నవి ప్రదర్శింపవలసి వస్తే ఆమె నియమ నిష్ఠలతో ఆ రోజంతా గడుపుతుంది కొన్ని కొన్ని పాత్రలు అబినయింపవలసి వచ్చినప్పుడు ఆమె ఉపవసిస్తుంది కూడా ఆహారం లేకపోవడం వల్ల ఆమె ఎలాంటి బలహీనతనూ పొందదు

బవభూతి నవ్వాడు

ఆ నవ్వును సుదారాణి ఒక రకంగా అర్థం చేసుకున్నది లోకంలో నటులకు కొన్ని దురలవాట్లు వుంటాయి అవి లేనిదే వారు నటించలేమని కూడా అనుకుంటూ వుంటారు వారు సంపాదించే దనమంతా కూడా ఆ దురలవాట్లకే ఖర్చయిపోతుంది అందుకనే నట విట గాయకులను ఒక వర్గంలో చేర్చారు నటులు ఎంత పెద్ద మొత్తాలలో దనాన్ని సంపాదిస్తారో అంత బికారి జీవితాన్ని గడుపుతుంటారు ముఖ్యంగా చరమావస్థలో వారి జీవితాలు దుఃఖకరంగా వుంటాయి వీటికి కారణం వారి స్వేచ్ఛా జీవితం కళాకారుడు అంటే అతడొక ఉద్వేగి సాదారణ మానవుడు కాడు కట్టలు తెంచుకు ప్రవహించే ఆ ఉద్వేగం నుండే మెరుపు తీగలా కళ ఆవిర్భవిస్తుంది నూటికి కోటికి ఏ ఒక్కరికో తప్ప ఆ ఉద్వేగానికి ఆనకట్ట కట్టడం సామాన్యులందరికీ సాధ్యం కాదు అలా సాధ్యమైనవాడే యోగి అతడే నియమనిష్ఠలకు లొంగి ఇంద్రియములను నిగ్రహించుకో గలుగుతాడు అతడు తనలోని ఉద్వేగాన్ని ఏ స్థాయిలో తన పాత్ర ద్వారా అబివ్యక్తం చేయాలనుకుంటాడో ఆ స్థాయిలో అంత పరిధిలోనే కళను బహిర్గవింప జేస్తాడు ప్రతిబ ఉపవసిస్తుందనీ నియమ నిష్ఠలతో కూడుకుని వున్నదనీ అన్నపుడు కళాకారుల యొక్క ఈ స్థితిగతులన్నింటినీ బవభూతి వూహించుకుని ఈమెకు ఇంత నిష్ఠ సాధ్యమా? అన్నట్లు తమాషాగానూ విలాసంగాను బవభూతి నవ్వి వుంటాడు అని సుదారాణి వూహించు కున్నది కాని ఆమె మాత్రం ఏమి వాఖ్యానించ లేదు

బవభూతి ఇలా అన్నాడు-

ఒక కళాకారునికే కాదు సామాన్య మానవునికి కూడా ఏదిపడితే అది తినడం, ఏది పడితే అది మాట్లాడడం కూడదు నోరు మంచిదయితే వూరు మంచిదవుతుందని ఒక సామెత వుంది నాలుకను స్వాదినంలో వుంచుకోగలిగిన వాడు త్రిలోకాలను జయిస్తాడు వశ్యవాక్కు అంటే అర్థం ఇదే ఇంద్రియ నిగ్రహానికి నాలుక ప్రదానమైనది సర్వరోగాలకు ఏదిపడితే అది తినడం కారణమైతే సర్వ కలహాలకు ఏదిబడితే అది మాట్లాడడం కారణం కళ వినోద విలాస ప్రదర్శనం కాదని అది ఒక తపస్సని మన బారతీయ దృక్పదం కాబట్టి ఇలాంటి నియమాలు మన కళాకారులను రస శిఖరాలకు తీసుకు పోతాయి తాగనిదే నటించలేమనే బ్రమ ఈనాడు కొందరు కిరాయి నటుల్లో వుంది ఇది వారి మానసిక బలహీనతే తప్ప మరొకటి కాదు వారు తాగుతున్నది తమ రక్త మాంసాలు అనే విషయం వారికి తెలియదు

మీరు మరీ పూర్వకాలం మనుషుల్లా వున్నారు అని నవ్వింది సుదారాణి ఇంతలో సబ మొదలయిందనే పిలుపు వచ్చింది బవభూతి ఏమి మాట్లాడకుండా నిశ్శబ్దంగా వెళ్ళి ప్రేక్షకుల్లో ఒక మూల కూచున్నాడు సబకు స్థానిక రాజకీయ నాయకు డొకడు అద్యక్షత వహించాడు `అతని పేరు బుచ్చయ్య ఆ ప్రాంతాలలో కళాత్మకమైన సబలు సమావేశాలు ఏమి జరిగినా బుచ్చయ్యే అద్యక్షత వహిస్తుంటాడని ప్రతీతి ఇలాంటి కళాప్రదర్శనలకతడు తరచుగా విరాళాలు కూడా యిస్తుంటాడట అందుకనే అందరూ అతడినే అద్యక్షుడుగా పిలుస్తుంటారు

(ఇంకాఉంది)

వీధి కుళాయి

గుడిసేవ సుందర రామయ్య

మా లచ్చి పేరు తెలియనివాళ్ళు మా వీదిలో లేరనే చెప్పాలి ముదురు రంగు నేత చీర కట్టి పువ్వుల జాకెట్టు తొడిగి రూపాయి బిళ్ళంత కుంకుమ బొట్టు ముఖాన పెట్టుకొని పెద్ద ముతయిదువులా కన్పిస్తుంది మాలచ్చి

బ్యాంకు ఆఫసర్‌గా పని చేస్తున్న నా దృష్టికి మాలచ్చి రావటం మీకు ఆశ్చర్యంగా వుండొచ్చు ఈ ఊరికి బదిలీ అయ్యాక ఇంటి కోసం నెల రోజులు వెదికాను చివరకు సిన్మాహాలు ప్రక్కవీదిలో వున్న ఈ ఇల్లు దొరికింది విశాలమైన గదులు మొజాయిక్ పోర్లింగ్ గాలి వెలుతురు సమృద్ధిగా వున్న పరిసరాలు నన్నెంతో ఆకర్షించాయి అయితే లోపం ఏమిటంటే కుళాయి లేకపోవటం మాది మేడ మీది పోర్షన్ ఓనర్‌గారు క్రింద పోర్షన్‌లో వుంటారు నీళ్ల గురించి బెంగ పెట్టుకోనక్కర్లేదని కుళాయి రెండు నెలల్లో తమింట్లో పెట్టిస్తామని అంతవరకు బావినీళ్ళు వాడుకోవచ్చుని త్రాగటానికి మాత్రం వీది కుళాయి దగ్గర్నుంచి రోజూ రెండు మూడు బిందెల నీళ్లను తెప్పించుకోవచ్చుని ఓనర్‌గారు చెప్పారు

అతికష్టమ్మీద ఓ పనిమనిషి దొరికింది మొదటి వారం రోజులు మాత్రం రెగ్యులర్‌గా వచ్చి వీది కుళాయి నుండి నీళ్ళు తెచ్చి పెట్టింది క్రమేపి మమ్మల్ని ఇబ్బంది పెట్టడం మొదలెట్టింది కుళాయి వదిలే టైమ్‌కు వచ్చేది కాదు వచ్చినా నీళ్ళు దొరకనీయటం లేదని కాళీబిందెతో తిరిగి వచ్చేది అమ్మకైతే ఆ మనిషి నీళ్ళు తేవటం అసలు నచ్చటం లేదు

అది ఓ చేత్తో చుట్ట కాలుస్తూ మరో చేత్తో బిందెలో నీళ్ళు పట్టడం నేను చూశ్రా! ఏ నాడు పాపం చేసుకొన్నామో ఆ నీళ్ళే త్రాగాల్సిన గతి పట్టిందిరా' అని బాద పడింది అమ్మ అమ్మ ఇబ్బందిని అన్నపూర్ణ అర్థం చేసుకొంది పనిమనిషిని మాన్పించి తనే స్వయంగా వీది కుళాయి దగ్గరకు వెళ్ళి నీళ్ళు తేవటానికి నిర్ణయించుకొంది

అన్నపూర్ణ చెప్పగా నాకు మా లచ్చి గురించి తెల్సింది ఈ మా లచ్చి వీది కుళాయికి క్వీన్ లాంటిదండి ఆమె క్రింద ముగ్గురు నౌకర్లున్నారు కుళాయిలో వచ్చే నీళ్లను బిందెల్లో ఎట్టి నౌకర్ల ద్వారా యింటికి చేరవేస్తుందండి అందుకనే మిగతా వాళ్లకు నీళ్ళు దొరకటం లేదు నీళ్లతో వ్యాపారం చేస్తుందండి'

మరి నీళ్ళు పట్టుకోటానికి వచ్చిన ఆడవాళ్ళు ఎలా వూరుకొంటున్నారు? అని అడిగాను

మీరు చూస్తూనే వున్నారుగా' రోజూ బిందెలతో జరిగే యుద్ధంలో కనీసం పది బిందెలైనా పగిలిపోతున్నాయి' అంది అన్నపూర్ణ విచిత్రంగా కళ్ళు త్రిప్పుతూ

పోన్లే అనూ' ఆ గొడవలన్నీ మనకెందుకు? త్వరలో నే మనింటి క్కూడా కుళాయి వస్తుందని ఓనరుగారు చెప్పారుగా'

మీలాంటి బాద్యత కల ఆఫీసరే అలా అంటే ఎలాగండి?

నన్నేం చేయమంటావోయ్? అని అడిగాను ఆమె కళ్లల్లోకి చూస్తూ

ముందు ఆ మా లచ్చి దౌర్జన్యాన్ని అరికట్టాలి వీదిలో ప్రతి ఒక్కరికి నీళ్ళు దొరికే ఏర్పాటు చేయాలి' అంది దృఢంగా

అన్నపూర్ణ పట్టుదల గల మనిషి ఏదైనా విషయాన్ని చేపట్టినదంటే దాని అంతు చూడనిదే నిద్రపోదు ఓ మంచిరోజు చూసి తన పుట్టిన రోజని సాకు చెప్పి మా వీదిలోని ఆడవాళ్లందర్నీ (మా లచ్చిని మినహా) ఎల్చి గ్రాండ్‌గా పార్టీ యిచ్చింది టీలు త్రాగటం పూర్తయ్యాక ఆడవాళ్లందరూ మా వీదిలోని నీళ్ల సమస్య గురించి సుదీర్ఘమైన చర్చలు జరిపారు ఫలితంగా రెండు తీర్మానాలు ఆమోదించబడ్డాయి మొదటిది ఈ వీదిలోని మగవాళ్లందరూ కలసి మ్యునిసపల్ కార్పొరేషన్‌కు మరో రెండు అదనపు కుళాయిల గురించి అర్జీ పెట్టుకోటం రెండోది మా లచ్చి దురాగతాలను అరికట్టి ప్రతి ఒక్కరికి రోజూ కనీసం మూడు బిందెల నీళ్ళు దొరికే ఏర్పాటు చేయటం మొదటి తీర్మానం అమలు జరిపే బాద్యత అన్నపూర్ణ మీద వేయబడింది

రెండు రోజుల్లో మూడు పేజీల విజ్ఞాప పత్రాన్ని తయారు చేసి మా వీదిలోని వాళ్లందరి చేత సంతకాలు చేయించి కార్పొరేషన్‌కు సమర్పించాను అయితే అన్నపూర్ణ మాత్రం తన మీద వేసిన బాద్యతను నిర్వర్తించే ప్రయత్నంలో చాలా ఇబ్బందులకు గురైంది వీదిలోని ఆడవాళ్లందర్ని పార్టీకి ఎల్చి తనొక్కదాన్ని మినహాయించే సరికి మా లచ్చి మండిపడింది పార్టీ జరిగిన మర్నాటి నుంచి బిందెడు నీళ్లను కూడా అన్నపూర్ణకు దొరకనీయలేదు అన్నపూర్ణకు కోపం అధికమైంది

ఈ కుళాయి నీ స్వంతమనుకొన్నావా? నీళ్లన్నీ నీవే తాగేస్తే మేమంతా ఏం కావాలనుకొన్నావ్?' అంటూ అరిచింది అన్నపూర్ణ

ఈ కుళాయి మా యింటి దేవత' మా అమ్మ సెబుతుండేది ఈ కుళాయి మా లచ్చిమితో సమానమని పోతూ పోతూ మా అమ్మ దీన్ని నా సేతుల్లో పెట్టిపోయింది అందుకే ప్రతి లచ్చివారం టెంకాయ కొట్టి పూజ సేత్తాను నిన్నగాక మొన్నొచ్చావు అంత అతారిటీ సెలాయిత్తున్నావే? అంటూ మా లచ్చి ఎదురు తిరిగింది

ఈ పంపు మ్యునిసిపాలిటీ వాళ్ళు వేశారు నీళ్ళు పట్టుకొనే హక్కు అందరికీ వుంది అడ్డు తొలుగు' అంటూ అన్నపూర్ణ కొంచెం ముందుకు వెళ్ళింది

ఇంతకాలానికి టీదరొచ్చిందమ్మా! రా సూద్దాం' నా తడాకా తెల్సులా వుంది' అంటూ సవాలు చేసింది మా లచ్చి

ఏం చేస్తావ్? అంటూ అన్నపూర్ణ ముందుకు వెళ్ళింది మా లచ్చి అన్నపూర్ణను గట్టిగా ఓ తోపు తోసింది

అంతే! అన్నపూర్ణ పాకుడురాయి మీద కాలు వేసి జారిపడింది ఈ హఠాత్సంఘటనకు మిగిలిన ఆడవాళ్ళు కోపంతో రెచ్చిపోయి బిందెలెత్తి మా లచ్చిని కొట్టబోయారు అంతలో నేను కుళాయి దగ్గరకు వెళ్లి వాళ్లను వారించి అన్నపూర్ణను లేవనెత్తాను

ఇలాంటి వాళ్లను శిక్షించేందుకు కోర్టులున్నాయి మీరెవరూ కొట్టకండి ఇప్పుడే పోలీసు స్టేషన్‌కు ఫోన్ చేస్తాను' అంటూ అన్నపూర్ణను ఇంటి దాకా నడిపించుకు వచ్చాను వరండాలోంచి స్కూటర్‌ను బయటకు తీసుకువచ్చి అన్నపూర్ణను డాక్టర్ దగ్గరకు తీసుకు వెళ్లి ట్రీట్‌మెంట్ ఇప్పించి బ్యాంకుకు వెళ్లిపోయాను

రాత్రి ఎనిమిది గంటల ప్రాంతాన మా యింటి గేటు దగ్గరకు ఓ మనిషి తూలుతూ వచ్చి అరుస్తున్నాడు ఎవడ్రా ఆడు? నా పెళ్ళాన్ని టేసనుకు అంపుతానన్నాడంట' దమ్ముంటే



బయటకు రారా?

చదువుతున్న పుస్తకాన్ని మూసేసి లేచి నిలబడ్డాను అన్నపూర్ణ కంగారుగా నా దగ్గరకు వచ్చి ఆ వచ్చినోడు మాలచ్చి మొగుడండి! బాగా తాగి వున్నాడు నోటికి వచ్చినట్లు వాగుతున్నాడు మీరు బయటకు వెళ్లకండి అంది

పిచ్చి అనూ! ఆడదానివి నీవే యిక్కడ జరుగుతున్న దురాగతాలను ఎదుర్కొటానికి సిద్ధపడినపుడు నేను పిరికివానిలా యింట్లో కూర్చోవటమా? డోంట్ వర్రీ! వీడి వ్యవహారం ఇప్పుడే తేలుస్తాను! అంటూ వరండాలోకి వచ్చాను

నేను బయటకు రావటం చూసి అక్కడ గుమికూడిన మనుషులు నాకు ఎదురుగా వచ్చి వాడు బాగా తాగి వున్నాడు సార్ మీరిక్కడే వుండండి! వాడి సంగతి మాకు వదిలేయండి? అన్నారు అందరూ కల్సి వాణ్ని అవతలకు లాక్కుపోయారు

వారం పది రోజులపాటు వీధిలో పోట్లాటలు కొట్లాటలు అధికమయ్యాయి

పోలీసులు కేసులు సాక్ష్యాలు

విరాకు అప్పించింది నాకు

అనూ వేరే ఇల్లు చూసుకొందాం! అన్నాను

ఈ పరిస్థితుల్లో మనం వెళ్లిపోతే పిరికివాళ్ల మనుకొంటారండి ఈ వీధిలో రెండు కుళాయిలు ఏర్పాటు చేశాక మనం వెళ్లిపోయినా పర్వాలేదు!

కాని అది జరిగే పనేనా? అన్నాను నిట్టూరుస్తూ

ఎందుకు జరగదండి? మొన్న రోజు

మ్యునిసిపాలిటీ వాళ్లు వచ్చి వెళ్లారు ఆడవాళ్లకు మాలచ్చికి జరిగిన గలాటలో కుళాయికున్న నీళ్ల

పెదవులు - పదవులు

ముద్దుల చిలకరించి
పరవశింప జేస్తుంటాయి
వన జేక్షణల పెదవులు
సత్కవీంద్రుని కవితల్లాగా'
మొద్దులుగా మార్చి
మరబొమ్మల్లాగా ఆడిస్తుంటాయి
ఉన్నతాదికార పదవులు
ఇంద్ర జాలికుని మాయల్లాగా'

కె కిశోరుబాబు
కె అశోకుబాబు

వీధి కుళాయి

పంపు విరిగిపోయింది త్వరలోనే మరో పంపును వేయమని చెప్తూ మనంపెట్టిన అర్జీ సంగతి కూడా చెప్పాము త్వరలోనే అదనపు కుళాయిలు వేయవచ్చని అందరూ అనుకొంటున్నారు' అంది అన్నపూర్ణ

నేను పంపిన అర్జీ బుట్టదాఖలు కానందుకు ఆనందం కల్గింది

మర్నాడు స్కూటర్ మిద వెళ్తుండగా మ్యునిసపాలిటీ లారి మా వీదిలో ఎదురుపడింది దానినిండా కుళాయి గొట్టాలున్నాయి

మొత్తమ్మీద అన్నపూర్ణ అనుకొన్నది సాదించింది – అని అనుకొంటూ బ్యాంకుకు వెళ్లాను

సాయంత్రం ఇంటిక రాగానే రేడియోలో ప్రాంతీయ వార్తయి విన్పిస్తున్నాయి అన్నపూర్ణ వంటగదిలో అన్నం వార్పు తీస్తుంది

కంగ్రాట్స్ అనూ' అంటూ వంటగదిలోకి వెళ్లాను

దేనికండి? అంది చేతులు చీర కొంగుకు తుడ్చుకొంటూ

ఎందుకేమిటోయ్' ప్రొద్దున్నే మ్యునిసపాలిటీ లారి మన వీదిలోకి వచ్చిందిగా' కొత్త కుళాయిలు వేయలేదూ? అని అడిగాను

కొత్త కుళాయిలు వేయటానికి కాదండి వాళ్ళు వచ్చింది' అంది అన్నపూర్ణ దిగులుగా

మరెందుకు?

వీదిలో జనం పోట్లాడుకొని కుళాయి విరగ్గొడుతున్నారని ఈ వున్న ఒక్క కుళాయి పీకేసి గొట్టాలను లారిలో వేసుకుపోయారు'

నాకు పిచ్చెక్కినట్టయింది

హోల్లో మ్రోగుతున్న రేడియోలోంచి ఇలా వినవచ్చింది

ప్రాంతీయ వార్తలు ముగించే ముందు విశేషాలు మరోసారి' రాష్ట్రంలో నీటి ఎద్దడిని తగ్గించే నిమిత్తం ప్రభుత్వం గట్టి చర్యలు గైకొంటూంది ప్రతి చోట మరిన్ని కొత్త కుళాయిలను మంజూరు చేయవలసిందిగా అన్ని మ్యునిసిపాలిటీలకు ఉత్తర్వులు జారి వేశారు □

పొదుపు చేస్తే మీకే అద్భుతదీపమూ అక్కర్లేదు!




మీ సమస్యలన్నింటిని క్షణంలో తీర్చేందుకు
ఎంచక్కా ఓ అద్భుతదీపం ఉంటే
బావుంటుందని అనుకొంటున్నారు కదూ ‼
మరి మీకో సలహా ‼

ఎంచక్కా జాతీయ పొదుపు సంస్థలో
పొదుపు చేయండి ! ఇక మీకే అద్భుత
దీపమూ అవసరం లేదు
మీరే వడ్డీ భూతాన్ని వేడుకోనక్కరలేదు

**మీరు తలుచుకోగానే అనేక పథకాలతో
మీ ముందుంటాం ‼ ఇక మీదే ఆలస్యం ‼**

వివరాలకు
మీకు దగ్గరలో ఉన్న పోస్టాఫీసు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో
స్పెషల్ తహసిల్దార్ జిల్లా సేవింగ్స్ అధికారి భారత
ప్రభుత్వం డిప్యూటీ డైరెక్టర్ స్మాల్ సేవింగ్స్



NSO/AMCO/13/85

కమిషనర్
స్మాల్ సేవింగ్స్ ఆం. ప్ర.
హిమాయత్‌నగర్ హైదరాబాద్ 500 029

మీ భద్రత మా బాధ్యత

ప్రశ్నావళి

కె రామలక్ష్మి

వై ఆర్ మర్రివాడ

★ ప్రశ్నకేమైనా లంచం యిస్తే గాని సమాదానం చెప్పరా! ఇది నా పదకొండవ ప్రశ్న దీనికైనా సమాదానం యిస్తే మంచిది లేకుంటే ప్రశ్నావళి లంచావళి అనుకోవలసి వస్తుంది

● నేను వద్దంటే–అనుకోకుండ వుంధరు కదా? మీయిష్టం వచ్చినట్టు–అనుకోవచ్చు–ఇంతకి ఏది ప్రశ్న!

ఆర్ కె పెద్దాపురం

★ మగవాడిని చిన్నప్పటి నుంచి పెంచి పెద్ద చేసేది–తల్లి తండ్రులే కదా మరి మద్యలో వచ్చిన మి ఆడాళ్ళు వచ్చి గుప్పిట్లో పెట్టు కుందామని చూస్తారేంటి? ఇది న్యాయమేనంటారా? (నేను బ్రహ్మచారిని)

● అనుకున్నాను–అందుకే యిలాంటి ప్రశ్న వేశావు తమ్ముడూ–మగవాని జీవితంలో– తల్లి తండ్రులకి ఒక స్థానం బార్యది ఒక స్థానం రెండూ పోటి పడేవి కావు

ఎమ్ సిహెచ్ – ఎమ్మిగనూరు

★ జీవితాన్ని అతిగా ప్రేమించడం నిందించడం రెండూ తప్పేనా?

● ఏదైనా– అతి తప్పేకదా?

పి ఎస్ – కొమరోలు

★ పత్రికలో ప్రశ్నావళి ఒక ప్రశ్నగానే మిగిలి పోతోంది

● శుభం అలావున్నన్నాళ్ళే– మీరు –తిట్టు కుంటూనో విసుక్కుంటూనో చదువుతారు

జె వి ఆర్ – విశాఖపట్నం

★ పిల్లలు ఎందుకలా విసిగిస్తారు? స్కూల్లో లోపమా? పెంపకం లోపమా? అర్థం కావడం లేదు.

● పిల్లలతో ఓర్పుగా ప్రవర్తించాలి మనం నిన్నటి పిల్లలమని మరిచిపోతే ఎలా?!

బి వి – రాయగడ

★ రామలక్ష్మిగారు ప్రేమ గురించి ప్రశ్న వేసే పాఠకుడికి మీరు సలహా చెప్పకుండా గూబ వాచేలా సమాధానం యిస్తున్నారు ఈ మాత్రం ప్రేమ గురించి తెలియదా?

● తెలుసు కనుకే కళ్ళు తెరిచి దూకండని–హెచ్చరించడం హైస్కూలు దాటని పిచ్చి సన్నాసులు ప్రేమ పాఠాలు వల్లె వేయడం–సమర్థించడం ఎలా? ప్రేమకి వయసుంటే చాలదు బాధ్యత తెలియాలి

వి వి కె – హెచ్ పి ఎమ్

★ జీవితంలో తిరిగి రానిది ఏది?

● జరిగి పోయిన కాలం నోరు జారిన మాట

★ వరకట్నం పోవాలంటే ముఖ్యంగా ఎవరిలో మార్పు రావాలి

● అమ్మాయిలలో వారిని కన్న వారిలో

సిద్దినేని – గుడివాడ

★ ఈ దేశపు సగటు సామాన్యుడి అజ్ఞానాన్ని వెనుకబడిన తనాన్ని అసరాగా తీసుకుని మి బి సిలు చాలా తెలివిగా బ్రతుకుతున్నారని నా అభిప్రాయం

● తెలివి ఒకరి సొత్తని ఎలా అనుకుంటున్నారు?

వి ఎల్ – ఘందన

★ మంచికి చెడుకి మధ్య తేడా ఏమిటి?

● తెలుపు–నలుపుల మధ్య వున్నదే

★ కొందరు మనిషికి కొందరు డబ్బుకి విలువ యిస్తారు దీనికేమంటారు

● కార్యశూరులు అనాలి వాళ్ళని కాలానికి తగ్గట్టు ప్రవర్తించ కల్గడం కూడ నేర్పేకద

కె ఐ – ఎమ్మిగనూరు

★ ఆకలికి అతివకు దాసుడవైతే ఆత్మ స్వాతంత్రాన్ని కోల్పోతావని ఈజిప్టు సామెత

● అది వారికి చెల్లుతుంది మనవాళ్ళు ఆకలినీ అతివనీ ఆత్మదాకా రానివ్వరు!

★ స్త్రీ దేవత అంటారు కారణం?

● జన్మనివ్వ కల శక్తి కలది కనుకనే– అలా అంటారు


ఎమ్ ఎమ్ బి – ఏలూరు

★ మీ జీవితంలో మరిచి పోలేని సంఘటన ఏది?

● ఇంకా జరగాలి ఎదురు చూస్తున్నాను


★ మరిచి పోలేని వ్యక్తి ఎవరు?

● ఒకరని చెప్పలేను ☐



మా ఇంటికి రండి

అలపర్తి రామకృష్ణ



డాబాపైన యాంటినా బిగిస్తున్నంతసేపూ నడుంపై చెయ్యి వేసి రోడ్డుమిదే నిలబడి వుంది మా ఆవిడ

వచ్చేపోయే వాళ్ళందరిని మరి పలుకరించి టి వి కొన్న విషయం నొక్కి చెబుతూనే వుంది

మా కాలనీలో చాలమంది టి వీ లు కొన్నారు కానీ మా లైనులో మాత్రం మేమే ముందు కొంది దూరంలో వున్న ఇళ్ళకు వెళ్ళి టి వి చూసే బాద తప్పిందని మా లైనులోని ఆడవాళ్ళంతా సంతోషపడ్డారు

ప్రతి గురువారం తెలుగు సినిమా పాటలు శనివారం తెలుగు సినిమా ఆదివారం హిందీ సినిమా వొస్తాయి వదినా! ఆదివారం పగలంతా ఎదొక ప్రోగ్రాం వుంటుంది. ఇంట్లో వాళ్ళందరికి మంచి కాలక్షేపం వినోదం విజ్ఞానం! మంగళవారం తెలుగులో మంచి నాటకా లొస్తాయట మా చెల్లెలు వాళ్ళు బాపట్లలో వుంటున్నారు వాళ్ళు కూడా టి వీ కొనుక్కున్నారు వాళ్ళ కసలు తెలుగు ప్రోగ్రాములే రావట శనివారం తెలుగు సనిమాలు రావట ఇక్కడ మనకు కన్పించినంత స్పష్టంగా కూడ బొమ్మలు కన్పించవట! - పక్కింటి శారదగారు మా ఆవిడ మెరుపుదాడికి తట్టుకుంటూ మొహానికి చిరునవ్వులు పులుముకుని టి వి చూడొచ్చుననే సంబరంతో వింటున్నది

ఏమిటేపిల్లా! రోడ్డుకు అడ్డంగా నిలబడి సీమటపాకాయలా పేలుతున్నావ్! అంది చనువుగా మా లైనులోని బామ్మగారు మా యింటి ముందు నుంచి వెళ్తూ

టి వీ సంగతులన్నీ బామ్మగారికి అర్థం అయ్యేలా ఓపిగ్గా చెప్పింది మా ఆవిడ

ఇంట్లోనే సినిమా పెట్టి పెట్టుకోవచ్చంటే బోల్డంత ఆశ్చర్య పడింది బామ్మగారు

మికేం తోచనప్పుడల్లా మా ఇంటికి వొచ్చారంటే మికు కావల్సినంత కాలక్షేపం బామ్మగారూ!

తప్పకుండా వొస్తానమ్మడూ – అంటూ వెళ్ళింది బామ్మగారు

బొట్టు పెట్టకుండానే మా లైనులోని వాళ్ళందరిని పిలిచింది మా ఆవిడ

ఇట్ సీమ్స్ యు హేవ్ పర్చేజ్డ్ టి వి అంటీ? – మా లైనులోని కిష్టిగాడు అడిగేడు

రేపు ఇండియా వర్సస్ ఇంగ్లెండ్ క్రికెట్ మాచ్ లైవ్ టెలికాస్ట్ వుందోయ్! తప్పకుండా రా! అని పిల్చింది యూ ఆర్ గ్రేట్ అంటీ! యు నో ఎవ్విరిథింగ్ ఆన్ ది గ్లోబ్! ఇంగ్లిషు మీడియం కిష్టిగాడు వాగేశాడు

ఆనందంతో మా ఆవిడ దబ్బి తబ్బిబయ్యింది

★ ★ ★ ★

సోమవారం

టి వీ కొన్న మొదటి రోజు

ఇల్లంతా సందడిగా వుంది ఇంట్లో ఏవో

శుభకార్యం జరుపు కుంటున్నట్టుగా వుంది

పట్టు చీర కట్టింది మా ఆవిడ టి వీ నాలుగు మూలలా పసుపు రాసింది కొబ్బరికాయ కొట్టింది

సాయింత్రం ఆరింటికి వొచ్చిన బామ్మగారు రాత్రి పదయ్యేవరకు మా ఇంట్లోనే వుండి పోయింది మా ఆవిడ హిందీ మాటలు తెలుగులోకి అనువాదం చేస్తుంటే సాక్షాత్తూ పరమేశ్వరుడిని చూస్తున్నంత ఆనందంతో కూర్చుండి పోయింది బామ్మగారు

మీకు మంచి కాలక్షేపం'

చాలా బాగుందండి' క్లియర్‌గా వొస్తుంది బొమ్మ

ప్రతి ఇంట్లో టి వీ వుండాలండి' రియల్లీ ఐ టెల్ యూ ఇట్ ఈజ్ థాట్ ప్రవోకింగ్ అండ్ ఎడ్యుకేటివ్'

సినిమాల ఖర్చు తగ్గి పోతుందనుకొండి'

వొచ్చిన వాళ్ళంతా తలొక కామెంట్ సలహాలు యిచ్చి వెళ్ళారు

రాత్రి పన్నెండయ్యే వరకూ నన్ను పడుకోనివ్వ లేదు మా ఆవిడ

కబుర్లు చెబుతూనే వుంది

వనజమ్మ మనింటికి రాలేదండీ' దానికి వొకటే కుళ్ళు మనం టి వీ కొనుక్కున్నామని

వొంట్లో బాగుండక రాలేదు లేవోయ్' – నా మాట వినిపించుకో లేదు

* * * *

మంగళవారం

ఎల్లలు పుస్తకాలు తెరవడం మానేశారు

పెద్దవాడి కళ్ళు ఎర్రబడ్డాయి వొద్దన్నా వినకుండా వాడు టి వీ దగ్గరే చతికిలపడతాడు

స్నేహితు లందరిని వెంటబెట్టు కొస్తాడు మా పెద్దవాడు

టి వీ చూడటం కంటే వీళ్ళ ఫైటింగ్ సీన్స్ ఎక్కువగా వుంటాయి వాడెవడో టి వీ చూడటానికి వొచ్చేటప్పుడు జేబునిండా వేరుశెనక్కాయలు వేసుకు వొచ్చి వెళ్ళేటప్పుడు ఖాళీ జేబుతో వెళ్ళాడు

గది నిండా వేరుశెనక్కాయల తొక్కలు

మా ఆవిడ ఖస్సు మంది

ప్రయోజనం!

ఆపీసుల్లో
అనవసరంగా
ఉంటే చాలా
ఇబ్బంది?
పనికోసం
వచ్చేవాళ్లకు
తీరాలి గదా?
ఇబ్బంది"

—వాసాల నరసయ్య

మా ఇంటికి రండి!

గురువారం

అందరం టి వీ చూస్తున్నాం

పక్కింటి శారదగారి చిన్నబ్బాయి టి వీ దగ్గర కెళ్ళి యాంటీగ్లేర్ గ్లాసుమీద వొక్క గుద్దు గుద్దాడు

టపీమని కిందపడింది టి వి గ్లాసు

వాడిని పట్టుకుని బాదేసింది మా ఆవిడ

దాంతో మొదలయ్యింది శారదకు మా ఆవిడకు యుద్ధం ఎన్నో సంవత్సరాల నుండి కలిసి మెలిసి వున్నారు వాళ్ళిద్దరూ

క్షణంలో శత్రువులై పోయారు

మళ్ళీ మా గడప తొక్కితే వొట్టు

శనివారం

ఏదో తలమాసిన తెలుగు సిన్మా ఏరి ఏరి తీసుకొచ్చి ప్రేక్షకుల సహనాన్ని పరీక్షిస్తున్నారు దూరదర్శన్ వాళ్ళు

రోజూ వొచ్చేవన్నీ హిందీ ప్రోగ్రాములే ఎక్కువగా

వారానికి వోసారి వచ్చే తెలుగు సిన్మా చూడకుండా ఏ టి వీ ప్రేక్షకుడు వూరుకుంటాడు

మా ముందు గదంతా కిట కిటలాడి పోయింది వొకళ్ళ మీద వొకళ్ళు కూర్చున్నారు

ఆ తోపుడులో నెట్టుడులో టీపాయ్ కిందపడటం దాని మీదున్న ఫ్లవర్‌వేజ్ పగిలిపోవడం క్షణాల్లో జరిగిపోయింది

ఎవరి మీద యుద్ధం ప్రకటిస్తుంది మా ఆవిడ?

నోరు మూసుకుని కూర్చుంది

జానికమ్మ గారబ్బాయి గదిలోనే పాస్ పోసేశాడు మా చిన్నాది లాగు తడిసి పోయింది ఆ ప్రవాహానికి

సినిమా అయిపోయింది
పిల్లల కేకలు వొకటే గోల

సినిమా అయిపోయినా కొందరు ఇంట్లోనుంచి కదల్లేదు

మేం భోజనం చెయ్యాలండి' అంటూ టి వి కట్టేసింది

కూర్చున్నవాళ్ళకు కోపం వొచ్చింది

మనస్సులోనే తిట్టుకుంటూ వెళ్ళారు

మా వాళ్ళు ఆ రోజు తొందరగానే నిద్రపోయారు

నేను మా ఆవిడ మేనువాల్చాం

అంతలో –

తలుపులు దఢ దఢ చప్పుడు

వెళ్ళి తలుపు తీసింది

ఆస్ట్రేలియా వర్సెస్ పాకిస్థాన్ క్రికెట్ మాచ్ లైవ్ టెలికాస్ట్ వొస్తున్నది అంటీ' ఇఫ్ యూ డోంట్ మైండ్ ప్లీజ్ పుట్ ఆన్ యువర్ టి వి

మా ఆవిడ మైండ్ కూడ చెడిపోయింది


ఇడియట్ బాక్స్' బుద్ధిలేక కొన్నాం' – అని నాదగ్గర కొచ్చి గొణుక్కుంది


ఆదివారం

అదివరకు ఆదివారాలు ప్రశాంతంగా ఇంట్లో గడిపేవాడిని

టి వీ కొన్నాక ఏ పార్కుకో టి వీ కొనని ఫ్రెండ్ దగ్గరకో వెళ్ళడం మొదలెట్టాను

ఇప్పుడు మాత్రం గేటు దగ్గర ఎవరన్నా వొస్తున్నట్టు అలికిడయ్యిందా చూస్తున్నదల్లా టి వీ ఆఫ్ చేసి కూర్చుంటున్నది మా ఆవిడ వొచ్చిన వాళ్ళకు టి వీ సరిగ్గా రావడం లేదు స్టేషన్‌లో కరెంటు పోయింది గీత లొస్తున్నాయి అని ఏవేవో వొంకలు చెప్పడం మొదలు పెట్టింది □







శోభన్‌బాబు, విజయశాంతి, "శ్రీవారు"లో

గుప్తా క్రియేషన్స్ చిత్రం

"ఆడదాని జీవితం వంటింటికే పరిమితం గనుక ఆడపిల్లలకు విద్య అక్కర్లేదనే అభిప్రాయం గల తండ్రిగా సత్యనారాయణ, ఆడదికూడా మనిషే గనుక విజ్ఞానం అవసరమనే కూతురుగా సుహాసిని, వీరిద్దరి మధ్య నలిగే తల్లిగా కె. ఆర్. విజయ పోటీలు పడి నటిస్తున్నారు. రెండు గిత్తలు, సుహాసిని నేస్తంగా ఓ లేగ దూడ ఈ చిత్రంలో నటించడం మరో విశేషం. జూలై 20 నుంచి ఆగస్టు 2, ఆగస్టు 11 నుంచి 22 వరకు జరిగే తదుపరి షెడ్యూల్స్‌తో షూటింగ్ ముగుస్తుంది," అన్నారు కె. సత్యం. ఈయన కూర్పు, సమర్పణలో కె. వి. నారాయణగుప్తా నిర్మించే గుప్తా క్రియేషన్స్ తాజా చిత్రంలో భానుచందర్, రాజ్యలక్ష్మి, అనుపమ, జయంతి, నూతన్‌ప్రసాద్, రాజా, రాళ్ళపల్లి తక్కిన ముఖ్య పాత్రలు నిర్వహిస్తున్నారు. కృష్ణ–చక్ర సంగీతం, ప్రసాద్‌బాబు ఛాయ, కళాధర్ శిల్పంతో మౌళి స్క్రీన్‌ప్లే, దర్శకత్వ బాధ్యతలు వహిస్తున్నారు.

సినిమా విశేషాలు

-జీ.వి.జీ.

రాఘవేంద్రరావు, చిరంజీవి కాంబినేషన్‌లో దేవీ వరప్రసాద్ చిత్రం

"ఆగస్టు నుంచి నవంబర్ వరకు ప్రతి నెలా 11–20 తేదీల మధ్య జరిగే షెడ్యూల్స్‌తో షూటింగ్ పూర్తయిపోతుంది. ప్రేక్షకులకు ఇది సంక్రాంతి కానుక." అన్నారు దేవి ఫిలిమ్ ప్రొడక్షన్స్ అధినేత కె. దేవి వరప్రసాద్. ఈయన "చట్టంతో పోరాటం" అనంతరం నిర్మించే చిత్రంలో చిరంజీవి సరసన విజయశాంతి, రాధ నాయికలు. సత్యనారాయణ, రావు గోపాలరావు, నూతన్ ప్రసాద్, అల్లు రామలింగయ్య ఇతర ముఖ్య భూమికలు నిర్వహిస్తారు. పరుచూరి సోదరులు కథ, మాటలు రాశారు. వేటూరి గీతాలు, చక్రవర్తి సంగీతం, కె. ఎస్. ప్రకాష్ ఛాయ, కోటగిరి వెంకటేశ్వరరావు కూర్పుతో కె. రాఘవేంద్రరావు దర్శకుడు.

భీమవరపు బుచ్చిరెడ్డి చిత్రాలు

ఆగస్టులో రికార్డింగ్, సెప్టెంబర్–అక్టోబర్ నెలల్లో చిత్రీకరణ జరిగే కౌసల్య పిక్చర్స్ "జస్టిస్ జయసుధ" చిత్రంలో జయసుధ నాయిక. మురళీమోహన్, అర్జున్ ఆదిగాగలవారు నటించే ఈ చిత్రానికి "మార్పురి" అనే మలయాళ చిత్రం మూలం. చక్రవర్తి సంగీతం, గౌతంరాజు కూర్పుతో బి. కౌసల్య నిర్మాత. అనిల్‌కుమార్ దర్శకుడు.

జంధ్యాల రచన, దర్శకత్వంలో వచ్చే జనవరి నుంచి ఏప్రిల్‌లోగా షూటింగ్ పూర్తిచేసుకునే జ్యోతి ఆర్ట్స్ క్రియేషన్స్ చిత్రంలో చిరంజీవి హీరో. చక్రవర్తి సంగీత దర్శకుడు. ఆ తర్వాత నందమూరి బాలకృష్ణ

నాయకుడుగా ఎస్. ఎ. చంద్రశేఖర్ దర్శకత్వంలో ఓ చిత్రం తయారవుతుంది. చక్రవర్తి సంగీత దర్శకుడు. భీమవరపు బుచ్చిరెడ్డి నిర్మించే ఈ రెండు చిత్రాలలో రాధ నాయిక.

బాలకృష్ణతో కోడి రామకృష్ణ దర్శకత్వంలో గోపాల్‌రెడ్డి చిత్రం "ముద్దుల క్రిష్ణయ్య"

"సెప్టెంబర్ 7, 8 తేదీలలో హైదరాబాద్‌లో, సెప్టెంబర్ 16 నుంచి 31 వరకు మద్రాసులో మొదట షెడ్యూల్ జరుగుతుంది." అన్నారు ఎస్. గోపాల్‌రెడ్డి. ఈయన భార్గవ్ ఆర్ట్ ప్రొడక్షన్స్ పతాకంలో నిర్మించేపై ఆరవ చిత్రంలో నందమూరి బాలకృష్ణ, విజయశాంతి, రాధ, గొల్లపూడి మారుతీరావు, ఎస్. వరలక్ష్మి, నిర్మల వగైరా తారాగణం. ఆగస్ట్ 5 న పాటల రికార్డింగ్‌తో ప్రారంభోత్సవం జరిగింది. గణేశ్‌పాత్రో మాటలు, సి. నారాయణ రెడ్డి పాటలు, కె.వి. మహదేవన్ సంగీతం, ఏ. లక్ష్మణ్ ఛాయ, కె. రామలింగేశ్వరరావు శిల్పం, రావుశ్రీ సహదర్శకత్వం. మజ్జి కృష్ణ ప్రసాద్ సహకార దర్శకత్వం, శివ– సుబ్రహ్మణ్యం నృత్యాలు, ఆర్. సి. చౌదరి నిర్వహణతో స్క్రీన్‌ప్లే, దర్శకత్వం: కోడి రామకృష్ణ.



సినిమా

వంశీ దర్శకత్వంలో "ఆలాపన"

"సంగీత నృత్య ప్రేమ కావ్యం. సెప్టెంబర్ 1 నుండి 15 వరకు మద్రాసులో, అక్టోబర్ 15 నుండి నవంబర్ 20 వరకు అరకులోయలో జరిగే షెడ్యూల్స్‌తో షూటింగ్ పూర్తవుతుంది." అన్నారు ఒక చిత్రాన్ని పూర్తి చేశాకే మరో చిత్రం పనిని ప్రారంభించే సత్సాంప్రదాయాన్ని పాటిస్తున్న వంశీ. ఈయన కథ, దర్శకత్వంలో పెళ్ళకూరు అమరేంద్ర రెడ్డి నిర్మించే హరిత చిత్ర మూవీస్ "ఆలాపన" చిత్రానికి ఆగస్ట్ 14న తొలిగీతం ధ్వని ముద్రితమైంది. మోహన్, భానుప్రియ, సత్యనారాయణ, రాళ్ళపల్లి, శుభలేఖ సుధాకర్, మల్లికార్జునరావు, వై. విజయ, దీప, రూప పాత్రధారులు. కొంపెల్ల విశ్వం మాటలు, వేటూరి పాటలు, ఇళయరాజా సంగీతం, ఎం. వి. రఘు ఛాయ, తోట తరణి శిల్పం, అనిల్ మల్నాడ్ కూర్పు, అల్లారెడ్డి జగన్మోహన్ రెడ్డి నిర్వహణతో కె.ఎల్.ఎన్. శాస్త్రి ప్రొడక్షన్ ఎగ్జిక్యూటివ్.

"అసాధ్యుడు"లో అభినవ తుగ్లక్

ఏనాస షావుకారు (వీరభద్రరావు) వచ్చ కుకవి (ప్రభాకర్) వచ్చి, "నమస్కారం, ప్రభూ! భళిరా భోజ మహారాజ, కోటి సూర్యతేజ, నవు 'మట్టితో కలిసితివన్నది వట్టి మాట.. వీరభద్రయ్యా నామంబుతోడ ఇలనుగలవు." అన్నాడు రాగయుక్తంగా.

"అంటే– ఆనాటి భోజ మహారాజుని నేనే అంటావా?" తాపంగానే అడిగాడు షావుకారు.



"పట్నం పిల్ల – పల్లెటూరి చిన్నోడు"తో కె. ఆర్. విజయ, సుహాసిని

"చిత్రం చిత్రం... ఇంకా వినండి... సాహితీ సమరాంగణ సార్వభౌమ. శ్రీ కృష్ణదేవరాయ నీ జన్మంబు ధన్యమాయె. నీ ఆత్మ ఆలనాడు నీ బొంది వీడి. వీరభద్రయ్య నామంబున ముదమునొందె."

"అంటే–కృష్ణదేవరాయులి ఆత్మ కూడా నాలో ప్రవేశించిందంటావా?"

"ఆనాటి కృష్ణదేవరాయలూ, భోజరాజూ కలిసి మీరూపంలో అవతరించకపోతే, ఈ ఊరు ఇలా ఉండేదా? మీరిన్ని దానాలు చేసేవారా? తమరిదయ. మా ప్రాప్తం."

"ఆహాహా... నీ పద్యాలతో నా చెవులకి విందు చేశావ్. వేలూ! ఈ కవిగారికి పదివేల రూపాయలు బహుమానం ఇచ్చెయ్!"

"మహాప్రభో! మహానుభావా! మార్తాండతేజ!"

"మరి అంత పొగడకు. లోపలికెళ్ళు."

లోపలికెళ్ళిన కవి ఏడ్పుముఖంతో తిరిగొచ్చాడు. "అయ్యా, మహాప్రభో· భోజరాజా! తమరి గుమాస్తాగారు బహుమానం ఇవ్వనంటున్నారు."

"ఎందుకిస్తాడయ్యా? నువ్వు రెండుపద్యాలు చదివి నన్నానందింప చేశావేకదా? అలాగే నేను పది వేల రూపాయలిస్తానని. నేను నిన్ను ఆనందింప చేశానుకదా? దానికి. దీనికి చెల్లు. వెళ్ళిపో!"

"ఇది అన్యాయమండీ!"

"ఏమిటయ్యా అన్యాయం? నువ్వు రెండు పద్యాలు చదివి. పది వేల రూపాయలు కొట్టెయ్యాలనుకోవడం అన్యాయం కాదూ? పైగా. శ్రీకృష్ణదేవరాయలు. భోజరాజంటూ వచ్చిన వాళ్ళతో నన్ను పోలుస్తావా? ఛో ఛో!"

"ఈయనెవరో తుగ్లక్ అన్న తమ్ముడిలా ఉన్నాడు." అని గొణుక్కుంటూ కవి





"అసాధ్యుడు"లో సుత్తివేలు, అరుణ

నిర్మిస్తున్నారు. ఎం. ఎస్. కోటారెడ్డి స్క్రీన్‌ప్లే, దర్శకత్వంలో తయారైన ప్రసాద్ ఇంటర్నేషనల్ వారి 'అసాధ్యుడు' చిత్రానికి శ్రీమతి సి. హెచ్. వి. నాగయ్య నిర్మాత.

ఎం. నందకుమార్ దర్శకత్వంలో 'ఇదే నా న్యాయం'

"సెప్టెంబర్‌లో సాంగ్స్ రికార్డింగ్. అక్టోబర్ నుంచి షూటింగ్." అన్నారు ఎం. నందకుమార్. ఈయన తొలిసారిగా దర్శకత్వం నెరపే కనిష్క క్రియేషన్స్

సినిమా

వారి మొదటి చిత్రం "ఇదే నా న్యాయం"కు మల్లాది వెంకట కృష్ణమూర్తి నవల "ధర్మయుద్ధం" ఆధారం. భానుచందర్, రజని, జగ్గయ్య, గొల్లపూడి మారుతీరావు, బెనర్జీ, నూతన్ ప్రసాద్, చలపతిరావు, వేలు వగైరా తారాగణం. సత్యానంద్ సంభాషణలు, చక్రవర్తి సంగీతం, ఎస్. గోపాలరెడ్డి ఛాయతో బెనర్జీ, టి. వి. ఎస్. రెడ్డి, ప్రదీప్‌కుమార్ నిర్మాతలు. వీరిలో బెనర్జీ లోగడ కొన్ని చిత్రాలలో విలన్‌గా నటించారు. సహకార దర్శకుడిగానూ అనుభవం గడించారు.

శోభన్‌బాబు "డ్రైవర్ బాబు"

"సెప్టెంబర్ 9 నుంచి షూటింగ్. డిసెంబర్‌కు పూర్తయి పోతుంది," అన్నారు బోయిన సుబ్బారావు. ఈయన దర్శకత్వంలో బి. వి. ఎస్. ఎస్. ప్రసాద్ నిర్మించే కృష్ణ ప్రసన్న ఎంటర్‌ప్రైసెస్ "డ్రైవర్ బాబు" చిత్రానికి ఆగస్టు 12న తొలిగీతం ధ్వని ముద్రితమైంది. శోభన్‌బాబు, రాధ, సత్యనారాయణ ప్రభృతి తారాగణం. సత్యానంద్ సంభాషణలు, చక్రవర్తి సంగీతం, వి. సురేష్ ఛాయ. కోటగిరి వెంకటేశ్వరరావు కూర్పు తెర వెనుక హంగులు. బి. రామారావు. బి. తమ్మారెడ్డి సహ నిర్మాతలు.

విజయ బాపినీడు దర్శకత్వంలో "మగధీరుడు" చిరంజీవి

"చిరంజీవి, జయసుధ నాయకా నాయికలుగా నటించే ఫస్ట్ పిక్చరిది," అన్నారు విజయబాపినీడు. ఈయన కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వ బాధ్యతలు వహించే శ్యాంప్రసాద్ ఆర్ట్ పిక్చర్స్ "మగధీరుడు" చిత్రంలో సత్యనారాయణ, రావు గోపాలరావు, నారాయణరావు, నూతన్ ప్రసాద్, నరసింహరాజు, అల్లు రామలింగయ్య, కె.విజయ, రాజ్యలక్ష్మి, పుష్పలత వగైరా తారాగణం. కాశీ విశ్వనాధ్, సత్యమూర్తి సంభాషణలు రాశారు. ఎస్. పి. బాలసుబ్రహ్మణ్యం సంగీతం, లోక్‌సింగ్ ఛాయ, తోటయాదు శిల్పం, కోటేశ్వరరావు సహదర్శకత్వం నిర్వహిస్తున్నారు. "నవంబర్‌కు షూటింగ్ పూర్తవుతుంది." అన్నారు నిర్మాత మాగంటి రవీంద్రనాధ్ చౌదరి.


దాసరి దర్శకత్వంలో మోహన్‌బాబు చిత్రం "ఏడడుగుల బంధం"

"జూలై 15 నుంచి 31 వరకు ఫస్ట్ షెడ్యూల్‌ను పూర్తి చేశాం.

మోహన్‌బాబు మరోమారు విజృంభించే పాత్ర. ఆగస్ట్



"రణరంగం"లో సత్యనారాయణ, స్మిత, చలపతిరావు





"అడవి దొంగ"లో చిరంజీవి, రాధ


15 నుంచి 31 వరకు జరిగే తదుపరి షెడ్యూల్‌తో షూటింగ్ పూర్తవుతుంది." అన్నారు దాసరి నారాయణరావు. ఆయన కథ, స్క్రీన్‌ప్లే, మాటలు దర్శకత్వంలో ఎం. మోహన్‌బాబు నిర్మించే శ్రీ లక్ష్మీ ప్రసన్న పిక్చర్స్ "ఏడడుగుల బంధం" చిత్రంలో జయసుధ, రంగనాథ్, జగ్గయ్య, సత్యనారాయణ రాళ్ళపల్లి, శ్రీలక్ష్మి ఆదిగాగలవారు పాల్గొంటున్నారు ఆత్రేయ, దాసరి గీతాలకు శంకర్ గణేష్ బాణీలు కూర్చారు. కె. ఎస్. మణి ఛాయ, సూర్యకుమార్ శిల్పం, ఆత్మాచరణ్ కూర్పు, సి. ఎ. ఆర్. బాబు సహ దర్శకత్వం, పారేపల్లి నాగేశ్వరరావు సహకార దర్శకత్వం. పి. ప్రకాష్ ప్రొడక్షన్‌తో ఎం. కృష్ణ, ఎ పురుషోత్తం నిర్వహణ బాధ్యతలు వహిస్తున్నారు



"మరి తక్కువ బడ్జెట్‌తో సినిమా తయా-లంటే, మా ఇంట్లో వాళ్ళనే నటీనటులుగా ఎన్నుకోక తప్పదు"

ఉషాకిరణ్ మూవీస్ 7వ చిత్రం "కారు దిద్దిన కాపురం"

"కలతలు రేగిన కుటుంబంలో ఒక కారు ప్రధాన పాత్ర నిర్వహించి, ఆ కుటుంబాన్ని తీర్చి దిద్దే హాస్య ప్రధాన చిత్రం. ఒక ప్రత్యేకమైన మోడల్ కారుతో చిత్రీకరణ జరుగుతూంది. జూలై 11న హైదరాబాద్‌లో షూటింగ్ ప్రారంభించాం. అక్టోబర్‌కు పూర్తవుతుంది," అన్నారు ఉషాకిరణ్ మూవీస్ 7వ చిత్రం "కారు దిద్దిన కాపురం"కు నిర్వహణ బాధ్యతలు వహించే అట్లూరి రామారావు. ప్రముఖ ఛాయాగ్రాహకుడు, మలయాళ చిత్రాల దర్శకుడు ఎ. విన్సెంట్ దర్శకత్వం వహించే తొలి తెలుగు చిత్రమిది. రాజేంద్ర ప్రసాద్, పవిత్ర, రమాప్రభ, శ్రీలక్ష్మి, మమత, వేలు, వీరభద్రరావు, నాగేష్, కె. కె. శర్మ, పొట్టి ప్రసాద్, మాడా పాల్గొంటున్నారు. డి.వి. నరసరాజు కథ, స్క్రీన్‌ప్లే, మాటలు రాశారు. వేటూరి గీతాలకు సత్యం స్వరకర్త. భాస్కరరాజు శిల్పం, హరినారాయణ కూర్పు. శేషు నృత్యాలతో రామోజీ రావు నిర్మాత. □



ఇండియాకి ప్రధాన మంత్రి ఎవరు?
శ్రీ రాజీవ్ గాంధీ
వెరీగుడ్... నాణ్యతకు, గట్టితనానికి మరో పేరు?
నాగార్జున సిమెంట్
ఇంటర్వ్యూ బోర్డు
SATYAMURTY-MAMNC

సీరియల్

శుశ్రుత నర్సింగ్ హోమ్

డాక్టర్ కె. రవీంద్రబాబు

(గత సంచిక తరువాయి)

ఆస్పత్రి ముందంతా కోలాహలం పెరిగిపోయింది. సుగుణను చూడటానికి వచ్చే జనాన్ని అదుపుచేయడం కష్టమై పోయింది.

సుగుణను ఆపరేషన్ టేబిల్‌మీద పడుకోబెట్టి ఆమెకు నరం గుండా పెంటోథాల్ ఎక్కించింది మంజా. సుగుణ నోటిగుండా వచ్చే ధ్వనులు ఆగిపోయి ఆమె క్రమంగా మగతలోకి జారుకుంది. ఆమెకు స్పృహవచ్చే లోపల పొట్టమీద బొడ్డుకిందగా బాండేజి వేయించింది మంజా! ఆపరేషన్ గదిలో మూలగా వున్న బుట్టనుండి కుక్కపిల్ల భౌ! భౌ! అని అరవసాగింది

ఆపరేషన్ థియేటర్ బయట ప్రసాద్ పూనకం వచ్చినట్లు వూగిపోసాగాడు. "అద్దద్దా" "అల్లల్లల్లా" అంటూ అతను అరుస్తుంటే చుట్టూవున్నవాళ్ళు భయభక్తులతో నమస్కరించారు.

"అరేయి! ప్రసాద్‌గాడెక్కడరా!" కేకలు వేసాడు ప్రసాద్.

"నువ్వేగా" అన్నట్లు చూసారు పక్కనున్నవాళ్ళు. అతని తల్లిమాత్రం రెండు చేతులూ జోడించి...

"మా ప్రసాద్ ఏంతప్పు చేసాడు స్వామి!"

"వాడా! క్షమించరాని నేరం చేసాడు! పోయిన జన్మలో వాడు నాగుపాము రూపంలో వుండగా భైరవస్వామి ఆవరణలోని కుక్కను కాటేసాడు. క్షణాలలో గిలగిల తన్నుకు చచ్చింది కుక్క- అప్పుడు శాపం యిచ్చాను. "వచ్చే జన్మలో యీ కుక్కే నీ భార్య కడుపున పుడుతుంది! నీ భార్య కడుపున పుట్టిన కుక్కపిల్లను చూచిన మరుక్షణం నీ తల వేయి వక్కలయి మరణిస్తావు!" అన్నాను!

ఇప్పుడు నా శాపం ఫలించబోయే సమయం ఆసన్నమయింది

సుగుణ పొట్టకోసి చిన్న భైరవమూర్తిని తీసింది డాక్టరమ్మ! ఆ కుక్కపిల్లను చూచిన మరుక్షణం ప్రసాద్ తలబద్దలై చస్తాడు."

చుట్టూ మూగిన జనం అతనికి కొబ్బరికాయలు కొట్టి కర్పూరం వెలిగించారు. కాసేపట్లో ప్రసాద్ స్పృహతప్పి పడిపోయాడు.

కన్సల్టింగ్ రూమ్‌లో కుర్చీ పక్కన చిన్న కుక్కపిల్ల వున్నది భౌ భౌ మని అరుస్తూ అది కుర్చీ చుట్టూ తిరుగుతున్నది. ప్రసాద్ తల్లిని కన్సల్టింగ్ రూమ్‌కు పిలిపించి తలుపులు వేయించింది మంజా.

"అమ్మయ్యా! కష్టపడి ఆపరేషన్ చేసి మీ కోడలు పొట్టలో వున్న చిన్న భైరవమూర్తిని తీసాను. మీ అబ్బాయిని పిలిచి చూపిస్తారా!" అంది మంజా.

కుక్కపిల్ల వంక విపరీతమైన కోపంతోను కసితోనూ చూసింది ప్రసాద్ తల్లి! గది మూలనవున్న బుట్టలో కుక్కపిల్లను వేసుకుని పరుగెత్తుకు వెళ్ళిపోయిందామె!

"ఇక జన్మలో యీమె భైరవమూర్తి మందిరానికి వెళ్ళదు" అనుకుంటూ పొట్ట చేతుల్లో పట్టుకుని నవ్వుతున్న సరోజను వారించింది మంజా.

అరగంట సేపట్లో తిరిగి వచ్చింది ప్రసాద్ తల్లి కోడలు మంచం చుట్టూ జేరినవాళ్ళను కసరి వెళ్ళగొట్టి వేసింది. సుగుణకు స్పృహ వచ్చేసరికి ఆగది దగ్గర ఎవరూ లేరు!

అత్త కోడలుకు ఏమి చెప్పిందో ఏమో ఇక ఆ తర్వాత సుగుణ నోటి నుండి ఏవిధమైన శబ్దాలూ రాలేదు. ప్రసాద్ మంజాకు మరిమరి ధన్యవాదాలు తెల్పి వెళ్ళాడు.

* * * * * *

మెడిసిన్ ప్రొఫెసర్ రామారావుగారు నర్సింగ్ హోమ్‌కు వచ్చారు ఆయనను చూడగానే లేచి ఎదురు వెళ్ళింది మంజా.

"డాక్టరు రవిని చూద్దామని బయల్దేరాను! ఇంతలో ఎవరో డాక్టరు రఘు ఇక్కడ ఎడ్మిట్ అయివున్నాడని చెప్పారు. ఒకసారి అతన్ని కూడా చూసి వెళదాం అని ఇటు వచ్చాను" అన్నాడాయన మంజాతో.

డాక్టరు రఘును చూచివచ్చి కన్సల్టింగ్ రూమ్‌లో కూర్చుంటూ-

"ఫరవాలేదు! ఇతను బతుకుతాడు! కాని ఆ లిల్లీ పరిస్థితి భయంకరంగా వున్నది!" అన్నాడు.

"ఏమిటి సార్! ఆమెకేమి! కోటీశ్వరుడిని పెండ్లాడింది! అష్టైశ్వర్యాలతో తులతూగుతూ రఘును మర్చిపోయింది"

"లేదు మంజా! ఈ రోజు లిల్లీకంటే దురదృష్టవంతురాలు మరొకరుండరు తమాషా ఏమంటే లిల్లీ అంటే ఇప్పుడెవరకూ సానుభూతి లేదు!"

"ఏమయింది సార్?"

'లిల్లీకి మొదటినుండి అందగత్తెననే గర్వం, అహం ఎక్కువ. తన రూపాన్ని చూచుకొని తనే వ్యామోహపడిపోయే నార్సిస్టిక్ మెంటాలిటీ ఆమెది!

తన చుట్టూ ఎవరో ఒకరు తిరుగుతుంటే ఆమె అహం తృప్తిపడేది!

రఘును కూడా అందుకే కొన్నాళ్ళుగా వెంట తిప్పుకుంది! కోటీశ్వరుడు

జరిగినకథ–11: రచయిత, సర్జన్ అయిన రవితో రచయిత్రి, లెక్చరర్ అయిన ఇందువదనకు హైదరాబాద్‌లో పరిచయం అయ్యింది. ఇందువదన ఆప్తమిత్రుడు చంద్రహాస్ గుంటూరులోని రవిగారి శుశ్రుత నర్సింగ్ హోమ్‌లో చేరాడని తెలిసి అతనిని చూడటానికి గుంటూరు వస్తుంది ఇందువదన. రవి ఇంట్లో దిగుతుంది. ఆమెను చూసిన చంద్ర ధైర్యం తెచ్చుకుంటాడు. చంద్ర, రాకేష్ ఇందువదన పేరు కలవరించడం విన్న రవి మనసు కల్లోలం చెందుతుంది. చంద్రహాస్‌కి అల్సర్ ఆపరేషన్ జరిగింది. రవికి మేనకోడలు గీతను పెళ్ళి చేసుకోవడం ఇష్టం లేదు. అమెరికా నుండి వచ్చిన తన క్లాసుమేటు మంజా ఇందుకి పెద్దమ్మ కూతురని తెలుసుకుంటాడు రవి. ఇందుపై అభిమానం పెరిగింది. రవి అమ్మమ్మ పక్షవాతం వచ్చి పడిపోయింది. రవి స్నేహితుడు రఘు లిల్లీతో తన ప్రేమ విఫలం కావడంతో నిద్ర మాత్రలు మింగాడు. మంజా, రవి సన్నిహితంగా ఉండటం చూచిన ఇందు మనసు వ్యాకులం చెందుతుంది. రవికి జ్వరం రావడంతో రవి నర్సింగ్‌హోమ్‌లోని పేషంట్లని మంజా చూసుకోవాల్సి వచ్చింది. రవి జ్వర తీవ్రత చూస్తే మంజాకి భయం వేసింది. మెడిసిన్ ప్రొఫెసర్ రామారావు గారికి ఒకసారి వచ్చి రవిని చూసి పొమ్మని ఫోన్ చేసింది.రవి పరిస్థితి మెరుగవలేదు.



అద్దంలో అదే పనిగా తన రూపం చూసి మురిసిపోతూ వుండే లిల్లీని మూడు రాత్రులు సహించగలిగాడు. ఆ మూడు రాత్రులూ అతను జాగారం చేసాడు! అంతే! ఎంత లాలించినా దరిచేరని లిల్లీని చూచి మండిపోతూ-

"నీ ముఖం చూసి మోసపోయాను! ఇకముందు ఎవరినీ మోసం చేయకుండా వుండటానికి తగిన శాస్తి ఇదే" అంటూ ఏసిడ్ లిల్లీ ముఖాన చల్లాడు!

ముఖం కాలి, మాడిపోయి భయంకరంగా తయారైన లిల్లీని ఆస్పత్రిలో చేర్చారు.

బాధతో బొబ్బలుపెట్టి ఏడుస్తున్నది ఏ సుందర రూపాన్ని అద్దంలో చూసుకుంటూ అమితానందాన్ని పొందిందో ఆ రూపం శాశ్వతంగా రూపుమాసిపోయిందని తెలుసుకున్న క్షణం లిల్లీ గుండె పగిలిపోయింది!

నిన్నటి వరకూ అందరూ తన వంక మరి మరి చూసేవారు! ఆగి నిలబడి మరి తన సౌందర్యాన్ని చూస్తుండేవారు యువకులు!

వికృతాకారమై పోయిన తన రూపాన్ని చూచి అసహ్యించుకుంటారికనుంచి!

శివరావు బంధువులకు ఆపరేషన్ చేయించాడు ఆ సందర్భంలో అతనికి- లిల్లీకి పరిచయం అయింది! లిల్లీ అందం అతన్ని ఆకర్షిస్తే అంతులేని అతని సంపద ఆమెను ప్రలోభపెట్టింది రఘు మత్తు బిళ్ళలు మింగిన రోజే వాళ్ళు వివాహం చేసుకున్నారు.

లిల్లీ శివరావు డబ్బును చూసి అతన్ని పెండ్లాడింది గాని అతని రూపాన్ని చూసి ప్రేమించి పెండ్లాడలేదు!

భార్య ఎంత అందగత్తె అయినా భర్తను గజం దూరంలో వుంచుతుంటే ఏ భర్త అయినా ఎంత కాలం సహిస్తాడు? ఐశ్వర్యమదాంధకారుడైన శివరావు మూడురోజులకంటే సహించలేకపోయాడు!

పగలంతా కనిపించినవాడితో నవ్వుతూ మాట్లాడుతూ రాత్రి అయేసరికి

శుశ్రుత నర్సింగ్‌హోమ్

'అదుగో లిల్లీ వస్తుందని తెలియగానే ఎటువాళ్ళటు తప్పుకుంటారు' అని అరుస్తూ కుమిలి కునారిలి పోతున్నది

రఘును ఆమె తిరస్కరించిన తీరు గుర్తొచ్చి అతను చావుబతుకుల మధ్య వున్నాడన్న విషయం విని ఆస్పత్రిలో ఎవరకూ ఆమె అంటే సానుభూతి కూడా లేకుండా పోయింది!"

"లిల్లీ బతుకుతుందంటారా?"

"ఏమోనమ్మా! ఒకవేళ బ్రతికినా ఆమె ముఖం చాలా వికృతంగా మారిపోతుంది!"

"సార్! డాక్టర్ రవికి నిన్న ఫిట్ వచ్చింది. కాని ఆ తర్వాత ఇప్పటివరకూ ఫిట్ రాలేదు! జ్వరం ఏమాత్రం తగ్గుముఖం పట్టలేదు' మీకు ఫోన్ చేస్తే అందరూ వింటారని చెప్పలేదు!"

"అలాగా! పదమ్మా వెళ్ళి చూద్దాం! డాక్టర్ రవి ఎంతో ఆరోగ్యవంతుడు' నర్సింగ్‌హోమ్‌లో రాత్రింబవళ్ళు పనిచేస్తూ తీరిక సమయాలలో రచనలు చేస్తుండేవాడు. అతను అనారోగ్యం అంటే ఏమిటో ఎరుగడు! ఇప్పుడు వొక్కసారే అతనికి ఇలా ప్రళయంగా జబ్బుజేసింది!"

డాక్టర్ రామారావుగారి కారులో మంజు, రామారావుగారు రవివాళ్ళింటికి వెళ్ళారు.

సావిత్రమ్మగారిని చూచి ఆ తర్వాత డాక్టర్ రవి రూమ్‌లోకి వెళ్ళారిద్దరూ.

మంచంమీద మగతగా పడుకున్న రవిని చూస్తూ కూర్చుని వుంది మల్లిక

టెంపరేచర్ నూట మూడు డిగ్రీలున్నది. అతన్ని పరీక్ష చేసాక-

"ఈ వైరల్ ఇన్‌ఫెక్షన్స్‌కు మందులు పనిచేయవు! జ్వరం ఎక్కువయినప్పుడు పారాసెటమాల్ వాడుతుండు బాధా నివారణకు మందులు వాడటం తప్ప మనం చేయగలిగిందేమి లేదు!

తెరలు మరలా రాలేదు గనుక వ్యాధి తిరోగమనం పట్టిందేమో అనిపిస్తున్నది" అన్నాడు డాక్టర్ రామారావు.

"అలాగే సార్! మనం చేయగల్గిందంతా చేద్దాం!" అన్నది మంజు.

"అవసరమైనప్పుడు రవి నర్సింగ్‌హోమ్ చూస్తుండేవాడు రఘు. ఇప్పుడతను కూడా ప్రమాద స్థితిలో నర్సింగ్‌హోమ్‌లో జేరివున్నాడు.

శెలవలకని ఇండియా వచ్చిన నీకు పనిభారం ఎక్కువయింది!"

"ఫరవాలేదు సార్! రవి, రఘు నా క్లాస్‌మేట్స్ స్నేహితులు! వాళ్ళకు కష్ట సమయంలో వుపయోగపడుతున్నాననుకుంటే నాకు ఎంతో తృప్తిగా వుంది సార్!"

"రేపు వొకసారి వస్తానమ్మా! అవసరమైతే ఫోన్ చేయి" అంటూ వెళ్ళాడు డాక్టర్ రామారావు.

ఆయన వెళ్ళిపోయాక మంజు మల్లికతో "రాత్రంతా నిద్రపోలేదు! కాసేపు వెళ్ళి పడుకో మల్లికా నువ్వు నిద్ర లేచేదాకా నేను ఇక్కడ కూర్చుని వుంటాను" అంది.

మంజు మరీ మరీ బలవంతం చేసిన మీదట వెళ్ళి పడుకుంది మల్లిక.

రవికి కొంచెం కాఫీ తాగిద్దాం అని కాఫీ తేవటానికి లోపలకు వెళ్ళి గ్లాసుతో వస్తుంటే ఎడమ చేయి వూపుతూ సైగతో పిలిచింది సావిత్రమ్మగారు.

దగ్గరకు వెళ్ళి మంచం మీద కూర్చుంది మంజు. ఎడమ చేతితో ఆమె వళ్ళు నవరిస్తూ కళ్ళ వెంట నీళ్ళు పెట్టుకుంది సావిత్రమ్మ. బహుశ ఆమె డాక్టర్ రామారావు మాటలు విని వున్నదేమో అనే సందేహం వచ్చి-

"ఏమి పరవాలేదు మీకు' త్వరలో నయమవుతుందని చెప్పారు" అంది మంజు.

నా సంగతి కాదు' రవికి నయమవుతుందా?" అన్నట్లు చేయి వూపింది.

"రవికి విష జ్వరం వచ్చింది. రెండు మూడు రోజులలో నయమవుతుంది" అని సమాధానం చెప్పింది మంజు

"నువ్వు ఎక్కడకూ వెళ్ళకు. ఇక్కడే వుండు" అన్నట్లు సైగ చేసింది సావిత్రమ్మ.

"అలాగే నండీ" అంటూ కాఫీ గ్లాసు తీసుకుని రవి గదిలోకి వెళ్ళింది మంజు. మెడ కింద శుభ్రమైన టవల్ వేసి వొకోస్పూన్ కాఫీ అతని గొంతులో పోయసాగింది. రెండు నిముషాలలో గ్లాసు కాఫీ తాగాడు రవి. పొల మారలేదు!

"ఫరవాలేదు! రవికి జబ్బు తగ్గు ముఖం పట్టే సూచనలు వున్నాయి" అనుకుంటూ మంచం పక్కన కుర్చీలో కూర్చుని తల మంచం మీద పెట్టుకుని కాసేపు నిద్రపోయింది మంజు.

గోడ గడియారం అయిదు కొడుతుండగా వులికిపడి లేచింది మంజు. కాఫీ తాగి హడావిడిగా నర్సింగ్‌హోమ్‌కు వెళ్ళింది! నర్సింగ్‌హోమ్ ఆవరణ ఎంతో ప్రశాంతంగా వున్నది. డాక్టరు రఘు పరిస్థితి బాగా మెరుగయింది. అతను బాహ్య స్పృహలోకి వస్తున్న సూచనలు కనపడ్డాయి. గదిలో ఏ మాత్రం శబ్దం అయినా ముఖం చిట్లిస్తున్నాడు చేతులు కాళ్ళూ కదిలిస్తున్నాడు!

సుగుణ గది దగ్గర అంతా ప్రశాంతంగా వున్నది. సుగుణ అత్త ఏమి చెప్పిందో ఏమో ఆమె మంజును చూడగానే...

"డాక్టరుగారూ! మాకు ఇంటి దగ్గర చాలా ఇబ్బందిగా వున్నది! మీరు శెలవిస్తే వెళ్ళి మళ్ళీ కుట్లు తీయించుకునే సమయానికి వస్తాను!ఏమంటారు?" అంది.

"అలాగేనమ్మా! సరిగా ఎనిమిదో రోజున నువ్వు వచ్చావంటే కుట్లు తీస్తాను" అంది మంజు.

మంజుకు మరీ మరీ నమస్కారం చేసి వెళ్ళారు సుగుణ, ఆమె అత్త. వాళ్ళటు వెళ్ళగానే పకాలున నవ్వుతూ సరోజ చెప్పుకొచ్చింది.

"మీరటు వెళ్ళగానే సుగుణ అత్తగారు అక్కడ జేరిన వాళ్ళందరనూ కసిరి కొట్టింది చోద్యం చూద్దామని గుమిగూడిన వాళ్ళందరనూ తిట్టి శాపనార్థాలు పెట్టింది.

మా బాధల్లో మేముంటే మీ గోల ఏమిటమ్మా! పొండి' దేముడు దయ తప్పి మేమేడుస్తుంటే మధ్య మీ సందడి ఏమిటి?" అంటూ గది దగ్గరకు వచ్చిన వాళ్ళను వెంటబడి తరిమింది.


"కాలభైరవుడు ఏడి?" అంటూ వచ్చిన వాళ్ళ మీద కాట్లకుక్కలా విరుచుకు పడింది. దాంతో భయం పుట్టి ఎటు వాళ్ళటు చెల్లా చెదురైపోయారు.

"ముసలిదానికి కాలభైరవుడు పూనాడు" అనుకుంటూ ఎటువాళ్ళటు పోయారు. దాంతో నర్సింగ్‌హోమ్ అంతా ప్రశాంతమై పోయింది. ఆవరణలో ఎక్కడ చీమ చిటుక్కుమన్నా ముసలమ్మ పరిగెత్తుకు వెళ్ళి అరచి కేకలు పెట్టింది' దాంతో ఎవరూ ఈ ప్రాంతాలకు రావటానికి సాహసం చేయలేకపోయారు."

సరోజ మాటలకు మంజుకు కూడా నవ్వు వచ్చింది. ప్రసాద్ వచ్చి రెండు చేతులు జోడించి నమస్కరిస్తూ...

"అమ్మా! నీ దయవల్ల సుగుణకు, అమ్మకూ పట్టిన జాఢ్యం వదిలి పోయింది. లేకపోతే జీవితాంతం కుక్క అరుపులు వింటూ నరకయాతన అనుభవించాల్సి వచ్చేది" అంటూ మరీ మరీ కృతజ్ఞతలు తెలుపుకుని వెళ్ళాడు.

చంద్ర ఆరోగ్య పరిస్థితి చాలా బాగా వుండటంతో అతనికి అన్నం పెట్టమని




జుట్టుకు సిల్క్‌వంటి మృదుత్వము నిచ్చుటకు నైసర్గిక ఉపాయము...



శుద్ధమైన షికాయిలోని సహజ లాభకర గుణములు స్వస్తిక్ షికాకాయ్ సబ్బులో నింపబడినవి. వాడడానికి అనువైనది. లిక్విడ్ షాంపూ కంటే ఎంతో పొదుపైనది.



దీని పుష్కలమైన, మృదువైన నురగ మీ జుట్టును మెత్తగా, పూర్తిగా శుభ్రపరుస్తుంది.
మీ జుట్టును ఆరోగ్యంగా, నిగనిగలాడేలా వుంచుతుంది. తాజా సువాసన నింపి పట్టువంటి మృదుత్వాన్ని ఒసగుతుంది.



స్వస్తిక్
షీకాకాయ్ సబ్బు

ఇందులో షీకాయి కలిసి వుంది. భారత స్త్రీల అందమైన జుట్టుకు పారంపర్యమైన రహస్యము.

shilpi dm 25/79 tel

శుశ్రుత నర్సింగ్‌హోమ్

చెప్పింది మంజు. రాకేష్ నిర్లిప్తంగా పడుకుని వున్నాడు. అతన్ని చూడగానే అతని తల్లి సుందరమ్మ చెప్పి వెళ్ళిన విషయాలు గుర్తొచ్చాయి మంజుకు. "ఇందు మనసులో ఏముందో కనుక్కోవాలి" అనుకుంటూ కదలి వెళ్ళింది మంజు. కన్సల్టింగ్ రూమ్‌కు వెళ్ళగానే ఓపి క్యూ మొదలయింది. కొండవీటి చాంతాడులా తరుగని క్యూ అయేసరికి రాత్రి తొమ్మిదయింది' ఇంటికి వెళ్ళి భోంచేసి వచ్చి రవి దగ్గర కూర్చుంది. కాసేపు నిద్రపొమ్మన్నా పోకుండా అక్కడే కూర్చుంది మల్లిక.

సరోజ, ఆయా వచ్చారు డాక్టరు రవిని చూడటానికి'

"ఏమిటి సరోజా?" అని మంజు అడిగితే....

"ఏం లేదమ్మా' నర్సింగ్ హోమ్‌లో పని పూర్తి చేసుకుని డాక్టరుగారిని చూచి వెళ్దామని వచ్చాం'' అంది

"వీరయ్య ఏం గొడవ పెట్టటం లేదా?"

"లేదమ్మా! పొద్దున బస్సులో యింటిక వెళ్ళిపోయాడు. విడాకుల కాగితం పంపుతాను సంతకం పెట్టమని కబురు చేసాడు' ఇందాక అలా అని చెప్ప వెళ్ళాడు వాళ్ళ పాలేరు! సరేఅన్నా!"

"ఇన్నాళ్ళు మీరు పెద్దపులి అనుకున్నారు' వాడు వట్టి కాగితం పులి అని అర్థం అయిందా?"

"ఇంక వాడు గుంటూరు చాయలకు రాకపోవచ్చు! మిమ్మల్ని తలుచుకుంటేనే వాడూ, సుబ్బులూ భయపడి చస్తున్నారని మా తమ్ముడన్నాడు!"

"పోనీ! అదయినా మంచిదే" సరోజ, ఆయా సావిత్రమ్మ గారిని కూడా చూచి వెళ్ళారు.

* * * * *

ఉదయం అయిదింటికే మెలుకువ వచ్చింది మంజుకు! రవి గదిలో సోఫాలో నే నిద్ర పోయిందేమో వళ్ళంతా బిగుసుకు పోయింది. అప్పటికే మల్లిక రవి మంచం పక్కన కుర్చీలో కూర్చుని వుంది. "ఈ అమ్మాయికి ఎంత ఓపిక! నాకంటే ముందు లేచింది!" అనుకుంటూ-

"ఎప్పుడు నిద్ర పోయానో గుర్తు లేదు! మొద్దు నిద్ర పట్టింది! నువ్వెప్పుడు లేచావు మల్లికా?"

సిగ్గుతో తల దించుకుంది మల్లిక'ఈ అమ్మాయి అసలు నిద్రపోలేదు కాబోలు' అనుకుంటుంటే మంజుకు ఆశ్చర్యం కలిగింది. "కొంపతీసి ఈ అమ్మాయి నాలాగే...." అనుకుంటుంటే కొంచెం సిగ్గు, అసూయ కలిగింది.

పాపం' వివాహం పేరుతో మల్లికను ఎలుగ్గొడ్డు లాంటి వీరయ్య కబంధ హస్తాలలోకి నెట్టారు. అదృష్టవశాత్తు మల్లికకు ఘోర నరక సదృశమైన జీవితం నుండి విముక్తి లభించబోతున్నది! కన్నె మనసులో కోరికలుండడం సహజం! ప్రాణదాత అయిన రవి చావుబతుకుల మీద వుంటే అతనికి శక్తిమేరా సేవ చేయాలనుకోవడంలో అసహజమేమి లేదుగాని మల్లిక మనసులో రవిమీద మోజు పడింది అనుకుంటుంటే మంజు మనసు గిలగిలలాడింది.

రవి టెంపరేచర్ చూసింది మంజు. నూట ఒక్క డిగ్రీలుంది! అంటే నిన్నటి మీద జ్వరం తగ్గింది నిన్న బిగుసుకు పోయినట్లు వున్న చేతులూ కాళ్ళూ కొంచెం వదులయినట్లు వున్నాయి ఉచ్ఛ్వాస నిశ్వాసాల తీరు తెన్నులు మామూలు పద్ధతిలోకి వస్తున్న సూచనలు అగుపడ్డాయి. హాలులోకి వచ్చిన మంజువంక పత్తిత్తులంత కళ్ళతో చూస్తూ "ఏమ్మా మంజూ రవికెలావుంది?' అంది సావిత్రమ్మగారు ఆమె మాటలు స్ఫుటంగా వున్నాయి'

"అరె' ఈమెకు పెరాలిసిస్ తగ్గిపోయినట్లుందే" అనుకుంటూ-

"జ్వరం తగ్గిందండి' కొంచెం నీరసంగా వున్నాడు అంతకంటే విశేషం లేదు!" అంది మంజు.

"ఏమిటో ఒక్కసారే నేనూ వాడూ పడకేసాం' ఇదివరకెప్పుడూ వాడికి గాని నాకుగాని అనారోగ్యం చెయ్యలేదు! నిన్ను, భూదేవిని చాలా శ్రమపెట్టాం" 'ధోరణిగా చెప్పుకు పోతున్న సావిత్రమ్మ వంక ఆశ్చర్యంగా చూసింది మంజు

ఆమె అంత త్వరగా కోలుకుంటుందని అనుకోలేదు మంజు దగ్గరకు వెళ్ళి చేయి ఆసరా యిస్తే లేచి కూర్చుంది సావిత్రమ్మ.

మంజు తల నిమురుతూ "మంజూ! నువ్వు రాత్రి పగలు అని లేకుండా ఇటు ఇల్లూ అటు నర్సింగ్ హోమ్ కనిపెట్టి వుండటం చూస్తే నాకు ఎంతో ముచ్చట వేసింది.

ఇన్నాళ్ళూ నామనసులో ఒక అభిప్రాయం వుండేది' కాని ఇప్పుడు నామనసులో ఆ అభిప్రాయం లేదు!"

"మీరు ఆట్టే మాట్లాడకూడదు' విశ్రాంతిగా వుండండి" అంది మంజు.

"గీత ఇంకా నిద్ర లేవలేదు! లేచినా ఆమెకు ఇంట్లో పని చూసుకోగల నేర్పులేదు!


గారాబం వల్ల నేను ఆమె చేత ఏ పనీ చేయనిచ్చేదాన్ని గాదు' తల్లిలేని పిల్ల అనే ఆలోచన వల్ల ఆమెను ఎంతో మురిపెంగా చూసుకున్నానుగాని నా తరువాత యీ యింటిని, రవిని చూచుకునే విధంగా ఆమెకు తర్ఫీదు ఇవ్వలేదు!"


"ఈడు వచ్చిన ఆడపిల్లలు ఇంటి పనులు ఎన్నాళ్ళలో నేర్చుకుంటారు?" అంది మంజు.

"లేదు మంజూ ! గీతకు యీ ఇంటిని సమర్థించగల నేర్పు లేదు! నాకు, రవికి ఒక్కసారే జబ్బు రావడంతో ఆ విషయం నాకు బోధపడింది

రవి మంచం మీద నుండి లేవకపోయినా నువ్వు నర్సింగ్‌హోమ్ చక్కగా నడుపగలిగావు! ఇటు ఇంట్లోనూ ఏ ఇబ్బంది లేకుండా చూసావు."

"ఇప్పుడా మాటలన్నీ ఎందుకండి' మీరు విశ్రాంతి తీసుకోండి." అంటున్న మంజును వారిస్తూ "అదిగో ఇందూ వస్తుంది' రామ్మా ఇందు రా' నువ్వు మా





ధర్మ పథం



గురుకార్య దీక్ష

గురు భక్తి గల శిష్యులు విద్యాభ్యాసం చేస్తూనే గురువులు చెప్పిన పనులు చేస్తూ వారికి తృప్తిని కలిగిస్తూ ఉంటారు. సాధారణంగా గురువులు ఏ పనినీ చెప్పరు. కాని గురు పత్నులు మాత్రం ఏవో పనులు చెప్తూ ఉండడం పరిపాటే. వారు చెప్పిన పనులను శిష్యులు ఎన్ని శ్రమలనైనా పడి పట్టుదలతో సాధిస్తారు. దీనికి ఉదాహరణగా ఉదంకుని వృత్తాంతాన్ని తీసుకోవచ్చు.

ఉదంకుడు పైలమహాముని శిష్యుడు. గొప్ప గురుభక్తి, వినయ విధేయతలూ, పట్టుదలా కలవాడు. ఆ మహాముని భార్యకు పౌష్యమహారాజు దేవి దగ్గర ఉన్న కుండలాలను ధరించాలనే కోరిక కలిగింది. రాజపత్ని మహాపతివ్రత. రాజుగారి మాటకు అడ్డు చెప్పదు. పౌష్యుణ్ణి ప్రార్థిస్తే, ఆయన తప్పక ఆ కుండలాలను ఇప్పించగలడు. ఈ సంగతి గ్రహించి పైలుని భార్య ఆ కుండలాలు తీసుకు రమ్మని ఉదంకునికి చెప్పింది. కొన్ని రోజులు గడువు కూడా ఇచ్చింది. శీఘ్రకాలంలోనే తీసుకు వస్తానని చెప్పి అతడు బయలు దేరాడు. అతడు ఒంటరిగా ధైర్యంతో అడవిదారిని పోతూ ఉండగా, అతని గురుభక్తికీ, దీక్షకు ఇంద్రుడికి చాలా సంతోషం కలిగింది. తక్షకుడి వల్ల, అతడు తెచ్చే కుండలాలు అపహరించబడే ప్రమాదం కూడా ఇంద్రుడు గ్రహించాడు. అతడు ఐరావతాన్ని పెద్ద వృషభంగా మార్చి, తాను దివ్య పురుషుడుగా మారి దానిపై కూర్చుండి ఉదంకునికి ఎదురుపడి "నాయనా! నీకు మేలు కలుగుతుంది. దీని గోమయాన్ని తిని మరీ వెళ్ళు" అన్నాడు. ఉదంకుడు అతడు చెప్పినట్లే చేసి, రాజసన్నిధికి వెళ్ళి, ఆయనను దీవించి, తాను వచ్చిన పనిని చెప్పాడు. పౌష్యుడు "అంతఃపురానికి వెళ్ళి తన మాటగా దేవికి చెప్పి కుండలాలు తీసుకుని వెళ్ళు" అన్నాడు. అంతఃపురంలో అతనికి రాజపత్ని కానరాలేదు. ఆ శుచిగా ఉన్న వారికి ఆమె కనబడదు. ఈ విషయం ఉదంకునికి తెలిసింది. తాను గోమయ భక్షణ చేసి అశుచి అయినాడు. అతడు వెంటనే కాళ్ళు కడుగుకొని ముఖప్రక్షాళన చేసి తూర్పు దిక్కుగా ఆచమనం చేసి, తిరిగి అంతఃపురానికి వెళ్ళగా, ఆమె కనబడింది. తాను వచ్చిన పని చెప్పగా, ఆమె సంతోషంతో కుండలాలిస్తూ 'తక్షకుడు వీటిని అపహరించకుండా చూచుకో. జాగ్రత్త!" అని హెచ్చరించి పంపింది. ఉదంకుడు, దారిలో ఒక కొలను తీరాన ఆ కుండలాలుంచి, ఆచమనం చేయుటకు కొలనిగట్టు దిగే సరికి, వెనక నుండి వస్తున్న తక్షకుడు ఆ కుండలాలు తీసుకుని పాతాళానికి పారిపోయాడు. ఉదంకుడు వాని వెంటనే వెళ్ళాడు. అతడు భక్షించిన గోమయం అమృత మగుటవల్ల, ఆతనికి సర్పాల వల్ల అపాయం కలగలేదు.

తన కుండలాలు ఇప్పించ వలెనని నాగరాజులనూ, ఇమ్మని తక్షకుని ఎంత ప్రార్థించినా ప్రయోజనం లేకపోయింది. అప్పుడు అగ్నిదేవుని గుర్రంగా చేసికొని వచ్చిన వెనుకటి దివ్యపురుషుడు, గుర్రం చెవిలో ఊదవలెనని ఉదంకునితో చెప్పగా, అతడట్లే చేశాడు. ఆ చెవి నుండి అగ్నిజ్వాలలు బయలు దేరి పాతాళం ఆక్రమించాయి. నాగులు భయకంపితులైనారు. తక్షకుడు ఉదంకునికి కుండలాలు ఇచ్చి వేశాడు. దివ్యపురుషుడుగా ఉన్న ఇంద్రుడు ఉదంకుణ్ణి గుర్రంపై వెళ్ళితే వెంటనే పైలాశ్రమం చేరగలవని చెప్పెను. ఉదంకుడు తగిన సమయానికే అక్కడికి వెళ్ళి గురుపత్నికి కుండలాలు సమర్పించాడు. ఆలస్యానికి కారణం గురువునకు వివరంగా చెప్పి, అతని ప్రశంసను అందుకొన్నాడు.

—బులుసు వేంకట రమణయ్య.

యింటికి వచ్చిన మొదటి రోజునే నాకు ఒక ఆలోచన కలిగింది' ఈ అమ్మాయి అయితే ఈడూ జోడూ బాగుంటుంది. లక్ష్మిలా నట్టింట్లో తిరుగుతుంటే చాలు అనుకున్నాను. కాని అంతలోనే గీత గుర్తొచ్చింది! ఎలాగైనా గీతను వాడికిచ్చి పెళ్ళి చేస్తే నా బాధ్యత తీరిపోతుంది అని ఇన్నాళ్ళు అనుకుంటూ వుండడం గుర్తొచ్చింది'

రక్తపాశం వివేకాన్ని జయించింది' ఆ తర్వాత మంజు వచ్చింది. మంజూ! నువ్వూ ఇందూ అప్పచెళ్ళెళ్ళ పిల్లలనీ తెలిసింది' కష్ట సమయంలో మంజు ఇల్లూ, నర్సింగ్‌హోమ్ చక్కదిద్దుకు రావడం చూసాక నాకు ఇందుకంటే రవికి మంజు అన్నివిధాల సరిఅయిన జోడి అనిపించింది!

నన్ను క్షమించు ఇందూ! అయినా మంజు పరాయిది కాదు! నీ అక్కయ్య!

నాకు కాస్త ఓపిక రాగానే ముందు గీత పెళ్ళి జరిపిస్తాను! మంచి కట్నం ఇచ్చి అయిన ఇంట్లో గీతను ఇస్తే ఆమె సుఖపడుతుంది ఇటు రవికి జోడి అయిన మంజుతో వాడి వివాహం జరిపితే వాడూ సుఖపడతాడు."

"ఏమిటత్తయ్యా! ఇప్పుడా మాటలన్నీ ఎందుకు? ముందు నీ ఆరోగ్యం బాగుపడనీయి! తర్వాత తీరికగా మాట్లాడుకుందాము" అంటూ లోపల నుండి భూదేవి వచ్చింది. ఆమె పైకలా అన్నది గాని మనసులోని సంతోషం దాచుకోలేక చిరునవ్వు ముఖంపై మెరసింది. సావిత్రమ్మగారిని, పెద్దమ్మను, మంజు అక్క ముఖంపై వెలిగే సంతోషతరంగాలనూ చూసాక ఇందు మనసులో పొంగిపొరలే భావావేశాలను బలవంతాన అణచుకుంటూ నెమ్మదిగా అవతలకు వెళ్ళిపోయింది.

నర్సింగ్‌హోమ్ వైపుగా నడుస్తుంటే ఇందు కళ్ళ నుండి ఆపుకోలేకుండా కన్నీరు కారసాగింది!

(ఇంకా ఉంది)



వధూవరుల సమాచారము వుచితంగా
ప్రతి బుధవారం ప్రకటిస్తాము.
సమాచారం పంపేవారు
ఈ దిగువ నిబంధనలు పాటించాలి.

★ వధువు / వరునికి సంబంధించిన వివరాలు సమగ్రంగా, అయితే 150 అక్షరాలకు మించనట్లుగా తెలుగులోనే స్పష్టంగా వ్రాసి పంపాలి.

★ వధువు / వరుని తల్లిదండ్రులు, సంరక్షకులు తాము యిచ్చే సమాచారము వాస్తవమని, ఎవరిని కించపర్చే విషయము అందులో లేదని హామీ ఇవ్వాలి.

★ సమాచారం పంపేవారి పేర్లు వగైరా రహస్యంగానే వుంచబడతాయి. ప్రతి ప్రకటనకు ఒక బాక్సు నెంబరు కేటాయించి, వచ్చిన జవాబులు వుచితంగానే వాటికి సంబంధించినవారికి నెం రోజులలోపు పంపడం జరుగుతుంది.

★ ఈ శీర్షికను కుల మత వర్గ భేదాలు లేకుండా అందరూ వుపయోగించుకోవచ్చును.

★ అందిన సమాచారము ప్రతి బుధవారం అవి అందిన వరుస క్రమంలో ప్రకటించబడుతుంది. వీటిని తిప్పి పంపే ప్రసక్తి లేదు. కావున స్వంత అడ్రసు గల కవర్లు, లేదా స్టాంపులు జతపర్చకూడదు.

★ ప్రకటనలు ఏవైనా అనర్హమైనదిగా తోచినపుడు వాటిని వెయ్యకుండా ఆపుచేసే హక్కు పత్రికకు వుంటుంది.

★ ఇతర విధములైన ఉత్తరప్రత్యుత్తరములకు అవకాశం లేదు. ఫోటోలు పంపకూడదు.

★ సమాచారము పంపేవారు ఈ దిగువ కూపను పూర్తిచేసి, స్థానిక ఏజెంటుచే సంతకం చేయించి పంపాలి. కూపను జతపర్చనియెడల పరిశీలించబడవు.

★ కళ్యాణవేదిక శీర్షికద్వారా సంబంధం కుదిరి వివాహం జరిగిన వధూవరుల ఫోటోలు ఉచితంగా ఆంధ్రపత్రికలో ప్రకటించగలము. మీరు వేసిన ప్రకటన పడినది తెలియచేస్తూ ఫోటోలు జతపర్చి "కళ్యాణ వేదిక ఫోటో ప్రచురణార్థం" అని వ్రాసి పంపవలెను.


కళ్యాణవేదిక ఉచిత సమాచార కూపను

పేరు... ... ...

చిరునామా ... ...

... ...పిన్‌కోడ్... ... ...

స్థానిక ఆంధ్రపత్రిక ఏజెంటుసంతకం.....................



యస్. బి. యస్ – మెహబూబ్‌నగర్

మా నాన్నగారి వయసు 60 సంవత్సరాలు. ఒక నెల క్రిందట ఆయనకి ఉరఃపంజరము క్రిందివైపు కుడి భాగములో నుండి 700 సిసి నీరు తీశారు. ఆ తర్వాత కోలుకున్నారు. కానీ మొదట వున్నంత చలాకీగా లేరు. కాళ్ళు వీక్‌గా వున్నాయి. యిప్పుడేమైనా అపాయమా?

★ మీ నాన్న గారికి ప్లూరల్ ఎఫ్యూషన్ వచ్చి ఉంటుంది. అంటే ఊపిరి తిత్తులపై పొరలలో నీరు వంటి ద్రవం చేరిందని అర్థం.

సాధారణంగా ఇలా క్షయరోగం వల్ల ఏర్పడుతుంది. అరుదుగా కేన్సర్ వల్ల కూడా ఇలా నీరు చేరవచ్చును.

రోగ మూల కారణానికి చికిత్స చేయించటం అవసరం. క్షయ రోగానికి కనీసం 18 నెలల చికిత్స అవసరం.

వి. వి. యస్. – కావలి

మనిషి చనిపోయిన తర్వాత మూత్ర పిండములను దానం చేయుటకు వీలుకలదా? ఆ విధానమును వివరముగా తెల్పండి.

★ చనిపోయిన కొన్ని నిముషముల వరకూ ఈ వీలు ఉంటుంది. కాని ఆ "రోగి" రక్తపు గ్రూపు మొదలయినవి ఇది వరకే తెలిసి ఉంటే మంచిది.

సాధారణంగా మామూలు స్థితిలో ఉన్న వారి మూత్ర పిండాలనే, రోగులకి అమర్చటం జరుగుతుంది. దానం చేసే వారి రక్తపు గ్రూపు, మొదలయిన వన్నీ రోగికి ఉన్నవాటితో సరిపోవలసి ఉంటుంది. రెండు శస్త్ర చికిత్స టీములు ఈ ఆపరేషన్ చేయటం జరుగుతుంది. ఒక టీము దానం చేసే వారి మూత్రపిండాలను తియ్యటానికి, మరొకటి రోగికి ఆ పిండాలను అమర్చటానికి పని చేస్తాయి.

కె. యల్. యస్. – కడప

నాకు 2 సంవత్సరముల క్రితం కుటుంబ నియంత్రణ ఆపరేషన్ జరిగినది. వారం రోజులకు కుట్లు విప్పినారు. అప్పుడు కుట్లదగ్గర పెద్దనిమ్మకాయంత ఉబ్బు వున్నది. డాక్టరును అడిగితే నీది మందమైన శరీరం, పోతుందిలే అన్నది. తర్వాత 2 నెలలకు చూపితే ఆ డాక్టరే దీనిని హెర్నియా అంటారని ఆపరేషన్ చెయ్యాలని అన్నారు. నేను యింకా ఆపరేషన్ చేయించుకోలేదు. చేయకపోతే ప్రమాదమా? లోపల కుట్లు వూడిపోయాయని కొందరు, పేగు వీక్ అయిందని కొందరు అంటున్నారు.

★ మీరు నిపుణులైన శస్త్ర వైద్యులకి చూపించి వారి సలహా ప్రకారం చికిత్స చేయించుకోవటం అవసరం. ప్రత్యక్షంగా చూసిగాని రోగ నిర్ధారణ చెయ్యలేము.

పి. వి. – పిప్పర

నాకు ఆపరేషన్ చేసి గర్భసంచి తీసి వేశారు. భార్యా భర్తలకు ఎన్నాళ్ళకు సంపర్కం వుండవచ్చునో తెలుపండి.

★ ఆపరేషన్ తర్వాత మూడునెలల వరకు కలుసుకో కూడదు.

రోజులో రెండు మధురానుభూతులు మీరు మెచ్చుకొనేలా అందిస్తోంది...




ట్రస్ట్

ఉదయం రివ్వురివ్వున తాజాదనపు ఆహ్లాదం కలిగించి, రాత్రి అంతా సూక్ష్మక్రిమికారకమైన దంతక్షయం బారినుంచి రక్షణ కల్పించే ఒకేఒక్క దంతరక్షణ ప్యాకేజి.

మీరు ఆదమరచి నిద్రలో వున్నప్పుడు చిన్నచిన్న ఆహారపు అణువులు పళ్లలో చిక్కుకుని వుండి సూక్ష్మక్రిముల్ని సృష్టిస్తాయి. అవి అతి వేగంగా రెట్టింపై నోరంతా వ్యాపించి గార పట్టిస్తాయి. గార మూలంగా హానికరమైన ఆమ్లాలు ఉత్పత్తయి దంతక్షయానికి, పుప్పిపళ్లకు ప్రధాన కారణాలవుతాయి.

ప్రతి రాత్రి నిద్రకుపక్రమించేముందు ట్రస్ట్ (నైట్) తో మీ పళ్లను బ్రష్ చేసుకోవడం అలవరచుకోండి. నిద్రపోతున్నప్పుడు దంత సమస్యలు ఉత్పన్నంకావు. ఒక్క ట్రస్ట్ (నైట్) లో మాత్రమే క్లోరెక్సిడిన్ అనే ప్రత్యేక రసాయనం వుంది. మీరు నిద్రిస్తున్న సమయంలో అనేక గంటలపాటు పళ్లపై గార పట్టకుండా నివారిస్తుంది.



ఉదయాన్నే మళ్లీ ట్రస్ట్ (మార్నింగ్) తో మీ దినచర్యను ఆరంభించండి. ట్రస్ట్ లో చురుకైన అంతర్గత ద్రవ్యాలు మీ పళ్లను పూర్తిగా శుభ్రపరచి, తళతళలాడిస్తాయి. ట్రస్ట్ లోని అద్భుతమైన సువాసన, దుర్గంధాన్ని నివారించి మీ శ్వాసను చల్లగా, తాజాగా వుంచుతుంది. ట్రస్ట్ నమ్మికకు మరోపేరు. ట్రస్ట్ ను అలవాటు చేసుకోండి. మీ దినచర్యను ప్రారంభించేందుకు ట్రస్ట్ ఒక్కటే ఉత్తమ మార్గం.

ఎర్రనిరంగు ప్యాక్
ఉదయం



నీలంరంగు ప్యాక్
రాత్రి

ట్రస్ట్... మీకు అవసరం, రాత్రి - ఉదయం.

అధికారాల అంతర్యాలు



పాలగిరి వేణు

"మా చంటిదాన్ని డాక్టర్ గారి దగ్గరకు తీసుకెళ్ళాలి... ఓ అరగంట పర్మిషన్ కావాలిసార్"

సెక్షన్ మానేజర్ తలెత్తి తప్పదా అన్నట్లు ఓ మారు చూసి, తప్పేట్టుగా లేదన్నట్లు నసుగుతూనే "సరే" ననేశారు....

కృష్ణమూర్తి ఫైళ్ళు సర్దేసి గబగబ మేడమెట్లు దిగి కారిడార్‌లో చేరాడు....

అప్పుడు సరిగా నాలుగున్నరయింది....

పిలవకపోయినా వచ్చిన అతిథిలా.... పెట్టక పోయినా రోజూ వచ్చే బిచ్చగాడిలా... వచ్చేశాయి చిటపట చినుకులు....

ఏంటో?... చెప్పా పెట్టాకుండా ఏదో పని గట్టుకుని ఆఫీసు వదిలే సమయానికి ఠంచనులలో వచ్చేస్తుంది యీ వర్షం ...

కృష్ణమూర్తి కారిడార్ లోంచి తల బయటకు పెట్టి ఆకాశం వైపు తొంగి చూశాడు.... మబ్బులతో నిండివుంది ఆకాశం.... గాలి లేదు.... అంటే భారిగా పడేలా వుంది వర్షం... తడిసిన ముఖాన్ని తుడుచుకున్నాడు కృష్ణమూర్తి.

చంటిదానికి రాత్రల్లా జ్వరం.... డాక్టర్‌గారి దగ్గరకు వుదయమే తీసుకెళ్ళా మనుకున్నాడు' కాని.... వీల్లేక పోయింది కారణమంటూ ఏం లేదు' నెలలో ఆఖరి వారం. . చేతిలో డబ్బు లేదు. . డాక్టర్ గారికి యీయవలసిన పాత బాకీలో యింకా మిగులు వుంది.... అయినా తప్పలేదు... డాక్టర్ తనుండే ప్రాంతంలో సాయంకాలానికే తన "డిస్పెన్సరి" తెరుస్తాడు.... సాదా జనంతో కిక్కిరిసి వుంటుంది... అందుకని ముందుగా వెళ్తే సుజావుగా డాక్టర్ గారితో కలవచ్చుని.... యీ "పర్మిషన్" తీసుకున్నాడు. మానేజర్ గారు ఏ 'మూడ్'లో వున్నారో అంగీకరించారు... లేకపోతే వెధవ ప్రశ్న లేసి, విసిగించేసి, పర్మిషన్ కాన్సిల్ చేసుకొనేలా చేస్తాడు... అతి సులువుగా పర్మిషన్ దొరికింది అందుకనే కాబోలు యీ వెధవ వర్షం. అడ్డంకి .

వర్షం పెద్దదయింది .

"బస్టాండు" చేరాలంటే అర కిలోమిటరు దూరం. పావు గంట సమయం పట్టుతుంది... ఇంత వర్షంలో తడిసి వెళ్ళాలంటే పోనీ వెళ్తే బస్సులు దొరకాలి.. పోని అక్కడేమైనా "షల్టర్" వుందా అంటే! . అబ్బే'

పోనీ వెళ్తే!....

వర్షం పెద్దదయింది. గాలి కూడా వీస్తూ మరి వుధృతంగా వుంది వాతావరణం.

ఇంకో పది నిముషాలు గడిచాయి. ఎలాంటి మార్పు లేదు...

ఐదయి పోయింది... అందరూ "కారిడార్" లోనికి వచ్చి నిలబడ్డారు.

అనవసరంగా "పర్మిషన్" వృధా అయింది... మేనేజర్ గార్ని యింకోసారి "పర్మిషన్" కావాలని అడగాలంటే ఎంత బతిమాలలో?

చీ! ఛీ" వెధవ వర్షం...

వీళ్ళంచరూ ఆఫీసులో కూచుని, వర్షం ఆగేవరకు

ఏ ఆఫీసు పని చేసుకోవచ్చుగా....! ఉహూ.... తనకేదో అవసరముండి పర్మిషన్ తీసుకున్నాడు గాని....

"ఏం వెళ్ళ లేదూ!..." మానేజర్ గారి ప్రశ్న...

"లేదండి... అరగంట నుండి వర్షం యిలాగే వుంది..." అన్నాడు కృష్ణమూర్తి – వినయంగా....

వెధవకు తెలియదూ? ఇంత పెద్ద వర్షంలో ఎలా వెళ్తాననుకున్నాడు...?

మానేజర్ గారు యింకేం మాట్లాడ లేదు...

కౌరిడార్ నిండా ఉద్యోగస్తులే... ఏవో కబుర్లు.... కథాకళీలూ...

అందర్లోను వర్షంలో యిరుక్కుపోయామే ననే బాధ ప్రస్ఫుటిస్తోంది... మైన్ రోడ్డుకు యింత దూరంగా ఆఫీసు పెట్టిందానికి కొంతమంది యాజమాన్యాన్ని తిట్టి పోస్తున్నారు....

ఒక్కసారిగా గాలి విసురుగా వీచి, "కౌరిడార్" సగాన్ని తడిపింది జల్లు...

చంటిదాని కెలావుందో? లక్ష్మిని తీసుకెళ్ళమన్నా బావుండేది....! అయినా యింత వర్షంలో ఆ డాక్టర్ డిస్పెన్సరీ తెరవద్దూ!... ఆలోచనల వురవడిలో పడిపోయాడు కృష్ణమూర్తి...

ఇంకో పది నిముషాలు గడిచాయి... వర్షం మరిమరి పెద్దదయింది...

చాలా మంది సిగరెట్లు వెలిగించి బాతాఖానీలో పడిపోయారు... వర్షం కొంచెం తగ్గినా బయటపడేందుకు తహతహ లాడుతున్నారు.

ఇంతలో కలకలం... సిగరెట్లు వెనక్కి జారుకున్నాయి...

జనరల్ మానేజర్ రావుగారు వస్తున్నారట....

నోట్లో పైప్.... భారిగా హుందాగా మెట్లుదిగి కౌరిడార్ లోనికి వచ్చారు... అందరూ ప్రక్కలకు తప్పుకుని నిలబడ్డారు...

"వర్షం తగ్గేట్టుగా లేదూ!...." ఎంతో గంభీరంగా ప్రశ్నించాడు....

"లేదండి...." అంటూ వెనక నుండి ఎవరో జవాబిచ్చారు....

రెండు నిముషాలు నిలబడ్డారు రావుగారు... కౌరిడార్ ఎంతో నిశబ్దంగా వుంది... వాచీ చూసుకున్నారు... ఏదో "ఎంగేజ్‌మెంట్" వున్నట్లుంది... వెళ్ళడం తప్పని సరిలావుంది... విసుగ్గా ఫీలవుతున్నారు రావుగారు... శ్రీవారి కారు గారి డ్రైవరుగారు యీ రోజు శెలవట మరి...

కౌరిడార్లోటి జనం వైపు ఓసారి చూశాడు.... అతడి చూపు కృష్ణమూర్తి మీద పడింది...

"డు యు లైక్ టు కమ్ విత్ మి...."

అందరూ కృష్ణమూర్తి వైపు చూశారు....

కృష్ణమూర్తి కంగారు పడ్డాడు... ఖంగు తిన్నాడు... "జి. ఎం."గారు తన్ను పిలవటమా? ఆశ్చర్యపోతున్నాడు... నిజమా! కలా!!

"యస్‌సార్!" నోట్లోంచి మాట పెగలక పోయినా తల మాత్రం ఆడించేశాడు కృష్ణమూర్తి... ఇంత మంది తోటి వుద్యోగస్తులలో తనకే జి. ఎం." గారు పిలుపు నివ్వటం ఎంత అదృష్టం...!

కారు షెడ్ వరకు ఎవడో గొడుగు పట్టేశాడు జి. ఎమ్. గారికి. వాడు అంతమాత్రానికే కాలరెత్తేశాడు... "షెడ్" వరకు వర్షంలో పరుగెట్టుకు వెళ్ళాడు కృష్ణమూర్తి. కొంత తడిశాడు కూడాను...

జి. ఎం. గారు కారు ముందు డోర్ తెరిచాడు. ఎంతో వినయంగా ఎక్కి కూచున్నాడు కృష్ణమూర్తి. కారు బయల్దేరింది. కౌరిడార్లో నిలబడివున్న జనం వైపు ఆదో రాజసంగా తల తిప్పి చూశాడు కృష్ణమూర్తి. తన్ను చూసి అందరూ కుతకుత లాడుతున్నట్లు అన్పించింది.

కారు మెల్లగా వెళ్తోంది.

డ్రైవ్ చేస్తున్న జి. ఎం. గారికి దూరంగా జరిగి డోరు పట్టుకు బిగిసిపోయి కూచున్నాడు కృష్ణమూర్తి.

తనెంత అదృష్టవంతుడు? అంత మందిలోను జి.ఎం. గారు తనకు "లిఫ్ట్" యిస్తారని తను వూహించాడా? రేపు అందర్లోను తనకో ప్రత్యేకత... సెక్షన్ మానేజర్ తనకు ఎప్పుడడిగినా పర్మిషన్లు ఏలాంటి గొణుగుడు లేకుండా శాంక్షన్ చేయడూ? జి. ఎం. గారి కారులో జి. ఎం. గారి ప్రక్కనే కూచుని వూరేగుతూంటే!!... ఎంత వైభవం... ఎంత వైభోగం... మరెంతో ఆనందంగా వుంది కృష్ణమూర్తికి.

"ఏ సెక్షన్లో పని చేస్తున్నావ్?" అన్నాడు రావుగారు.

అదో వురుములా వినపడి వులిక్కిపడ్డాడు కృష్ణమూర్తి.

"సేల్స్ సెక్షన్ సార్!" ఎంతో మృదువుగా చెప్పాడు.

"ఐ సీ! నీ పేరు?"

చెప్పాడు కృష్ణమూర్తి.

కారు కిటికీలు పూర్తిగా మూసేయటం వల్ల, కారంతా రావుగారి వదిలిన "పైప్" పొగతో నిండివుంది.

కృష్ణమూర్తి ఆ వాసనతో వుక్కిరి బిక్కిరి అవుతున్నాడు. అయినా వుగ్గ బట్టుకు కూచున్నాడు.

రోడ్డు నిండా నీళ్ళే! కార్లు... అప్పుడప్పుడో బస్సు తప్ప రోడ్డు మీద ఏ వాహనం కూడ నడవటం లేదు.

కారు జాగ్రత్తగా డ్రైవ్ చేస్తున్నారు రావుగారు.

ఇంకో పావు గంట గడిచింది.... రావుగారు మౌనంగా వుంటున్నారు. పొగ ఎక్కువయి కృష్ణమూర్తి దగ్గటం మొదలెట్టాడు.

"ఐ యామ్ సారీ! మిస్టర్ మూర్తి!" అంటూ "సైడ్ విండోస్" తెరిచారు రావుగారు.

చల్లగాలి రివ్వున లోనికి దూసుకు వచ్చింది. పొగ మెల్ల మెల్లగా బయటకు జారింది... "ఈజీనెస్"గా వుంది కృష్ణమూర్తి...

వర్షం తగ్గనే లేదు..."వైపర్లు" టప టపమని కొట్టుకుంటున్నాయి.


పై "చౌరస్తా"లో దిగితే తన యిల్లు ఓ రెండు ఫర్లాంగుల దూరంలో వుంటుంది. దిగితే బావుణ్ను. కారు ఆపమని అడిగితే– బావుంటుందా? అమ్మో!! జి. ఎం. గారు ఏమైన అనుకోరూ! ఛ! ఛ!!బావుండదు. మరి ఎంత సేపు? ఎంత దూరం?? ఈ ప్రయాణం.... పోనీ జి. ఎం. గారు తనను ఎక్కడ దిగాలి? ఆపనా!! అంటూ అడిగితే ఎంత బావుండేది... మరి.... ఎలా??

కారు ఆ "చౌరస్తా" కూడా దాటేసింది.

జి. ఎం. గారి దృష్టి తనపై ఎందుకు పడిందో? ఇంత మంది తోటి వుద్యోగుల్లో తన్ను మాత్రమే ఆహ్వానించడమే ఎంత గొప్ప... అబ్బ! కారు సీట్లు ఎంత మెత్తగా వున్నాయి...

జి. ఎం. గారే ఏదైనా మాట్లాడితే బావుణ్ను అనుకున్నాడు కృష్ణమూర్తి... ఏదో రకంగా అంటుకు పోయేవాడు.

"చూడు మిస్టర్ మూర్తి! మీ దగ్గరుండి... అంటే



మీ సెక్షన్నుండి- "మంత్లీ సేల్స్ ప్రోసీడ్స్ స్టేట్‌మెంటు" రావాలి. ఇంతవరకు నాకు రాలేదు. రేపోసారి మీ మానేజర్‌గారికి గుర్తు చేయండి" అన్నాడు రావుగారు.

"అలాగే సార్!" అంటూ తలూపాడు కృష్ణమూర్తి.

కృష్ణమూర్తి బిగుసుకు పోయాడు... ఆ "స్టేట్‌మెంట్" చేస్తున్నది తనే! ఎవరు చేస్తున్నారని అడగడుగా? అడిగితే తన పని ఔట్! ఇంతవరకు యీ నెలలో ఆ స్టేట్‌మెంట్ యింతవరకు ముట్టుకో లేదు. మానేజర్ గారు రోజూ అడుగుతున్నా, తనే ఏదో సాకు చూపించి దాటేస్తున్నాడు. జి. ఎం. గారు యింకేం అడక్కుండా, కార్ని ఆపేసి తన్ను దిగి పొమ్మంటే... తనెంత అదృష్టవంతుడు? అనవసరంగా కారెక్కేశాడు తను... పెద్ద పొరపాటే చేశాడు. ఏ పంజాబ్ సమస్యో, ప్రధాన మంత్రి విదేశీయాత్రా గురించి అడిగితే బావుణ్ను... ఆఫీసు పని గురించి అడిగితే ఎలా?... కృష్ణమూర్తికి దిగులు పట్టుకుంది...

"సారీ! మిస్టర్ మూర్తి! మీరెంత వరకు వెళ్ళాలి?"

"మాసాబ్ టాంక్ సార్!" ఠక్కున చెప్పేశాడు కృష్ణమూర్తి తడబడకుండా...

"వెరిగుడ్... నేను శాంతినగర్ వెళ్తున్నా... ఐ విల్ డ్రాప్ యు యిన్ మై ప్లేస్... మీకు అక్కణ్నుంచి దగ్గరను కుంటాను..."

"అవున్సార్!"

"హావ్ సమ్ కాఫీ. అండ్ కన్ గో!"

"థాంక్యూ సార్!"

జి. ఎం. గారు తన్ను కాఫీకి ఆహ్వానించడమే! అంటే జి. ఎం. గారి బంగళాకు తను వెళ్తున్నా డన్నమాట!! ఎంత అదృష్టం... ఎంత గౌరవం... తన ప్రిస్టేజి పెరిగి పోయింది... మరింత పొంగి పోయాడు

అధికారాలు ... అంతర్యాలు

కృష్ణమూర్తి...

కారు మలుపు తిరిగింది...

ఆధునాతమైన ఓ పెద్ద బంగళా ముందు కారాగింది... కారును షెడ్‌లోనికి తీసుకెళ్ళారు రావుగారు...

ఎవరో నౌకరు వచ్చి గొడుగు తీసుకువచ్చి రావుగారిని లోనికి తీసుకెళ్ళి పోయాడు.

వరండాలో సోఫా లున్నాయి. ఓ సోఫాలో ముడుచుకు కూచుని, తడిసిన తలను, కర్చీఫ్‌తో తుడుచు కుంటున్నాడు కృష్ణమూర్తి.....

జి. ఎం. గారింట్లో కాఫీ...! తనలాంటి సామాన్య వుద్యోగికి ఎవరికీ పట్టలేనంత ఎంతో సంబరపడు తున్నాడు కృష్ణమూర్తి.

బయట వర్షం తగ్గి... జల్లు పడుతోంది పూల వానలా !!....

రేపు ఆఫీసులో చెప్పుకోవాలి తనకు జరిగిన మర్యాద... అందరూ ఆశ్చర్య పోవాలి... ముఖ్యంగా మానేజర్!... మరింత గొప్పలు చెప్పుకోవాలి.... అందరిదృష్టిలో రేపు తనో ముఖ్యుడు అలానే పది నిముషాలు గడిచాయి....

లోనుండి కాఫీ రాందే! జి.ఎం.గారు తన్ను మర్చిపోలేదు కదా! శ్రీవారికి ఎన్ని "అవగేషన్లు" మరి....

ఇంకో ఐదు నిముషాలు.... ఊహుం ! ..

లేచి వెళ్ళిపోతే అతిథి మర్యాదల్ని తిరస్కరించినట్లు కాదూ.. ?

శ్రీవారికి కోపం వస్తే....? తను తట్టుకోగలడా ?!

తలుపు కిర్రుమంది.... ఇందాక గొడుగు పట్టిన నౌకరు ఒక కప్పులో కాఫీ తెచ్చిపెట్టి మళ్ళీ లోనికి వెళ్ళిపోయాడు మౌనంగా...

కాఫీ బాగా చల్లారిపోయింది.... రెండుగుక్కల్లో ఖాళీ చేశాడు

ఇకసెలవు తీసుకోవాలి?... ఎలా ?

అదే నౌకరు మళ్ళీ ఖాళీ కప్పుకువస్తే తను వెళ్తున్నట్లు జి.ఎం.గారికి నివేదించమనాలి !

ఇంకో పది నిముషాలు... ఎవరూ రాందే ?.... మరలా ?....

ఎందుకనో ఒక్కసారిగా కృష్ణమూర్తికి చంటిది జ్ఞాపకం వచ్చింది.... జ్వరం తగ్గిందో ? లేదో? డాక్టర్ తన డిస్పెన్సరీ తెరిచాడో లేదో ?ముందుసారిగా జ్వరం వచ్చినప్పుడు డాక్టర్‌గారిచ్చిన బిళ్లలు యింకా మిగులుండాలి. అవి వేస్తే సరిపోతుందా ?

ముళ్ల మీద కూచున్న కృష్ణమూర్తి దిగ్గున లేచాడు....

తలుపు దగ్గరకెళ్లి 'బెల్' మూగిస్తే !... తప్పుకదూ ! అనవసరంగా 'డిస్టర్బ్ చేసినట్లు వుండదూ!... ఇక్కణ్నుంచి మెల్లగా జారుకోవటం మంచిది.... మరి జి.ఎం.గారి శెలవు తీసుకోకుండానే ?....

ఆదిగాక.... తను వెళ్ళాల్సిన చోటు 'మసాబ్ టాంక్' అన్నాడే గాని, తను మళ్ళీ వెనక్కి యిందాక వచ్చిన దారమ్మటే పంజాగుట్ట వైపు వెళ్ళాలి తనింటికి వెళ్ళాలంటే!. . బస్సు దొరికితే బావుణ్ను.... లేకపోతే వర్షంలో తడుస్తూ నడుస్తూ వెళ్ళాల్సిందే . . తను వర్షంలో తడిస్తే జలుబు... ఆపైన జ్వరం రాదు కదా?...


పూల జల్లు ...మళ్ళీ పెద్ద వర్షమై కూచుంది..... మరో పది నిముషాలు గడిచాయి... ఇక వుండలేకపోయాడు..

గేటు తీసుకుని రోడ్డున పడ్డాడు అంత వర్షంలోను కృష్ణమూర్తి... అయినా ఎంత వడివడిగా నడుస్తున్నా అతడిలో ఓ గర్వం... తృప్తి వుంది... రేపు ఆఫీసులో తనో వెరి ఇంపార్టెంట్ పర్సన్... అతడు ఓ అల్పసంతోషి కాదూ....?

బంగళాలో ....

"ఇంత పెద్ద వర్షంలో ఎలా వచ్చారండీ! కారు బ్యాటరి కూడా 'వీక్' గా వుందన్నారు....?" అంది నీరసంగా జి. ఎమ్. గారి సతీమణి... ఆమె గారికి మధ్యాహ్నం నుండి తలనొప్పి ... కొంత టింపరేచరూనూ...

"కారు బ్యాటరి 'వీక్' అయితే ఏమయిందని?.... మధ్యలో కారు ఆగిపోతే తోసేందుకు ఒకణ్ణి తోడు తెచ్చుకున్నానుగా...! ఏంటో మరి? కారు ఆగలేదు... లేకపోతే యింత వర్షంలో అతడు కారు తోయాల్సి వచ్చేది... అది సరేగాని ఓసారి డాక్టర్ గార్ని రమ్మని ఫోన్ చేయమంటావేంటి?...." అంటూ పైప్‌ను మరోసారి వెలిగించుకున్నాడు రావుగారు..... □





ాగుతున్నట్టు ఆరాటం! రాత్రంతా పక్కమీద దొర్లుతూనే వుంది వుండుండి వంక చూస్తూనే వుంది

డిజిటల్ క్లాక్‌లో ఆరు చూపించగానే ఇక ఆగలేక లేచింది

పాకెట్ మీద చెప్పినట్టుగానే చేసి టెస్ట్ ట్యూబ్‌కి ఎదురుగ్గా కూర్చుంది

ఏడయ్యింది! టెస్ట్ ట్యూబ్ వంక చూసిన మల్లిక ముఖంలోని బావాలు ్ణించటం చాలా కష్టమైన విషయం అమె మనస్సులో ఏమనుకుంటుందో మెకే తెలియదు ఆశ్చర్యమో ఆనందమో రిలీఫో లేక ఆ బావాలన్నిటికి ‌తమైన నంబ్‌నెస్సో!

టెస్ట్ ట్యూబ్ ముందు అలా ఎంతసేపు కూర్చుందో ఆమెకే తెలియదు మరుగా అంత స్పష్టంగా కనపడుతున్నా ఆమెకు నమ్మశక్యం కావటంలేదు ్యూబ్‌లోని డార్క్ రింగ్ ఆమె వంకే స్టేర్ చేస్తున్నట్టుంది! తమ జీవితానంద-ంతా ఆ రింగ్‌లోనే ఇమిడి వుంది – అనుకుంటూ ట్యూబ్‌ని చేతిలోకి ుకుంది

ఇన్ని రకాలుగా పాజిటివ్ పలితాలు కనపడుతుంటే ఇంకా నమ్మకుండా ఎలా' ఈ టెస్ట్ తొంభై తొమ్మిది శాతం సరియైన పలితాలనిస్తుందని వ్రాసి వుంది కదా? ఇక అనుమానం దేనికి? తను ప్రెగ్నెంటే!

మల్లిక లేచింది కాఫీ తాగుదామని కప్పులో పాలు నీళ్ళు కలిపి మైక్రోవేవ్ అవన్‌లో పెట్టింది కాఫీ కలుపుకుని తాగబోయి ఏదో గుర్తొచ్చి ఆగిపోయింది ఇకనుండి తను పూర్వంలా ఇష్టమైనవి తినటం తాగటం చెయ్యకూడదు కాఫీ, వైన్, కోక్ – ఇవన్నీ మానెయ్యాలి

కాపీ పారబోసి పాలు వేడి చేసుకొని తాగింది

టైం చూస్తే ఎనిమిదే అయ్యింది బార్గవ్ వచ్చేవరకూ తనేం చెయ్యాలి? అతనింకా ఫోన్ చెయ్యడేం?

ఇల్లంతా రెస్ట్‌లెస్‌గా తిరుగుతూ అక్కడివిక్కడా, ఇక్కడివక్కడా సర్దింది

ఎవ్వరో నవ్వుతున్నట్టనిపించింది తిరిగి చూసింది టేబుల్‌మీద ఫోటోలో స్వెపనీ! తన ఆరాటం చూసి కాబోలు నవ్వుతోంది పోటో చేతిలోకి తీసుకుని స్వెపనీని ముద్దుపెట్టుకుంది నీలాటి అమ్మాయే నాకూ పుట్టబోతోంది –

మల్లిక

రహస్యంగా ఆ పిల్లతో చెప్పింది

సాయంత్రం వరకూ బార్గవ్ ఫోన్ చెయ్యలేదు అతన్ని డిస్టర్బ్ చెయ్యటం ఇష్టంలేక మల్లికా చెయ్యలేదు క్షణమొక యుగంగా అతనికోసం ఎదుర చూస్తూ కూర్చుంది

అయిదు గంటల ప్రాంతంలో ఫోన్ చేశాడతను మనస్సుని అదుపు పెట్టుకుంటూ ఫోన్ ఎత్తింది

మల్లీ! గుడ్ న్యూస్! బార్గవ్ కంఠం సంతోషంతో పగిలేలా వుంది

ఏమిటది? అతని వుత్సాహం చూస్తుంటే అతను చెప్పకపోయి తెలుస్తూనే వుంది


అఖరికెలాగయితేనేం ఆ ప్రాడక్ట్ తయారుచెయ్యగలిగాం' అతనం ఆనందంగా ఎప్పుడూ లేదు

'కంగ్రాచ్యులేషన్స్ భార్గవ్' అయామ్ ప్రౌడాఫ్ యు'

థాంక్స్ మల్లీ! ఈ రోజు నా జీవితంలో మరువరాని రోజు దీని అర్థం ఏమిటో తెలుసుగా? మనమిప్పుడు మిలియనేర్లం' ఈ వార్త బైటికి పొక్కి పొక్కటంతోనే స్టాకులు ఆకాశాన్నంటుతాయి అన్నింటికంటే ముఖ్యం – మః పేరు బయోటిక్నాలజీ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖింపబడుతుంది' అతన చెప్పుకుపోతున్నాడు

నీకూ ఒక న్యూస్ చెప్పాలి

ఏమిటది? తను ఆగాడు



ఇప్పుడు కాదు ఇంటికొచ్చినాక సాధ్యమయినంత మామూలుగా అంది

ఇప్పుడొక చిన్న పార్టీ చేసుకుంటున్నాం అదవ్వగానే అరగంటః బైలుదేరతాను సరేనా?

సరే నీకోసం ఎదురు చూస్తుంటాను ఫోన్‌పెట్టేసింది

మల్లిక మనసు వుక్కిరిబిక్కిరిగా వుంది ఒక్కసారిగా జరుగుతున సంఘటనల్ని జీర్ణం చేసుకోవటం కష్టంగా వుంది కష్టాలు కలిసికట్టుగ వస్తాయంటారు సుఖాలూ అంతేనా?

ఆమెకు ఎక్కడలేని ఓపికా వచ్చింది ఈ రోజు తామిద్దరి జీవితాల్లోన ఎనలేని సంతోషాన్ని తెచ్చిన రోజు' ఏదైనా స్పెషల్‌గా చెయ్యాలి

బార్గవ్‌కి ఇష్టమైన వంటకాలతో మెన్యూ తయారుచేసింది కావల్సిన వస్తువులు లిస్ట్ వ్రాసుకుని షాపింగ్‌కి వెళ్ళింది గ్రోసరిలతో బాటు ప్రెష్ ప్లవర్స్ కొనుక్కొచ్చింది వంటకాలు తయారుచేస్తూనే మద్య మద్యలో ఇల్లంతా సర్దింది ముఖ్యంగా డైనింగ్ టేబుల్ అందంగా అమర్చింది పాత టేబుల్ క్లాత్ తీసేసి లేసుతో వున్న తెల్లటిది వేసి, మాచింగ్ నాప్‌కిన్స్ అమర్చింది క్రిస్టల్ కాండిల్ హోల్డర్స్‌లో తెల్లటి కాండిల్స్ పెట్టింది వాటి మద్యన ఫ్లవర్‌వేజ్‌లో ప్రెష్ ఫ్లవర్స్' బార్గవ్‌కి కాండిల్ లైట్ డిన్నరంటే ఎంతో ఇష్టం

వంట ముగించి, స్నానంచేసి తయారైంది టైం చూస్తే ఏడున్నరయ్యింది అరగంటకే బైలుదేరతానన్నాడు ఇంకా రాలేదేమిటా అనుకుంటూ కిటికిలో నుండి చూస్తూ నిలబడింది నిన్న మొదలైన పాగ్ పెరుగుతోందే గాని కొంచెంకూడా

తగ్గినట్లు లేదు

* * * * *

బార్గవ్ ఫోన్ చేసి చెప్పగానే డేవిడ్‌తో బాటు కంపెనీలోని మరికొంతమంది పెద్దలు, చిన్నలూ బైలుదేరి వెంటనే లాబ్‌కి వచ్చేశారు

డేవిడ్ భార్గవ్‌ని ఎత్తుకున్నంత పనిచేశాడు గట్టిగా కౌగలించుకుని గిర్రున తిప్పాడు ఈ దెబ్బతో బార్గవ్ మిలియనేర్ అయితే డేవిడ్ మల్టీ మిలియనేర్ అయ్యాడు మరి'బార్గవ్ దీక్షతో పనిచెయ్యకపోతే ఇది సాద్యమయ్యేదికాదు భార్గవ్ మీద అతని అబిమానం పదింతలు పెరిగింది ఆ సంతోషంలో అతను బార్గవ్‌కి కంపెనీ వైస్ ప్రెసిడెన్సీ ప్రామిస్ చేశాడు ఖరీదైన షాంపేను తెప్పించి బార్గవ్ గౌరవార్థం విందు చేశాడు

ఆ సెలబ్రేషనంతా పూర్తయ్యి బార్గవ్ బైటపడేసరికి అనుకున్నదానికంటే చాలా లేటయ్యింది సబ్‌వేలో టైం వేస్టవుతుందని ఈ మద్య కారే వాడుతున్నాడు గరాజ్‌లో నుండి కారు తీసుకుని స్టార్ట్ చేశాడు అలవాటుగా సీట్ బెల్ట్స్ తగిలించుకున్నాడు సీట్ బెల్ట్స్ చూస్తే అతనికి మల్లిక గుర్తొస్తుంది ఆమె మూలంగానే అతనికా అలవాటయ్యింది మరి'

కారు సిటీ దాటి వూరు పొలిమేరల్లోకి వచ్చింది బాగా సాపీగా వుంది అక్కడంతా అతను లండన్‌లో చూశాడు ఇంత పాగ్'

కారు మెయిన్ రోడ్ దాటి కంట్రీ రోడ్ మీదుగా వెళ్తోంది చాలా ఇరుకు 'డ్డు వెళ్ళే కార్లకు ఒక లేన్, వచ్చే కార్లకు ఒక లేన్ రోడ్డు కిరువైపులా చెట్లు, ల్ల క్రిందుగా లోయలు అందులోనూ ఈ వెదర్‌లో డ్రైవింగ్ చాలా కష్టంగా ు భూమి, ఆకాశం ఏకమైనట్లుగా దట్టమైన పాగ్' రోడ్డుగాని, రోడ్డు నున్న చెట్లుగాని, అక్కడక్కడా వున్న ఇళ్ళుగాని కన్పించడంలేదు ల్లో ప్రయాణం చేస్తున్నట్లుగా వుంది'

షాంపేన్ కాస్త ఎక్కువే తాగాడేమో తల అతి తేలిగ్గా, తిరుగుతున్నట్లుగా పోలీసెవరైనా ఆపి ఆల్కహాల్ టెస్ట్ చెయ్యడుగదా అన్న అనుమానం ంది మళ్ళీ, ఈ వెదర్‌లో వాళ్ళకి మరేం పనిలేదా అనుకుని తల ఎగరేశాడు

ప్రక్క లేన్‌లో ఎదురుగా ఏదో కారొస్తోంది ఎవరోగాని, హైబీమ్ లైట్లు ని వస్తున్నారు బార్గవ్‌కి కళ్ళల్లో కొట్టినట్టయ్యింది పాగ్‌లో లోబీమ్ వేసుకోవాలని కూడా తెలియని ఫూల్స్ అంటూ తిట్టుకున్నాడు ఆ కాంతికి ట్టకోలేక ఒక్క క్షణం కళ్ళు మూసుకున్నాడు ఆ లైట్ల వంక చూడకుండా రోడ్డు మీద నిలుపుకోవాలనే విషయం అప్పుడు బార్గవ్ బుర్రకి తట్టలేదు

కానీ ఆ ఒక్క క్షణం చాలు కారు కంట్రోల్ తప్పటానికి' అతను కళ్ళు వేసరికి కారు కర్బ్ మీదకు వెళ్ళి అతను సడెన్ బ్రేక్ వెయ్యటంతో అక్కడున్న మీద స్కిడ్ అయ్యింది అతను కంగారుగా వెంటనే యాక్సిలరేటర్ ాడు స్కిడ్ అయినప్పుడు బ్రేకులుగాని, యాక్సిలరేటర్‌గాని సడెన్‌గా కూడదనే విషయం అతనికా కంగారులో గుర్తురాలేదు కాని అప్పటికే యమయ్యింది కారు స్కిడ్ అయిన డైరెక్షన్‌లో వేగంగా వెళ్ళి లోయలోకి 'యి ఎదురుగా చెట్టుండటంతో దానికి గుద్దుకొని ఆగిపోయింది బార్గవ్ ్టరింగ్ వీల్‌కి కొట్టుకుంది వెంటనే అతనికి స్పృహ తప్పింది

స్పృహ తప్పే ముందు బార్గవ్‌కి తన ప్రాణంలో ప్రాణమైన మల్లిక గాని సాధించిన విజయంగానీ తనకు పిల్లల్లేరనే బాధగానీ – ఏవి గుర్తు మ కని మనోనేత్రం ముందు నిలిచింది ఒకే ఒక వ్యక్తి రూపం' ఆ వ్యక్తి క్లాస్ ఌలో లెక్చరిస్తున్న రొమేరో'


రొమేరో కంఠం బార్గవ్ చెవుల్లో గింగురుమంది

తప్పతాగి డ్రైవ్ చెయ్యటం వల్ల ఈ దేశంలో ప్రతి సంవత్సరం కొన్ని ుందైనా చనిపోతుంటారు మామూలుగా బుర్రకుండే చురుకుదనం హాల్ డోస్ ఎక్కువైనప్పుడు తగ్గుతుంది విపత్కర పరిస్థితుల్లో సరైన యాలు తీసుకునే జ్ఞానం నశిస్తుంది దయచేసి బాగా తాగినప్పుడెప్పుడూ చెయ్యొద్దు పార్టీల్లో తాగినా, ఏ స్నేహితుణ్నో డ్రైవ్ చెయ్యమనండి అలా య్యటం వల్ల మీ జీవితాల్లోనే గొప్ప బేధం కనపడుతుంది అది చావుకీ తుకీ వున్న బేధం' ఓహ్, ఇదేముందిలే అని నిర్లక్ష్యం చేస్తే, ఇట్లాంటి చిన్న న్న విషయాలే ఒకప్పుడు మీ ప్రాణాల్ని కాపాడే సాధనాలౌతాయి'

(ఇంకా ఉంది)

సుభాషితాలు

పలిబి ర్ముఖమాక్రాంతం
పలితై రంకితం శిరః
గాత్రాణి శిథిలాయంతే
తృష్ణైకా తరుణాయతే



ముఖమంతా ముడుతలతో నిండిపోయింది, తల మొత్తం తెల్లబడిపోయింది, అవయవాలన్నీ పటుత్వం తప్పిపోయాయి కానీ పేరాశ మాత్రం యౌవ్వనాన్ని సంతరించుకుంటూంది

(వార్ధక్యం వచ్చినా వైరాగ్య మేర్పడలేదు అని బావం)

యావద్విత్తోపార్జన సక్త
స్తావన్నిజపరివారో రక్తః
పశ్చాజ్జీవతి జర్జరదేహే
వార్తాం కోపి న పృచ్ఛతి గేహే



ధనార్జన చేస్తున్నన్నాళ్ళూ తన వారందరూ చాలా అనురక్తులుగా యుంటారు పిదప వార్ధక్యంలో పడి జీవించి యుంటే ఇంట్లోని వారెవరూ ఒక మాటైనా అడగరు

-ఆయుర్వేద శిరోమణి రాజరాజేశ్వరశర్మ

నాకు నచ్చిన నా కార్టూన్


నేను గీసిన కార్టూన్లలో నాకు నచ్చిన కార్టూను వెతకడం కాస్త కష్టమే అయింది. ఎప్పుడయినా, ఏ విషయంలోనైనా నచ్చినది అంటే ఒక్కటే వుండదు అని నా అభిప్రాయం. అయినా ఆంధ్రపత్రిక కోసం, మళ్ళీ నా కార్టూన్లన్నీ ఒకసారి పరిశీలనగా తిరగచూసినప్పుడు ఈ కార్టూను బావుందని పించింది. నాకేకాదు, చాలా మందికి నచ్చిన కార్టూను ఇది.



మన సమాజంలో నిరుద్యోగ సమస్య, అవినీతి అనేవి ప్రగతి నిరోధక శక్తుల్లో ముఖ్యమైనవి. ఉద్యోగాలు గగన కుసుమాలైపోయిన ఈ రోజుల్లో, ప్రత్యక్షంగా కాకపోయినా పరోక్షంగానైనా అనేక ఉద్యోగాలను అమ్ముకుంటున్న విషయం తెలుసు. లంచగొండితనం మన జీవితాల్లో ఒక భాగమైంది. పోనూపోనూ ఈ పరిస్థితి ఎంత తీవ్రంగా వుంటుందో అని ఆలోచించినపుడు ఈ కార్టూన్ స్ఫురించింది.

'కార్టూన్ కేవలం నవ్వు తెప్పించడమే కాకుండా, మన సమాజంలోని లోపాలను వ్యంగ్య ధోరణిలో ఎత్తిచూపగలగాలి' అని చాలామంది అంటారు. ఆ విషయంలో ఈ కార్టూన్ కొంతవరకు కృతకృత్యురాలైందనుకుంటాను. 'స్వాతి' మాస పత్రిక మే'83 సంచికలో 'ఇంటర్వ్యూ' అనే సిరీస్ క్రింద ఈ కార్టూన్ ప్రచురింపబడింది. ఈ శీర్షిక ద్వారా మరోసారి నా కార్టూన్లన్నీ పరిశీలించుకునేందుకు నాకు అవకాశమిచ్చిన ఆంధ్ర సచిత్ర వారపత్రిక వారికి కృతజ్ఞతలు.

—ర





LINTAS ZUA 135 2317 TL

వారధి

ఎమ్.ఉమాలక్ష్మి

అది నాలుగిళ్ళ చావడి ఆ ఇంట్లో ఒక భాగంలో తన నలుగురి పిల్లలతో అతి కష్టంగా సంసారం సాగిస్తుంది సుందరమ్మ!

సుందరమ్మకి ముగ్గురు మగపిల్లలు ఒక ఆడపిల్ల పెద్దవాడు విశ్వంకి, ఈ మధ్యనే తాలూకా ఆఫీసులో ఉద్యోగం వచ్చింది

సుందరమ్మ భర్త పోయాక ఉన్న ఇల్లు నగలు ఒకొక్కటే అమ్మి పిల్లలకి చదువులు చెప్పించింది ఇంట్లో సంసారం గడిపింది ఇప్పుడు విశ్వానికి ఉద్యోగం రావడంతో సుందరమ్మ మనసు తేలికపడింది

రెండో వాడు ప్రవీణ్ డిగ్రీ పూర్తి చేసి నిరుద్యోగిగా ఉన్నాడు మూడోవాడు సంతోష్ ఇంటర్ చదువుతున్నాడు ఆఖరి పిల్ల సంధ్య టెన్త్ క్లాసు ప్యాసయిందనిపించి సుందరమ్మకి చేదోడు వాదోడుగా ఇంట్లోనే ఉంటుంది

విశ్వానికి ఉద్యోగం రావటంతోటే పిల్లనిస్తామంటూ చాలా మంది రాసాగారు విశ్వం తనకి అప్పుడే పెళ్ళి చేసుకోవాలని లేదని ఒక ఏడాది కాలక్షేపం చేసాడు

ఆ తర్వాత విశ్వానికి ఆ ఊరు నుండి ట్రాన్సఫర్ అయ్యింది విశ్వానికి వంట చేతకాకపోవడం వల్ల హోటల్ మెతుకులే గతి అయ్యాయి విశ్వం వెంట తను వెళ్ళి వంట చేసి పెడదామంటే ఇక్కడ సంధ్య ఒకర్తే అయిపోతుంది పెళ్ళి కావలసిన పిల్ల సంధ్యని చూడ్డానికి ఎవరో ఒకరు వస్తూనే ఉన్నారు ఈ సమయంలో సంధ్యని విడిచిపెట్టి తను విశ్వం దగ్గరకి వెళ్ళలేదు పోనీ అందరం కలిసి ఆ ఊరే వెళ్ళిపోదామంటే సంతోష్ చదువు ఆటంకం అయిపోతుంది ఆ పల్లెటూరులో ప్రవీణ్ అసలే ఉండనంటాడు

అందుకే విశ్వాన్ని పెళ్ళికి ఒప్పించి విశ్వాన్ని ఒక ఇంటివాడిని చేసింది సుందరమ్మ!

విశ్వం భార్య అరుణ అందగత్తె కాకుండా అహంభావి కూడా! పెళ్ళైన మర్నాడే చెప్పింది తనా పల్లెటూరులో ఉండలేనని

విశ్వానికి కూడా అందరిని వదలి ఉండడం కష్టంగానే ఉంది రెండు సంసారాలైతే డబ్బు చాలదని అందరూ ఒక దగ్గర ఉంటే బాగుంటుందన్న ఉద్దేశ్యంతో ప్రయత్నం చేసి విజయనగరం వేయించుకున్నాడు

విశ్వం తిరిగి తమ దగ్గరకి రావడంతో సుందరమ్మ మనసు తేలిక పడింది

మంచిరోజు చూసి కోడలు అరుణని తీసుకు వచ్చారు

అరుణ మొదట్లో మంచిగానే ఉండేది రాను రాను ఆమె ప్రవర్తనలో మార్పు వచ్చింది తన భర్త సంపాదన ఇంత మంది తింటున్నారన్న దుగ్ధ ఆమెలో ఎక్కువైపోయింది ఆమెలో ఈర్ష్యా సూయలు చెలరేగాయి ఫలితంగా భర్త చేత ఖరీదైన చీరలు, నగలు కొనిపించుకునేది లేనిపోని ఆడంబరాలెందుకు మన తాహతుకి తగ్గట్టు కొనుక్కోవడం మంచిదని విశ్వం చెబితే నేనంటే మీ కిష్టం లేదు నాకొక గుడ్డ ముక్క కొనడం కూడా మీకిష్టం లేదు అని ఏడ్చి అలిగి అన్నం తినడం మానేసేది

విశ్వం! దానితో గొడవెందుకురా! దానిష్ట ప్రకారమే కొనుక్కోనీ అనేది సుందరమ్మ!

ఇంట్లో గొడవలు పడడం ఇష్టంలేక అప్పు చేసైనా అరుణ కోరిక తీర్చేవాడు విశ్వం

అరుణ ఆ ఇంట్లో సుందరమ్మకి చేసే సాయం ఏమి ఉండేది కాదు బారెడు ప్రొద్దెక్కేక నిద్రలేవడం అదేమంటే నేను పడుకోవడం కూడా మీ కిష్టం లేదు అని అలిగి కూర్చునేది ఖాళీ సమయాల్లో నిద్రపోవడమో ఏ నవలో పట్టుకోవడమో తప్ప వంట పనిలోకి వెళ్ళేది కాదు

విశ్వం ఎన్నోసార్లు మందలించాడు ఆ అలవాట్లు మార్చుకోమని

ఈ ఇంటికి మీరు పెద్ద కొడుకు కాబట్టి సంపాదించిన దంతా వాళ్ళ చేతుల్లో పోస్తున్నారు అందరి క్రిందా అధ్వమైన చాకిరీ చెయ్యడానికి నేనేం దాసిదాన్ని కాదు అని ఈసడింపుగా మాట్లాడేది

విశ్వం కోపం పట్టలేక చెయ్యి చేసుకున్నాడని అలిగి కన్నవారింటికి వెళ్ళిపోయింది

నెల రోజులు గడిచినా అరుణ తిరిగి రాలేదు

ఒరేయ్ విశ్వం అది అలా కన్నవారింట్లో ఉండడం మర్యాద కాదురా! వెళ్ళి తీసుకురా! అని సుందరమ్మ నచ్చ జెప్పడంతో అరుణని మళ్ళీ తీసుకు వచ్చాడు

అరుణ మూతి విరుపులతో కోపతాపాలతో ఒక సంవత్సరం గడిచి పోయింది అరుణకి మగపిల్లవాడు పుట్టాడు అరుణ కోరిక మేరకు బారసాల ఘనంగానే జరిపించాడు విశ్వం

ఇంతలో చెల్లెలు, పెళ్ళి కుదరటంతో, అప్పు చేసి సంధ్య పెళ్ళి జరిపించాడు ఆడపిల్ల బాధ్యత తీర్చినందుకు సుందరమ్మ ఎంతో సంతోషించింది ఇంక మగ పిల్ల లిద్దరికి, ఉద్యోగాలు వచ్చేస్తే, తనెవరి దగ్గరో ఒకరి దగ్గర కృష్ణా! రామా! అనుకుంటూ కాలం గడిపెయ్య వచ్చు, అనుకుంది సుందరమ్మ!

విశ్వం కొడుకు శరత్ మూడేళ్ళవాడయ్యాడు ఈ మధ్య కాలంలో ప్రవీణ్‌కి సంతోష్‌కి ఉద్యోగాలు రాలేదు

శరత్ అంటే ఆ ఇంట్లో అందరికి ముద్దే! శరత్ సుందరమ్మ దగ్గర బాగా మాలిమి అయ్యాడు సుందరమ్మని విడిచి శరత్ ఒక్క క్షణం ఉండేవాడు కాదు రాత్రి నిద్రపోయేటప్పుడు కూడా నాన్నమ్మ ప్రక్కలో పడుకుంటాననే ఏడ్చేవాడు శరత్‌కి అన్నం తినిపించడం నీళ్ళు పొయ్యడం అన్నీ సుందరమ్మే చేసేది

ఎప్పుడన్నా సుందరమ్మ పనిలో ఉన్నప్పుడు, అరుణ చేత నీళ్ళు పోయించుకోరా అంటే ససేమిరా ఒప్పుకునేవాడు కాదు ఏడ్చి పేచీ పెట్టుకొని కూర్చునేవాడు ఇక చేసేదిలేక సుందరమ్మ నీళ్ళు పోసేది

అరుణకి అదిమాత్రం నచ్చేది కాదు సుందరమ్మ ఏదో మాయ మాటలాడి తన కొడుకుని తనకి కాకుండా చేస్తుందని బాధపడి పోయేది

ఆ రోజు సుందరమ్మకి విపరీతంగా జ్వరం వచ్చింది ఒళ్ళంతా నొప్పులుగా ఉండడంతో లేవలేక అలాగే పడుకుంది

ఇంతలో శరత్ ఏడుపు వినిపించడంతో గాబరాగా మంచం మీద నుండి లేచింది

వెధవా! నేను నీళ్ళు పోస్తే నీళ్ళు పోసుకోవా! నేను పెడితే అన్నం తినవా! నేను చస్తే అప్పుడు నిన్నెవరైనా చూస్తారురా! ఇప్పుడు నేను బ్రతికే ఉన్నానురా! నన్నెందు కిలా బాధపెడతావు? అని శరత్ వీపుమీద దబీ దబీమని గ్రుద్దుతోంది అరుణ!

ఆ దృశ్యం చూసిన సుందరమ్మ మనసు విలవిల్లాడింది

ఎందుకమ్మా వాడిని అలా కొడతావు? చిన్న పిల్లవాడు వాడికేం తెలుస్తుంది? ఎందుకు అనవసరంగా మాటలు జారతావు? అంది సుందరమ్మ మందలించినట్టు

నా బిడ్డని నేను కొట్టుకుంటాను, తిట్టుకుంటాను అడగడానికి మీరెవ్వరు? మీరంతా ఇలా ముద్దు చెయ్యబట్టే, వాడిలా పెంకిగా తయారవుతున్నాడు అంటూ శరత్ ఏడుస్తున్నా లెక్క చెయ్యకుండా నీళ్ళు పొయ్యసాగింది

వెధవా! ఏడ్చావంటే చంపేస్తాను అని శరత్‌ని భయపెట్టి నీళ్ళు పోసింది

సుందరమ్మ ఏమీ అనలేక మౌనంగా ఊరుకుంది

అరుణా! నీ కేమైనా పిచ్చి పట్టిందా! వాడిని ఎందుకలా ఏడిపిస్తున్నావు? అంటూ వచ్చాడు విశ్వం

ఈ ఇంట్లో ఇంకోక్షణం ఉంటే పిచ్చే పడుతుంది అసలు మీకిప్పుడు ఏం తెలియదు వీడు ముద్దులతోటి, గారాబంతోనూ వీడొక ఫకీరు వెధవలాగ తయారైతే అప్పుడు తెలుస్తుంది రుసరుస లాడింది అరుణ!

అరుణా! నోరు మూసుకొని పడిఉండు నోరెత్తావంటే చంపేస్తాను అని కోపం పట్టలేక అరుణమీద చెయ్యి చేసుకున్నాడు విశ్వం

చంపండి అప్పుడు మీకు హాయిగా ఉంటుంది

ఈ ఇంట్లో కాలు పెట్టిన దగ్గరనుండి నాకేం సుఖం లేదు అంది ఏడుస్తూ!

విశ్వం విసాగ్గా అక్కడనుండి వెళ్ళిపోయాడు

సుందరమ్మ బారంగా నిట్టూర్చింది

నానమ్మా నానమ్మా చూడు అమ్మ నన్ను కొట్టింది అని ఏడుస్తూ వచ్చిన మనవడిని ఒడిలోకి తీసుకుంది

★ ★ ★ ★

అరుణకి ఇంక ఆ ఇంట్లో ఉండటం ఇష్టంలేక వేరే కాపురం పెట్టించింది భార్య పోరు పడలేక ఆ ఊర్లోనే మరొక ఇల్లు అద్దెకి తీసుకున్నాడు విశ్వం

శరత్‌ని వదలి ఉండాలంటే సుందరమ్మకి ఎంతో బాధగా ఉండేది కాని కోడలు ఇంట్లో ఉండి ప్రతిరోజూ ఏదో ఒక దెబ్బలాట పెట్టుకోవటం ఇష్టం లేక అరుణ ఇష్టప్రకారమే చెయ్యమంది

విశ్వం అరుణ శరత్ ఇంట్లోంచి వెళ్ళిపోవటంతో ఇల్లంతా చిన్నబోయింది ప్రవీణ్ సంతోష్ అప్పుడప్పుడు విశ్వం ఇంటికి వెళ్ళి శరత్‌ని చూసి వస్తుండేవారు

ప్రవీణ్‌ని చూడటంతో శరత్ ఎంతో ఏంగా బాబయ్య కాళ్ళు చుట్టేసేవాడు బాబయ్యా! నన్ను నానమ్మ దగ్గరకి తీసుకెళ్ళవా' అని అడిగేవాడు

నువ్వు నాన్న అమ్మ కలిసి వస్తురుగాని అని నచ్చజెప్పి అక్కడ నుండి బయటపడేవాడు

ఆ తర్వాత శరత్ ఏడుస్తూనే కూర్చునేవాడు

ఎప్పుడైనా సుందరమ్మ మనసు కట్టుకోలేక శరత్‌ని చూద్దామని వస్తే ఇంక మమ్మల్ని ఇక్కడ కూడా బ్రతకనివ్వరా! నా బిడ్డను నాకు కాకుండా చెయ్యడానికే ఇలా వస్తున్నారు అని సూటిపోటి మాటలనటంతో సుందరమ్మ ఆ ఇంటికి వెళ్ళటం మానుకుంది



ప్రవీణ్ సంతోష్ కూడా విశ్వం ఇంటికి వెళ్ళడం మానుకున్నారు

అప్పుడప్పుడు విశ్వమే శరత్‌ని తీసుకొని తల్లి దగ్గరకి వెళ్ళేవాడు

★ ★ ★ ★

గడియారం టంగు టంగున పన్నెండు గంటలు కొట్టడంతో కుర్చీలోనే కునికిపాట్లు పడుతున్న అరుణ ఉలిక్కిపడి లేచింది

ఆత్రంగా బాబు ఒళ్ళు తడిమి చూసింది బాబు ఒళ్ళు పెనంలా కాలిపోతుంది బాబు నుదుటి మీద తడి గుడ్డ ఆరిపోవటంతో దాన్ని మళ్ళీ నీళ్ళల్లో తడిపి నుదుట మీద వేసింది

అమ్మా నాకు నాన్నమ్మని చూపించవూ! నేను నాన్నమ్మ దగ్గరికి వెళ్ళిపోతాను అని కలవరిస్తున్నాడు శరత్!

ఆ మాటలు వింటుంటే అరుణ మనసులో దుఃఖం ఉవ్వెత్తున లేస్తోంది భగవంతుడా! నా బిడ్డను నాకు దూరం చెయ్యకు అని మనసులోనే

ఇవేమన పద్యాలు



దిక్కులేని రోగి దీనత బాపిన
పురుషు డిహమునందు పూజ్యుడగును
పరమునందువాని భాగ్యమేమనవచ్చు
విశ్వదాభిరామ వినురవేమ

వేసుకుంది

సాయంత్రం డాక్టరుగారు బాబుని చూడడానికి వచ్చినప్పుడు అతను చెప్పిన మాట వినేసరికి తనకి మతిపోయింది

బాబుకి వాళ్ళ నాన్నమ్మని చూపిస్తేనే గాని బ్రతకడని అది బెంగ జ్వరమని వెంటనే ఆవిడని పిలిపించమని చెప్పినప్పుడు తను భయపడి పోయింది

డాక్టరుగారు చెప్పిన వెంటనే విశ్వం తల్లి దగ్గరకు వెళ్ళాడు

సుందరమ్మ పది రోజుల క్రిందటే టూరిస్టు బస్సులో యాత్రలు చెయ్యడానికి వెళ్ళిందని అమ్మ మనసు ఏమి బాగులేకే ఈ ప్రయాణం పెట్టుకుందని

వారధి

ప్రవీణ్ చెప్పేసరికి విశ్వం డీలాపడి పోయాడు

ఆ సంగతి విన్న దగ్గరనుండి అరుణ మనసు మనసులో లేదు అసలు ఆవిడ మనసు బాగులేక పోవడానికి బాబు ఇలా బెంగపెట్టుకోవడానికి అన్నిటికి తనే కారణం తన అజ్ఞానం వల్ల ఒక నిండు కుటుంబం విడిపోయింది తన కన్న బిడ్డ ప్రాణాలు రేపో మాపో అన్నట్టున్నాయి తను ఆ ఇంటి నుండి వేరు పడిపోయి సాధించిం దేమిటి? వేరుపడ్డ రెండు నెలలకే బాబు బెంగపడి జ్వరం తెచ్చుకొన్నాడు

అరుణ పశ్చాత్తాపంతో కుమిలిపోయింది

* * * *

అలా మరొక వారం రోజులు గడిచి పోయాయి

శరత్ జ్వరం ఏమాత్రం తగ్గలేదు దుబ్బుగా దబ్బపండులాగ ఉండేబాబు శరీరం ఎండిపోయి ఎముకల గూడులా తయారయ్యింది

అరుణ కూడా బెంగతో అన్నం తినడం మానేసింది

ప్రవీణ్ సంతోష్ శరత్ దగ్గరే ఉంటున్నారు

లేడిపిల్లలా గెంతుతూ వచ్చీరాని మాటలతో అందరిని నవ్విస్తూ చలాకీగా తిరిగే శరత్ కాళ్ళు విరిగిపోయినట్లు అలా మంచానికే అతుక్కు పోయాడు శరత్‌ని చూస్తుంటే విశ్వానికి బెంగగానే వుంది

అప్పుడు వచ్చింది సుందరమ్మ!

అత్తగారిని చూడగానే బావురుమంది అరుణ!

ఊరుకో అరుణా! బాబుకేం కాదు అని ఆమెని ఓదార్చి శరత్ మంచం దగ్గరకి వెళ్ళింది

చిక్కి శల్యమైన శరత్‌ని చూడగానే సుందరమ్మ కళ్ళల్లో నీళ్ళు తిరిగాయి

బాబూ! శరత్! నేను! నాన్నమ్మని వచ్చానురా! కళ్ళు తెరవరా! అంది ఆవేదనగా సుందరమ్మ!

నాన్నమ్మ గొంతు విని శరత్ నెమ్మదిగా కళ్ళు తెరిచాడు నా న్న మ్మ అన్నాడు నెమ్మదిగా!

అంతవరకు జ్వరంతో ఒళ్ళు తెలియకుండా పడివున్న శరత్ నోట్లోంచి వెలువడ్డ ఆ మూడు పలుకులకే ఇంటిల్లిపాది సంబరపడి పోయారు

శరత్‌కి జ్వరం వదిలేవరకు తిండి నిద్రమాని శరత్ మంచం దగ్గరే కనిపెట్టుకొని కూర్చుని వేళకి మందులు వేసేది సుందరమ్మ సేవల వల్ల శరత్ మళ్ళీ మనుషుల్లో పడ్డాడు

నాన్నమ్మ! నన్ను వదలి ఎక్కడికి వెళ్ళొద్దు అన్నాడు శరత్ గారంగా!

నేను రోజూ వచ్చి నిన్ను చూస్తానురా! నేను ఇంటికి వెళ్ళకపోతే అక్కడ మీ బాబయ్యలకి ఎవరు వండి పెడతారు? నాకోసం బెంగ పెట్టుకోకుండా బుద్ధిగా ఉండు అంది సుందరమ్మ!

అత్తయ్యా! మీరింకెక్కడికి వెళ్ళొద్దు నా బాబుని దక్కించి నాకు పుత్రబిక్ష పెట్టేరు మిమ్మల్ని అపార్థం చేసుకొని ఇన్నాళ్ళూ అనవసరంగా లేనిపోని కలతలు సృష్టించాను ఇక మన మందరము ఒక దగ్గరే ఉందాము అంది అరుణ ఆమె మాటలకి జవాబిస్తూ!


అరుణా! నాకంతకన్న కావలసిం దేమిటి? శరత్‌ని వదలి ఉండాలంటే నాకెంత బాదగా ఉందో చెప్పలేను అంది ఆనందంగా!

నాన్నమ్మ ఎంత మంచిదో! నాన్నమ్మ నన్ను వదలి వెళ్ళిపోదు అని ఆమె భుజాల చుట్టూ చేతులు వేసాడు శరత్!

కలతలు రేగిన ఈ కుటుంబం పూర్తిగా విడిపోకుండా వారధి కట్టావురా శరత్! అంది సుందరమ్మ శరత్‌ని ముద్దు పెట్టుకుంటూ! □

కాకులు

ఎం.వి.ఎస్.ఎస్.ప్రసాద్



'రామనాదంగారు చనిపోయారు' ఊళ్ళో ఎక్కడ విన్నా ఈ మాటే ఆయన ఊరివాళ్ళందరికి చేత నయినంత సహాయం చేసి ఎంతో చేరువయ్యారు కాని ఆ ఊరి ప్రెసిడెంట్ భూషయ్యకి మాత్రం ఆయనందే ఇష్టం ఉండేదికాదు కారణం రామనాదంగారి మంచితనం పరోపకార ప౯ ఘుణత్వం''??

ఏది ఏమైనా అందరితో పాటు భూషయ్య కూడా భౌతిక కాయాన్ని దర్శించడానికి వచ్చాడు మొసలి కన్నీరు కార్చాడు రామనాదం గారి వంటి ఉత్తముడు మంచివాడు పోవడం ఊరికి తీరని లోటన్నాడు అదంతా కేవలం ప్రజలకోసం ఆమాత్రం కూడా చేయక పోతే నలుగురూ దుమ్మెత్తి పోస్తారని భూషయ్యకు తెలుసు రామనాథం గారిని దైవంగా కొలిచే ఆ ఊరి ప్రజల ప్రవాహానికి అంతు లేకుండా పోయింది

రామనాథం గారి పెద్దకొడుకు నారాయణ టిలిగ్రాం అందుకుని అప్పుడే వచ్చాడు తల్లి జానకమ్మ అతనిని కౌగలించుకుని బావురు మంది రామనాథం గారి చిన్న కొడుకు కుమార్ ఒక మూలగా కూచుని పొర్లుకొస్తున్న దుఃఖాన్ని ఆపు కోవడానికి వ్యర్థ ప్రయత్నం చేస్తున్నాడు కళ్ళమ్మట నీళ్ళు ధారగా కారుతున్నాయి బంధువులు స్నేహితులు ఒక్కొక్కరూ రావడం మొదలు పెట్టారు జరగ వలసిన వన్నీ జరిగాయి రామనాథం గారిది ~ గర మంత విశాల హృదయమైనా ఆయన భౌతిక కాయం మాత్రం గుప్పెడు బూడిదగా మిగిలింది

ఆంధ్రసచిత్రవారపత్రిక

రచయితలకు గమనికలు

★ ఆంధ్ర పత్రిక వారపత్రికకు కథలూ యితర రచనలు పంప దలచుకున్నవారు సంపాదకుడు, ఆంధ్ర పత్రిక వారపత్రిక, గాంధీ నగరం, విజయవాడ–520 003 అన్న చిరునామాకి వ్రాయాలి.

★ కవరుమీద శీర్షిక పేరు పేర్కొ వడం మంచిది. రచయితలు తమ పూర్తి పేరూ, చిరునామా రచన చివరకూడా స్పష్టంగా వ్రాయాలి— హామీపత్రం జత చెయ్యాలి.

★ గేయాలు తిప్పి పంపబడవు వీటి పరిశీలనకు కూడా సుమారు ఏడు నుంచి ఎనిమిది వారాల గడువు అవసరం.

★ కథలుగాని, యితర రచనలుగాని తిప్పి పంపబడాలని కోరుకునే వారు— వారి స్వంత చిరునామా గల తగినన్ని తపాలాబిళ్ల లంటిం చిన కవరు పెట్టడం అవసరం.

★ రచనల గురించి పంపిన వెంటనే గాక ఎనిమిది వారాల తరువాత మాత్రమే వాటిపై నిర్ణయం కోసం ఎదురుచూడడం మంచిది. రచనల గురించి ఉత్తరప్రత్యుత్త రాలకి తావులేదు కాని—తప్పనిసరి పరిస్థితులలో వాటిపై వ్రాయ వలసివస్తే రచయితలు— రచన పేరు— అది పంపిన తేదీ, వివ రంగా వ్రాయండే, వాటి గురించి పరిశీలించడం కష్టం.

★ మా కార్యాలయానికి రచనలు తెచ్చి ఇచ్చేవారు కూడా పై నిబంధనలన్నీ పాటించాలి. వారికి కూడా స్వంత చిరునామా గల తగినన్ని తపాలాబిళ్ల లంటించిన కవరు జత చెయ్యాలి అన్న నిబంధన వర్తిస్తుంది.

★ కార్టూన్లు పంపేవారు కూడా 8 వారాలలోగా మా మీద ఉత్తరాల దాడి చెయ్యకూడదు... ప్రతీ కార్టూన్ వెనుక పూర్తి పేరు, చిరునామా వ్రాయాలి.


★ ప్రత్యేక సందర్భాలుగా వేసిన కార్టూన్ల కవర్లపై ఆ విషయం వ్రాస్తే వాటి పరిశీలన త్వరితంగా జరుగుతుంది.

★ రచనల ఎంపిక తరువాత వాటి ప్రచురణ వీలు వెంబడి జరుగు తుంది.

★ రచయితలకు కార్టూనిస్టులకు [ఒక్క ఉత్తరాలు, ప్రశ్నావళి, డాక్టర్ సలహాల శీర్షికలో 'పడ్డ' వారికి తప్ప తతిమ్మా అందరికి] అవి పడ్డ "ప్రతు"లను— కాల క్రమంలో వాటి పారితోషికాలను పంపుతాము. కాపీలు టపాలోపోయే ప్రమాదం వుంటుందే తప్ప పంపకపోవడం జరుగదు.

సం ॥





పోయిన వాళ్ళతో మనమూ పోతామా!!? కాస్త ఏదో ఎంగిలిపడుండి లాంటి అతి సామాన్య మైన ఓదార్పు వచనాలు పలకరింపులు సాగాయి

వచ్చిన వాళ్ళలో రామనాధం గారి బావ మరిది రాజశేఖరం కూడా ఉన్నాడు అంతా అయిపోయిన తరువాత తన అక్కని తనతో రమ్మన్నాడు కాని జానకమ్మ ఒప్పుకోలేదు ఎందుకంటే రామనాదం గారు బతికున్న రోజులలో ఆయనంటే రాజశేఖరంకి ఇష్టం ఉండేది కాదు వాళ్ళిద్దరి మధ్య రాక పోకలు పూర్తిగా నిలిచి పోయాయి

ఆ ఇంట్లో మనుషులు ఎవ్వరూ కూడా గత పది పదిహేను సంవత్సరాలలో రామనాదం గారి ఇంటి చాయలకు రాలేదు జానకమ్మ ఆ మాటే తన తమ్ముడితో అంది దెబ్బలాడింది రాజశేఖరం చాలా సర్ది చెప్పాడు సంజాయిషీ ఇచ్చాడు

బావది అంతా మొండితనమే అక్కా తనకి తోచేదికాదు ఒకళ్ళు చెపితే వినేవాడు కాదు కనీసం నువ్వన్నా నే చెప్పేది అర్థం చేసుకో అన్నాడు రాజశేఖరం

ఒరేయ్! నేను మీ బావగారితో చాలా సంవత్సరాలు కలిసి బతికాను మంచో, చెడో ఆయన పద్ధతులు బాగా అలవాటయి పోయాయి అయినా ఆయన బతికున్న రోజులలో ఒక్కసారి కూడా మేము ఎలా ఉన్నామో చూడని నీకు మామీద ఉన్నట్టుండి

కాకులు

ఇంత ప్రేమ పుట్టుకొచ్చిందే!!?? తమ్ముడిని నిలదీసింది జానకమ్మ

అదేమిటే అలా అంటావు!!?? ఏదో కాస్త మనఃస్పర్ధలు వస్తే మాత్రం మనం ఒకటి కాకుండా పోతామా ఏమిటి!? మీ మరదలూ మేనకోడలూ అస్తమానూ మీ పేర్లే కలవరిస్తూ ఉంటారు అయినా అక్కా మన అన్నదమ్ములలో అక్క చెల్లెళ్ళలో మిగిలిన వాళ్ళం మనిద్దరమే కదా మనం కూడా ఒకొళ్ళకి ఒకళ్ళు కాకుండా ఉంటే ఎలా!??

ఆడవాళ్ళకి పుట్టింటి బంధువులన్నా బాంధవ్యాలన్నా చాలా ఇష్టం వాళ్ళ మనస్సు ఎప్పుడూ పుట్టింటి వైపే లగ్నమై ఉంటుంది అదే వాళ్ళ బలహీనత రాజశేఖరం చాలా తెలివైన వాడు

ఆ బలహీనతే ఉపయోగించు కున్నాడు అక్కా తమ్ముడు చాలా సేపు కష్టసుఖాలు చెప్పుకున్నారు

ఏదో మాటల సందర్భంలో అన్నట్టుగా అవునూ అక్కా కుమార్ బ్యాంక్‌లో ఆఫీసర్‌గా చేస్తున్నాడటగా!!?? చాలా బావుంది

మా అమ్మాయి రజని వాడికి సరిగ్గా ఈడూ జోడూ అనిపిస్తోంది ఏమంటావు!?? అన్నాడు రాజశేఖరం

నేననేదేముందిరా!? అయినా ఈ కాలపు పిల్లలు మన తరం వాళ్ళలా లేరుకదా వాళ్ళకి చెప్పగలమా!!? తన సందేహం వెలిబుచ్చింది జానకమ్మ

మీ పిల్లలూ మా పిల్లలూ ఈ కాలపు పిల్లలు కాదులేవే అయినా కుమార్‌ని నేనడగుతాలే నువ్వు ఊఁ అను చాలు

నాదేముందిరా!? వాడికీ నీకూ ఇష్టమైతే మధ్య నా అభ్యంతరం ఏముంటుంది!!???

ఆ మాటన్నావు బావుంది

పక్క గదిలో నే కూచున్న కుమార్ వాళ్ళ మాటలన్నీ వింటున్నాడు అతనికి చాలా కోపం వచ్చింది

హుఁ! ఎంత స్వార్థం!!?? ఇన్నాళ్ళూ తాము చచ్చామో బతికామో పట్టించుకోని మామయ్యకు ఈ రోజు ఎంత ప్రేమ పుట్టుకొచ్చింది!? తన కూతురుని మేనల్లుడికి కట్టబెడదామనేగా నాన్న గారు ఉన్నంత కాలం తమ గడప కూడా తొక్కని వాడు ఇప్పుడు ఏం మొహం పెట్టుకుని వచ్చాడు! అనుకున్నాడు కుమార్ ఇంక అక్కడ కూచో బుద్ధి కాలేక వడివడిగా బయటికి నడిచాడు కుమార్

మధ్యాహ్నం భోజనాలు అయిన తరువాత బాబయ్యా తన అన్నయ్యతో ఏదో సీరియస్‌గా మాట్లాడడం గమనించాడు కుమార్ బాబయ్య అసలు ఈ ఇంటి మొహమే చూసే వాడు కాదు ఎన్నోసార్లు ఊళ్ళోకి వచ్చి కూడా తన స్వంత అన్నయ్యని ఒకసారి నోరారా పలకరించి క్షేమ సమా-

చారాలు తెలుసుకుని వెళ్ళే సంస్కారం లేనివాడు ఈ బాబయ్య ఎదో లోకానికి వెరచి తన అన్నయ్య కర్మకి వచ్చాడు

కుమార్ వాళ్ళ సంభాషణ నుంచి గ్రహించింది ఏమిటంటే బాబయ్య గారబ్బాయి తన అన్నయ్య పని చేసే కంపెనీలో ఎదో ఇంటర్వ్యూకి వెళు తున్నాడు అన్నయ్యది కంపెనీలో పెద్ద ఉద్యోగం అతను రికమండ్ చేస్తే బాబయ్యగారి అబ్బాయికి ఉద్యోగం తప్పకుండా వస్తుంది! కుమార్ వాళ్ళ బాబయ్య అతని అన్నయ్యను ఎలాగైనా రికమెండు చేయమని అర్థిస్తున్నాడు సరే మీ వాడి వివరాలు ఒక కాగితం మీద రాసియ్యి ట్రై చేస్తా అన్నాడతను

కుమార్‌కి కోపం కట్టలు తెంచుకు ప్రవహించింది ఇక నిగ్రహించుకో లేక పోయాడు అక్కడే ఉంటే కష్టమని ఎంచిందతనికి

ఇంటి బయట ఒక పెద్ద వేప చెట్టు ఉంది దాని కింద కూచుని గంటలు వంటరిగా గడిపేయడం అలవాటు కుమార్‌కి తిన్నగా అక్కడకు వెళ్ళి కూచున్నాడు మనసంతా ఏదో అశాంతిగా చికాకుగా ఉంది చెట్టు మీద ఇంకా చుట్టుపక్కల ఉన్న చెట్ల మీద చాలా కాకులు వాలి ఉన్నాయి కాని వాటిలో ప్రశాంతత లోపించింది అలజడిగా అస్త వ్యస్తంగా అటూ ఇటూ ఎగురుతున్నాయి కావు -కావు మంటూ చెవులు చిల్లుపడేలా అరుస్తు న్నాయి

ఛీ" ఏమిటీ గొడవ"' ఇంట్లో ఆ గోల బయట ఈ గోల అని మనస్సులో విసుక్కున్నాడు కుమార్

హఠాత్తుగా అతని దృష్టి తను కూచున్న ప్రదేశా నికి కొంచెం దూరంలో చచ్చి పడిఉన్న కాకి వైపుకు మళ్ళింది ఎహాశా ఈ కాకులన్నీ అందుకే ఇక్కడ చేరి ఉంటాయి అనుకున్నాడతను ఒక్కసారిగా విసుగూ కోపం ఎగిరిపోయీ జాలీ దయా ఒకవిధ మైన బాధ చోటు చేసుకున్నాయి అతని మనస్సులో

పాపం" అవన్నీ నిజంగా ఎంత బాధ పడు తున్నాయో!? హుం! మనుషులు ఎంత స్వార్థ పరులు ఏదన్నా లాభం ఉంటే గాని ఇంకో మని షికి సాయం చెయ్యరు! కనీసం పలకరిం చరు తన తండ్రి చనిపోతే ఆ బాధతో తమ మీద సానుభూతితో వచ్చే వారికన్నా మామయ్య మామయ్య బాబయ్యా లాంటి వారేఎక్కువ కాని కాని ఈ కాకులు ఏ స్వార్థం లేకుండా మనః స్ఫూర్తి గా బరువెక్కిన గుండెలతో తమ బంధువు లని ఓదార్చ డానికి వస్తాయి అవి ఎటువంటి లాభం ఆశించకుండా తమ ఆప్తుల దుఃఖం పంచు కుంటాయి అమృతం తాగినా విషంగా మార్చుకుని నిలువెల్లా విషం కక్కే మనుషుల కన్నా ప్రపంచంలో ఉన్న కుళ్ళుని చీదరని శుభ్రం చేసే కాకులు చాలా గొప్పవి కాకిగోల లోకులు కాకులు అనేవి అర్థం లేని మాటలు మనుషులు కాకులంతటి ఉత్తమ జీవులు కాలేరు కాకులు కాకులే అనుకున్నాడు కుమార్ ఇంతలో అతని మెదడులో తళుక్కున ఒక విషయం మెరిసింది

తమ పక్కింటి శాస్త్రి గారూ తన చిన్నప్పటి నుంచీ అన్నింటికి సహాయపడుతున్నారు మంచి చెడూ అన్నీ పంచుకుంటున్నారు నాన్న గారు పోయినప్పుడు కర్మకాండంతా దగ్గరుండి జరిపిం చారు ఆయన భార్య కూడా కష్టకాలంలో తన తల్లికి ఎంతో ఓదార్పుగా సహాయంగా ఉన్నారు కాని ఇది కావాలని గానీ ఈ సహాయం చెయ్యండని గాని ఎప్పుడూ అడగలేదు

కుమార్ ఒక నిర్ణయానికి వచ్చాడు తను శాస్త్రిగారమ్మాయిని పెళ్ళి చేసుకుంటున్నాడు రెండవది అన్నయ్యకి చెప్పి వాళ్ళబ్బాయికి ఉద్యోగం వేయిస్తున్నాడు

కొంచెం తేలిక పడ్డ హృదయంతో ఆ సంగతిని తల్లి జానకమ్మకి చెప్పడానికి బయలు దేరాడు కుమార్

□

ఫాల్గుని డైరీ

భర్తను కాపాడి భార్య మరణం!

తమిళనాడుకు చెందిన దారాపురానికి చెందిన చిక్కినాపురంలో లక్ష్మణన్ అనే అతను అతని భార మూకమ్మ నిద్రపోతున్నారట రాత్రి ఆమె బాత్ రూముకు వెళ్ళి వచ్చేసరికి నిద్రపోతూన్న తన భర్తమీద ఒక పాము పడగ విప్పి ఆడుతోందట మూకమ్మ భర్తను లేపకుండా గమ్మున దుప్పటి ఆ పాముమీదకు విసిరి లుంకున్న ఆ దుప్పటి చుట్టబెట్టి క్రిందికి విస్సరేసిందట ఆనక భర్తను లేపిందట అతడు కర్రతో ఆ పాముని చంపేశాట్ట దుప్పటి తీసి విసిరే సమయంలో ఆ పాము ఆమెను కరిచిందట ఆ హడావిడిలో అది తెలియక అనకో గంట పోయాక ఆమె మెలికలు తిరిగిపోతే ఆసుపత్రిలో చేర్చారట చికిత్సకు ఫలితం లేకుండా ఆమె చనిపోయిందట ఈమెకు యిద్దరు ఆడపిల్లలట ఆమె వయస్సు 28 ఏళ్ళట

మాతృత్వం నోచుకోని ఇల్లాలి ఆత్మహత్య!

తమిళనాడుకు చెందిన నాగర్‌కోయిల్‌లో 35 ఏళ్ళ డాక్టరు సమియాబీబీకి పిల్లలు లేరట పిల్లలు తప్ప తన జీవితంలో ఆమెకు అన్నీ వున్నాయట ఈ విషయంలో భర్త డాక్టర్ రహీమ్ ఎన్నిసార్లు సమాధానపరచినా చక్కని పిల్లలను చూసినపుడు ఆమె బాధపడేదట చివరికి యీ బాధ ఆమె భరించలేక ఆ విషయం వో వుత్తరంలో వ్రాసి నిద్రమాత్రలు ఎక్కువగా మింగి చనిపోయిందట

ఏడుకొండల వాడి ప్రసాదానికి కల్తీ నెయ్యి!

ఆంధ్రప్రదేశం తిరుపతి దేవుని లడ్డూల కోసం సరఫరా చేస్తున్న నెయ్యి యాక్కురారి అనేట్టు కంపు కొడ్తోందని దేవస్థానం రక్కున తమ వాదకం కర్నాటక ప్రభుత్వానికి మార్చేశారట దేవస్థానం వారు రోజుకు వెయ్యికిలోల నెయ్యి వాడుతారట లడ్డూలకోసం తామిస్తున్న నెయ్యిలో ఎంతమాత్రమూ కల్తీ లేదని మన ఏలినవారు అన్నారట ఈ నెయ్యిలో కల్తీ వున్నదా అని శాంపిలు మద్రాసు పంపారట

భార్యని, కూతుర్ని చంపిన ఘనుడు!

విజయవాడ నవత ట్రాన్స్‌పోర్టు కంపెనిలో డ్రయివరు పని చేస్తున్న రామారావు అనే ఓ దురాత్ముడు నిద్రపోతున్న తన భార్య 25 ఏళ్ళ ఆదిలక్ష్మిని ఆమె పక్కనే పడుకున్న అయిదేళ్ళ కూతుర్నీ గొడ్డలితో నరికి చంపేసి పరారయి పోయాడట భార్య తలమీద అతను వేసిన దెబ్బకు గొడ్డలి ఆమె తలలో ఇరుక్కుపోయిందట ఆ గొడ్డలిని తీయడానికి విజయవాడ ఆసుపత్రిలో కుదరక గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకు వెళ్తే అక్కడామె చనిపోయిందట ఈ హాతుకం అతను ఎందుకు చేశాడో యింకా బయటపడలేదట

మోసం చేసిన దంపతుల అరెస్టు!

నిషాత్ మేన్ పవర్ కన్సల్టెంట్స్ అండ్ ట్రావెల్ ఏజంట్స్ సంస్థను హైద్రాబాదులో నడుపుతూన్న అన్వర్ అన్సారి ఆయన భార్య రిజ్వానాలు ప్రజలను ఉద్యోగార్థులనూ మోసం చేసి గల్ఫ్ దేశాలకు వుద్యోగాలకు పంపే మిషమీద బోలెడు డబ్బు గుంజుకుంటూన్న నేరాలమీద పోలీసు అరెస్టు చేసిందట

ప్రేమ విఫలమై వృద్ధుని ఆత్మహత్య!

అమెరికాలో ఆర్ యస్ సల్లివన్ అనే వోహాయన తన 70వ ఏట తనను తానే తుపాకి పేల్చుకుని చంపుకున్నాడట ఈయన తన జీవితమంతా ఓ పూతోటలో తోటమాలిగా కాలం గడిపాడట ఒకసారి ఈయనమీద ఎదుగుపడి కుడికాలు బొటనవేలి గోరు వూడిపోయిందట మరొకసారి తలమీది టోపిమీద పడి ఆ టోపి తునాతునకలై పోయిందట ఇంకోసారి నెత్తినపడిన ఎదుగు ఆయన జుట్టు పీక్కు పోయిందట ఇలా పదకొండుసార్లు ఆయన మీద ఎదుగుపడ్డా ఏ అపాయమూ జరగలేదట ఈ చిరంజీవి తన 70వ ఏట వో 74 ఏళ్ళ విధవ స్త్రీని ప్రేమించి ఆ వృద్ధ సుందరి తన ప్రేమను తిరస్కరించిందని ఆత్మహత్య చేసుకున్నాడట— వో రిఎడుగా!

ఉప్పు తెచ్చే ముప్పు!

మనిషికి సుమారు ఒక రోజుకు ఫది గ్రాముల ఉప్పు మాత్రమే అవసరమట ఇంతకు మించి ఉప్పు శరీరంలో జేరితే ఆ ఉప్పు ఉపద్రవాల్ని తెచ్చిపెడుతుందట చివరికది మెదడును కూడా పాడు చేయగలదట

పెట్టెలో యువతి శవం!

బడ్నేరా రైల్వేస్టేషనుకు వచ్చిన హౌరా బొంబాయి ఎక్స్‌ప్రెస్ స్లీపరు బోగిలో ఒక పెద్ద పెట్టి వున్నదట అది ఎవరో వొదిలేసి వుంటారని టి సి పరికించి చూడగా ఆ పెట్టిలోంచి దుర్వాసన వస్తోందట పోలీసులు దీన్ని స్వాధీనపరుచుకుని పగలేసి చూస్తే అందులో వో 25 ఏళ్ళ యువతి శవం వుందట

సౌందార్యానికి ప్లాస్టిక్ సర్జరీ!

సౌందర్య పిపాస స్త్రీలకు వో ఎసరంత ఎక్కువ తమ ముఖంలోని సహజ అవకతవకలను తీసేసి ముఖానికి మరింత సోయగం కలిపించుకోడానికి వారు చేయలేని పని వుండదు అమెరికాలో 1984వ సంవత్సరంలో సుమారు 5 లక్షల మంది తమ ముఖంలో ఏదో ఒక భాగాన్ని ప్లాస్టిక్ సర్జరి ద్వారా సరిచేయించు కున్నారట సుమారు 70 వేల మంది కేవలం తమ దిబ్బ ముక్కులను కోటేరు ముక్కులుగా మార్చుకున్నారట 23 500 మంది కంది గింజల్లాంటి పుట్టు మచ్చలను ఆకురాంబ వంటి సాధనాలతో అరగదీయించుకున్నారట

మాటలకన్నా ఆలోచనలు ఎక్కువ!

ఒక మనిషి నిముషానికి 125 నుంచి 160 వరకూ మాటలు మాట్లాడ గలడట మూడు నిముషాలు మాట్లాడ గలిగిన విషయాన్ని ఒక నిముష కాలంలో ఆలోచించగలడట ఈ విషయం అమెరికా మనోతత్వశాస్త్రజ్ఞులు వెల్లడించారు □

